పాఠకుల సేవలో నేటికి 15 సంవత్సరములు...
website : www.yagnopaveetham.co.in e-mail : yagnopaveetham@gmail.com



# యజ్ఞోపవీతం

బ్రాహ్మణ చైతన్య మాస పత్రిక



సంపాదకులు :
"సమాజ సేవారత్న" ఓరుగంటి మల్లిక్
విడిప్రతి : రూ. 15/-
మే 2018 పేజీలు : 40 జీవితచందా : రూ. 2000/- వార్షికచందా : రూ 200/-








మయూర్
లిక్విడ్ బ్లూ వారి
విశిష్ట ఉత్పత్తులు



# బ్రాహ్మణ వధూవరులకు యజ్ఞోపవీతం పత్రిక అద్భుత అవకాశం !






యజ్ఞోపవీతం మాసపత్రిక మార్చి 2018 నుండి ఇక ప్రతి నెలా **8 పేజీల వధూవరుల తాజా సమాచారం** అందిస్తున్నది. కావున వధూవరుల తల్లిదండ్రులు ఈ అద్భుత అవకాశాన్ని వినియోగించుకోండి.

మీ అబ్బాయి / అమ్మాయి వివరాలకు కేవలం రూ. 100/-, 6 నెలలకు రూ. 500/-, ఫోటోతో నెలకు రూ. 200/-లు, 6 నెలలకు రూ. 1000/- లకు ప్రచురించబడును. మీ వివరాలు 99662 50595 కు వాట్సాప్‌లోను లేదా యజ్ఞోపవీతం Email కు గాని పంపవచ్చు.

| | |
|---|---|
| వార్షిక చందా | : రూ. 200/- |
| 2 సం॥లకు | : రూ. 390/- |
| 3 సం॥లకు | : రూ. 580/- |
| 5 సం॥లకు | : రూ. 950/- |
| జీవితచందా | : రూ. 2000/- |

జీవిత చందాదారులకు మాత్రమే యజుర్వేద సంధ్యావందనం VCD + పుస్తకం ఉచితంగా పంపబడును.

అమౌంట్ Paytm 99662 50595 కు లేదా SBI A/c. No. 30186257965 IFS Code : SBIN0012918 కు పంపవచ్చు. లేదా M.O. యజ్ఞోపవీతం, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా. సెల్ : 9966250595, 94404 58966 కు సంప్రదించవచ్చు.

## ఈ పత్రిక ముఖ్యోద్దేశ్యం

పురాణ ఇతిహాసాలు వెల్లడించినట్లు బ్రాహ్మణుడు ఆదర్శవంతుడుగా ఉండాలి. అపుడే సమాజం బాగుంటుంది. "సర్వేజనా సుఖినోభవంతు" అని కోరుకునే బ్రాహ్మణుడు తాను ఆచరించాల్సిన బాధ్యతలను గుర్తుచేసి, తద్వారా సమాజంలో మంచి ఆదర్శవంతమైన మార్పు తేవడానికే ఈపత్రిక కృషిచేస్తుంది.

ఈ పత్రికలోని ప్రతి అంశం ప్రతి మనిషీ ఆచరిస్తే **"స్వర్గధామమే"** అవుతుంది.

**ఇది ఒక కులపత్రిక కాదు.ఇది ప్రజాహిత పత్రిక**

**ప్రతి బ్రాహ్మణుడిపై వున్న బాధ్యతలు :**

1.దేశభక్తి 2.హిందుత్వం
3.ఆస్తికత్వం 4.సదాచారాల సంరక్షణ
5.వేదాల పరిరక్షణ 6.శీలత

ఇత్యాది గుణాలు కలిగి, సంఘంలో ఆదర్శపాత్రుడై వుండాలని 'యజ్ఞోపవీతం' అభిలషిస్తుంది.

**యజ్ఞోపవీతం పత్రిక చందా వివరాలు**

**వార్షిక చందా రు. 200/-**
**3సం॥లకు రు. 580/-**
**5సం॥లకు రు. 950/-**
**జీవితచందా రు. 2,000/-**

<u>గమనిక:</u>- పైకం యం.ఓ. లేదా ఆన్‌లైన్ ద్వారా పంపగలరు.
<u>చిరునామా :</u>-యజ్ఞోపవీతం,5/51,శివాలయం వీధి, మార్కాపురం- 523316కు పంపండి.

S.B.I.Online A/C No: నెం:30186257961For NETT BANKING I.F.S.Code: S.B.I.N0012918
SYNDICATE BANK.Online A/C No: నెం:36673070001720,
I.F.S.Code: Sy.NB.00013667,
S.B.I.ఆన్‌లైన్‌లో నగదుగా చెల్లించేవారు అదనంగా రు.60/- చెల్లించవలెను.

**యజ్ఞోపవీతం పత్రిక్కి చందా రూ.250/- Paytm ద్వారా 9966250595 కు కూడా చెల్లించవచ్చు!డి.డి.లు/చెక్కులు యజ్ఞోపవీతం,మార్కాపురం పేరుతో పంపవచ్చు.**

వివరాలకు : యజ్ఞోపవీతం,
5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316, ప్రకాశంజిల్లా.
సెల్: 9966250595/9440458966.
ప్రకటనదారులు కూడా పైచిరునామాను సంప్రదించగలరు.
సెల్:9440458966.
ఫోన్: 08596-222325./08596-222216.


ప్రారంభం: అక్టోబర్-2004

# యజ్ఞోపవీతం



5/51,శివాలయం వీధి,మార్కాపురం-523316,ప్రకాశంజిల్లా
సెల్: 9966250595, ఫ్యాక్స్: 08596-222325.




**గాయత్రి మంత్రం**

ఓం భూర్భువ స్సువ: । ఓం తత్సవితు ర్వరేణ్యం
భర్గో దేవస్య ధీమహి । ధియో యోన:ప్రచోదయాత్

సంపుటి : 15(9) మే - 2018 సంచిక : 2

## విషయసూచిక


| | |
|---|---|
| లేఖలు | : 4 |
| సంపాదకీయం | : 5 |
| జూన్,జులై,ఆగష్టు ముహూర్తాలు,పండుగలు,సెలవులు | : 6 |
| కసాపురం ఆంజనేయస్వామి | : 7 |
| వార్తలు | : 8 |
| దొందూ దొందే!! | : 9 |
| వార్తలు | : 10 |
| ఆనందసూర్య కుమార్తె వివాహ విశేషాలు | : 11 |
| గాయత్రీమంత్రం ఎలా ఉచ్ఛరించాలి? | : 12 |
| కీ॥శే॥బాలాంత్రపు గురించి..... | : 13 |
| శంకజయంతిపై పరంధామయ్యచెణుకులు | : 14 |
| **ధారావాహిక:** బ్రాహ్మణౌన్నత్వము -శ్రీమేరికపూడి సీతాపతిరావు | : 15 |
| తెలంగాణ బ్రాహ్మణ పథకాల్లో 17కు 14 పథకాలు రద్దు | : 16 |
| యజ్ఞోపవీతం -వివాహ బంధ: (8పేజీల అనుబంధం) | : 17 నుండి 24 వరకు |
| **ధారావాహిక:**: ఉపనిష్కథలు-ఉపకోశలుడు-అగ్ని విద్య | : 25,26 |
| **ధారావాహిక:** వ్యక్తిత్వ వికాసం- ఆత్మతృప్తి | : 27 |
| **ధారావాహిక: మహనీయులు:** విజయకృష్ణగోస్వామి | : 28 |
| కర్మనాశనం ఎలాగ? | : 29 |
| మృతసమయమున అశౌచ నిర్ణయ చక్రము | : 30 |
| వేదాలను వెక్కిరించే వెదవలకు ఊహించని నిజాలు | : 31 |
| విశ్వదేవతలు | : 32 |
| వాస్తుపురుషుడు | : 32 |
| **ధారావాహిక:** ఆరోగ్య యజ్ఞం-హెల్త్‌కు మంచిదని ఓట్సు తింటున్నారా? | : 33 |
| **ధారావాహిక:** ఉద్యోగ సమాచారం | : 34 |
| **ధారావాహిక:** మహిళాపేజి- పురాణ ఇతిహాసాలలో దర్శింపబడు సాధ్వీమణులు | : 35 |
| **ధారావాహిక:** చిన్నారుల పేజి- శ్రీకృష్ణలీలలు | : 36 |
| **ధారావాహిక:** మేనెల రాశిఫలాలు | : 37,38 |
| క్లాసిఫైడ్స్ | : 38 |



**email : yagnopaveetham@gmail.com**
**Website : www.yagnopaveetham.co.in**


**గమనిక:** ఈపత్రికలో ప్రచురించిన వ్యాసాలు రచయిత వ్యక్తిగత అభిప్రాయాలే. వాటికి పబ్లిషర్‌కు గానీ, ఎడిటర్‌కు గానీ సంబంధంలేదని స్పష్టం చేయుచున్నాము. - **సంపాదకులు**

# యజ్ఞ లేఖలు

## సంపాదకీయం బాగుంది.

ఆర్యా! ఏప్రిల్ సంపాదకీయం బాగుంది. అయితే స్పందిచేవారే కరువయ్యారనిపిస్తుంది. నిధులలేమితో ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కార్పొరేషన్,నిధులుండీ ఖర్చుచేయలేని స్థితిలో తెలంగాణ బ్రాహ్మణ పరిషత్ ఉన్నదంటే ఏమనాలి? ప్రభుత్వాలు వాటిపై చర్య తీసుకోవాలి.

**-యం.శ్రీకాంత్‌శర్మ,హైదరాబాద్**

ఆర్యా! ఏప్రిల్ ముఖచిత్రం చాలా బాగుంది. శ్రీఅన్నవరం సత్యనారాయణ స్వామి ముఖచిత్రం బాగావుంది. పత్రికలోని అనేక వ్యాసాలు బాగున్నాయి. అయితే పాఠకులు పాల్గొనేందుకు పత్రికలో ఏమీ లేవు. ఏవైనా కొత్తగా ప్రవేశపెట్టాలి.

**- జె.విజయమోహన్,విశాఖపట్టణం**

ఆర్యా! పత్రికలో విషయపరిజ్ఞానం మా ఇంటిల్లిపాదిని అలరిస్తున్నది. మహిళలు పాల్గొనే శీర్షికలు నిర్వహిజస్తే బాగుంటుంది. కొత్తగా ఏవైనా ప్రవేశపెట్టగలరు. కవితలు కూడా బ్రాహ్మణచైతన్యపిచేవి ప్రచురించగలరు-**శ్రీమతి కె.మధుమతి,అనంతపురం**

ఆర్యా! ఇటీవల మీరు వివాహబంధంపేరుతో ప్రచురిస్తున్న పెళ్ళి సంబంధాలు బాగున్నాయి.అన్నీ బి.టెక్‌లు,సాఫ్టువేర్‌లే గాక, పదవతరగతి అమ్మాయిలు, ఇంటర్ అమ్మాయిల జాబితాను,దాంతోపాటు 35సం॥లకు మించిన అబ్బాయిలకు తగిన సంబంధాలు కూడా సేకరించి ప్రచురించిన ఇంకా బాగుంటుంది. అంతేగాక అందరూ వినియోగించుకొంటారు.ప్రయత్నించగలరు. **-పి.వరణ్,హైదరాబాద్.**

## మా స్వచ్ఛంద ప్రతినిధులు

శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 9963203924

శ్రీదోర్భాల కాశీనాథ్‌శర్మ,ఫతేనగర్,హైదరాబాద్,సెల్: 9441674418.

శ్రీకొండూరి వెంకట సుబ్రహ్మణ్యం,ఉండి,సెల్:9292659347,8816276614.

శ్రీచీమలమఱ్ఱి వెంకట సుబ్బారావు,ఒంగోలు, ఫోన్: 08592-237035.

శ్రీముప్పాళ్ళ శివప్రసాదరావు,నరసరావుపేట,సెల్:9247332807,08647-231580.

శ్రీ యం.సుబ్రహ్మణ్యశర్మ,రైల్వేకోడూరు,కడపజిల్లా,సెల్:7702632655.

### విలేకరులు

శ్రీ వంకా శ్రీహరిప్రసాదరావు,నెల్లూరు,సెల్: 8019979039.

శ్రీ గుదె అనంతరామయ్య,దుర్గి,గుంటూరుజిల్లా,సెల్: 9959147854.

శ్రీమతి కంభాలూరు వాణీమూర్తి(భాగ్యలక్ష్మి),సోమశిల,నెల్లూరుజిల్లా,

శ్రీ ద్వారకా శ్రీనివాస్,విజయనగరం,సెల్: 9849434509/7396560574.

శ్రీ కె.కృష్ణకిషోర్,ధర్మవరం,అనంతపురం జిల్లా,సెల్:9246865655.

శ్రీ నిట్టూరు జగదీష్‌బాబు,కానాల,కర్నూలుజిల్లా,సెల్:8978328266.

శ్రీవి.రమేష్‌శర్మ,విజయపురం,చిత్తూరుజిల్లా,సెల్:8096875111.

శ్రీసోమయాజుల రవీంద్రశర్మ,తోఫ్రాన్,మెదక్‌జిల్లా,సెల్:9440324181.

శ్రీలోకా రమేష్ చంద్ర,కనిగిరి,ప్రకాశంజిల్లా,సెల్: 9912309893.

శ్రీఅన్నవరం సత్యనారాయణరావు,నెల్లూరు,సెల్:9000744463

శ్రీఇసకపల్లి నాగరాజు,అద్దంకి,ప్రకాశం జిల్లా,సెల్:9700042625.

***గమనిక:*** **ప్రాతినిధ్యంలేనిప్రాంతాల్లో విలేకరులను తీసుకొనబడుతుంది. ఆసక్తి ఉన్నవారు సెల్:9966250595 ను సంప్రదించగలరు.2పాస్ పోర్టుసైజు ఫోటోలు,బయోడేటా, రూ.200/- పంపిన, వారికి ఐడెంటిటి కార్డు, ఒక బ్యానర్,రసీదు పుస్తకము పంపబడును. నియమితులైనవారు వార్తలు పంపుతూ,యజ్ఞోపవీతంపత్రిక చందాలు బుక్ చేయ వచ్చును.**

## యజ్ఞోపవీతం పత్రిక ఉన్న ఇంట సకల సౌభాగ్యాలే!

## యజ్ఞోపవీతం పత్రిక, సాయిసన్నిధి,వివాహబంధం -5

హైదరాబాద్‌లో - శ్రీఏ.సుదర్శనరావు,మియాపూర్,హైదరాబాద్,సెల్: 9963203924.

హైదరాబాద్‌లో - చందానగర్,హైదరాబాద్,సెల్: 7702221053.

తమిళనాడులో - పోరూరు,మద్రాసు,సెల్:9500039386.

కర్ణాటకలో: ధార్వాడా - సెల్:8660478528.

నెల్లూరులో- శ్రీకామేశ్వరప్రసాద్-సెల్: 9492933026,8309768129.

ఒంగోలులో -ఖద్దర్‌రోడ్ సెల్:8886133123.

వారిని సంప్రదించి అక్కడనే డబ్బు చెల్లించి పొందవచ్చును.

### ఏప్రిల్ నెలలో యజ్ఞోపవీతం పత్రిక చందాలు చేర్పించిన ఆత్మీయులు

మా ఆత్మీయులు యస్.నరసింహారావు,ఖమ్మం - ఒక వార్షిక చందా చేర్పించారు. అఖిల బ్రాహ్మణ నిత్యాన్న దాన సత్రం,త్రిపురాంతకం-3వార్షిక చందాలు.

వీరందరికీ ధన్యవాదాలు!

### యజ్ఞోపవీతం పత్రిక్కి చందాలు పంపేందుకు సులువైన మార్గాలు -

**S.B.I.Online A/C No:**

**నెం:30186257961For NETT BANKING**

**I.F.S.Code: S.B.I.N0012918**

**SYNDICATE BANK.Online A/C No:**


**నెం:36673070001720,**

**I.F.S.Code: Sy.NB.00013667,**

**పోస్టాఫీసులో ఈ.యం.ఓ పంపవచ్చు** లేదా

**Paytm** **ద్వారా 9966250595 కు కూడా చెల్లించవచ్చు! డి.డి.లు/ చెక్కులు యజ్ఞోపవీతం**,మార్కాపురం పేరుతో పంపవచ్చు. లేదా ఓరుగంటి అశ్వద్ధ మల్లికార్జున్ పేరుతోగల పోస్టల్ సేవింగ్ ఖాతా నెం.3038427696,మార్కాపురం శాఖకు మీ ఊరి నుండి ఈ ఖాతాకు జమ చేయవచ్చును. ఈవిధానాలలో ఏదైనా వినియోగించుకుంటే మీరు 9440458966 కు ఎందుకొరకు పంపుతున్నారో తెలిపి,మీచిరునామా పంపండి!

-సంపాదకులు






## సంపాదకీయం

# బ్రాహ్మణుడి వైద్యానికి ఏది సహాయం?

బ్రాహ్మణుడి వైద్యానికి తగిన సహాయం అందించే వారు కరువయ్యారు.ప్రభుత్వ పరంగా ఆరోగ్యశ్రీ కార్డు వున్నవారికి కూడా జాబితాలో రోగాలకే వైద్య సహాయం అందుతుంది. మిగతా రోగలపాలైన వారికి తగిన వైద్యం లభించక చాలామంది బ్రాహ్మణులు మంణాలు పొందుతున్నారు. దీన్ని గురించి ఇటు ఆంధ్రప్రదేశ్‌లో బ్రాహ్మణ కార్పొరేషన్ గానీ,అటు తెలంగాణాలో బ్రాహ్మణ పరిషత్‌గానీ తగు పథకాలు ఏర్పాటు చేయక పోవడం శోచనీయం. దీనివల్ల చాలామంది బ్రాహ్మణులు తోటివారిని చందాలు అడ్డుక్కోడానికి భిడియపడి ప్రాణాలను ఆత్మార్పణ చేసుకోవలసి వస్తుంది.

చాలాచోట్ల విద్యార్థులకు సహాయం చేసే సంస్థలు ఉన్నాయిగానీ, అనారోగ్యానికి గురైన బ్రాహ్మణులకు ఆసరా ఇచ్చే సంస్థలు కరువయ్యాయి. తెల్లకార్డు దారులకైతే ఆరోగ్యశ్రీ పెద్ద పెద్ద రోగాలకు చికిత్స జరుగుతుంది. దీనిమీద ఇటీవల నమ్మకం కొరవడింది. ఆయా వైద్యశాల యాజమాన్యాలు అన్నిరకాల పరీక్షలకే ఆయా రోగులను బాదుతున్నారు. దీనికితోడు ఆరోగ్యశ్రీ డబ్బులు మాకు సక్రమంగా అందడంలేదు,బకాయిలు ఉంటున్నాయి కనుక మీరు డబ్బు చెల్లించి వైద్యం చేయించుకోండి ఘంటాపథంగా యాజమాన్యం తెలుపుతున్నది. దీంతో తగిన ఆర్థిఖ స్థోమత లేక చాలామంది బ్రాహ్మణులు ప్రాణాలను కోల్పోయే పరిస్థితి ఏర్పడింది.

ప్రభుత్వం బ్రాహ్మణులపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపి మంచి వైద్యసహాయం అందించాలి. దేవాలయాలలో అర్చకత్వం చేసే అర్చకులు నిత్యకృత్యం తాము నిర్వహించే కార్యక్రమాలను చేస్తూ ఆరోగ్యాన్ని లెక్కలేకుండా పనిచేస్తున్నవారు కోకొల్లలు ఉన్నారు. అందుకే **దేవాదాయ శాఖవారు అర్చకులకు మరియు ఆలయ సిబ్బంది కోసం ప్రత్యేకంగా వారి శాఖ ద్వారా వైద్యశాలను నిర్వహించి, రోగతీవ్రతను బట్టి వారికి సహాయం అందించాలి.** ఇక పౌరోహిత్యం చేసేవారికి,చిన్నా చితకా ఉద్యోగం చేసే బ్రాహ్మణులకు ఎప్పటికప్పుడు తగు వైద్య సహాయం అందించేలా చూడాలి. పేరుకు అగ్రవర్ణాలవారమైనా అణగారిపోయిన వారమని బ్రాహ్మణులు ఆవేదనకు గురవుతున్నారు. స్వచ్ఛంధ సంస్థలు రూరల్ ఏరియా,యస్.టి.యస్.సి.,చెంచు,సుగాలీలకు మల్లె బ్రాహ్మణులకు కూడా వైద్య సహాయం చేసేలా చేడాలి. బ్రాహ్మణుడు అగ్రామానికే మార్గదర్శకుడు.మార్గదర్శకుడిని కోల్పోకుండా ఉండాలి. బ్రాహ్మణ కార్పొరేషన్ ఆంధ్రప్రదేశ్‌లోను,అలాగే బ్రాహ్మణ పరిషత్‌వారు తెలంగాణాలోనూ బ్రాహ్మణుల కోసం ప్రత్యేకంగా హెల్త్ కార్డును జారీచేసి, వారికి ఉచిత వైద్యసహాయం అందేలా చూడాలని "**యజ్ఞోపవీతం**" విజ్ఞప్తి చేస్తున్నది.



- ఓరుగంటి మల్లిక్,
సంపాదకులు

సంపాదకీయంపై మీ అభిప్రాయాలు ఈ.మైల్‌కు yagnopaveetham@gmail.com పంపండి!



# జూన్,జులై,ఆగష్టు నెలల ముహుర్తాలు,పండుగలు,

పంచాంగకర్త
డా॥శంకరమంచి

16-5-2018 నుండి 13-6-2018 వరకు అధిక జ్యేష్ఠ మాసము.

## జూన్-2018

3-6-2018 ఆదివారం అధిక జ్యేష్ఠ బహుళ పంచమి శ్రవణం సింహ మ.12.29 వ్యాపారం.

4-6-2018 సోమవారం అధిక జ్యేష్ఠ బహుళ షష్ఠి శ్రవణం సింహ మ.12.25 వ్యాపారం.

8-6-2018 శుక్రవారం అధిక జ్యేష్ఠ బహుళ నవమి ఉత్తరాభాద్రా సింహ మ.12.09 వ్యాపారం.

10-6-2018 ఆదివారం అధిక జ్యేష్ఠ బహుళ ద్వాదశి అశ్విని సింహ మ.12.01 వ్యాపారం.

14-6-2018 నుండి 13-7-2018 వరకు నిజ జ్యేష్ఠము,

## జూన్-2018

15-6-2018 శుక్రవారం నిజజ్యేష్ఠ శుద్ధ తదియ పునర్వసు వృషభ తె.4.36 వివాహం.
నిజజ్యేష్ఠ శుద్ధ తదియ పునర్వసు మీన రా.12.46 వివాహం.

16-6-2018 శనివారం నిజజ్యేష్ఠ శుద్ధ తదియ పుష్యమి సింహ ఉ.11.38 వ్యాపారం. అన్నప్రాశన,గృహారంభం.

18-6-2018 సోమవారం నిజజ్యేష్ఠ శుద్ధ షష్ఠి మఘ సింహ ఉ.11.30 వ్యాపారం,అన్నప్రాశన, గృహప్రవేశం.

22-6-2018 శుక్రవారం నిజజ్యేష్ఠ శుద్ధ ఏకాదశి స్వాతి వృషభ తె.4.08 వివాహం.
నిజజ్యేష్ఠ శుద్ధ దశమి చిత్ర మీన రా.12.19 వివాహం.

23-6-2018 శనివారం నిజజ్యేష్ఠ శుద్ధ ఏకాదశి స్వాతి మీన రా.12.15 వివాహం.

27-6-2018 బుధవారం నిజజ్యేష్ఠ పౌర్ణమి మూల వృషభ తె.3.48 వివాహం.
నిజజ్యేష్ఠ పౌర్ణమి మూల సింహ ఉ.10.54 వివాహం,వ్యాపారం, అన్నప్రాశన,గృహారంభం

29-6-2018 శుక్రవారం నిజజ్యేష్ఠ బహుళ విదియ ఉత్తరాషాఢ వృషభ తె.3.41 వివాహం.

## జులై-2018

1-7-2018 ఆదివారం నిజజ్యేష్ఠ బహుళ చవితి ధనిష్ఠ మీన రా.11.43 వివాహం

5-7-2018 గురువారం నిజజ్యేష్ఠ బహుళ అష్టమి ఉత్తరాభాద్రా వృషభ తె.3.17 వివాహం

6-7-2018 శుక్రవారం నిజజ్యేష్ఠ బహుళ నవమి రేవతి వృషభ తె.3.13 వివాహం.

ఆషాఢము- 14-7-2018 నుండి 11-8-2018 వరకు ముహూర్తాలు లేవు.

## జులై-2018

15-7-2018 ఆదివారం ఆషాఢ శుద్ధ చవితి మఘ కుంభ రా.10.08 వ్యాపారం.

16-7-2018 సోమవారం ఆషాఢ శుద్ధ చవితి మఘ సింహ ఉ.9.40 వ్యాపారం,అన్నప్రాశన

19-7-2018 గురువారం ఆషాడ శుద్ధ అష్టమి చిత్ర కుంభ.9.52 వ్యాపారం.

20-7-2018 శుక్రవారం ఆషాఢ శుద్ధ పవమి స్వాతి కుంభ రా.9.48 వ్యాపారం.

22-7-2018 ఆదివారం ఆషాఢ శుద్ధ ఏకాదశి అనూరాధ కుంభ రా.9.40 వ్యాపారం,అన్నప్రాశన.

25-7-2018 బుధవారం ఆషాఢ శుద్ధ త్రయోదశి మూల సింహ ఉ.9.04 వ్యాపారం,అన్నప్రాశన.
ఆషాఢ శుద్ధ త్రయోదశి మూల కన్య ఉ.10.40 వ్యాపారం,అన్నప్రాశన.

**సంపూర్ణ చంద్రగ్రహణం : శనివారం 28-7-2018 రాత్రి గం.1.52ని॥లకు గ్రహణ మధ్యకాలం అవుతుంది.**

29-7-2018 ఆదివారం ఆషాఢ బహుళ విదియ ధనిష్ఠ కుంభ రా.9.13 వ్యాపారం.

30-7-2018 సోమవారం ఆషాఢ బహుళ శతభిషం కన్య ఉ.10.21 వ్యాపారం,అన్నప్రాశన.

## జూన్ నెల పండుగలు,సెలవులు

2వతేది తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవం,
సంకటహర చతుర్థి
8వతేది మృగశిర కార్తె
12వ తేది మాస శివరాత్రి
16వతేది రంజాన్ పండుగ
21వతేది దక్షిణాయన పుణ్యకాలము
అంతర్జాతీయ యోగా దినోత్సవం
22వ తేది ఆరుద్ర కార్తె
23వతేది కూర్మజయంతి
28వతేది ఏరువాక పౌర్ణమి.

## జూలైనెల పండుగలు,సెలవులు

1వతేది సంకటహర చతుర్థి
6వతేది పునర్వసు కార్తె
11వతేది మాస శివరాత్రి
14వతేది పూరి జగన్నాథ రథయాత్ర
17వ తేది దక్షిణాయన కాల ప్రారంభం
20వతేది మహాలక్ష్మివ్రతారంభం
27వతేది గురుపౌర్ణమి,వ్యాసపూర్ణిమ
31వతేది సంకటహర చతుర్థి

## ఆగష్టునెలపండుగలు,సెలవులు

3వతేది ఆశ్లేషకార్తె
5వతేది ఫ్రెండ్‌షిప్‌డే
9వతేది మాసశివరాత్రి
12వతేది చంద్రదర్శనం
15వ తేది భారతదేశం స్వాతంత్ర్యదినోత్సవం
24వతేది వరలక్ష్మివ్రతం
26వతేది గురుపౌర్ణమి,జంధ్యాలపూర్ణిమ
28వతేది శ్రీరాఘవేంద్రస్వామి ఆరాధన కార్యక్రమాలు ప్రారంభం

మే 10వతేదీన హనుమాన్ జయంతి

# కసాపురం ఆంజనేయస్వామి



ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలోని గుంటకల్ మండలం లోని కసాపురం గ్రామం ఉంది. ఆంజనేయ భక్తులకు ఈ గ్రామం గానీ, ఆస్వామి వారి మహత్యం తెలియంది కాదు. స్వామివారు భక్తులపాలిట కల్పతరువు మరియు వరప్రధాత.

క్రీ॥శ॥ 1509–1530 ప్రాంతంలో శ్రీకృష్ణదేవరాయల పాలనలో విజయనగర పరిపాలనలో శ్రీవ్యాస సయ (మధ్వాచార్య క్రమంలో) పేరుతో ఒక ఆకారో ఉంది. ఈ ఆచార్య రాజు **"కుహుల"**అని పిలిచే ప్రమాదంతో బాధపడుతున్నట్లు గమనించాడు. ఈ దురాక్రమణను అధిపతిగా స్వామి పాలనను ఒక గంటా ముప్పై ఆరు నిమి షాలు (4ఘాతులు) పాలించారు. శ్రీవ్యాససర్య వివిధ ప్రదేశాలలో 732మంది విగ్రహాలను ఆంజనేయ స్వామి విగ్రహాన్ని స్థాపించింది. కీ॥శే॥ 1539లో వ్యాససర్య మోక్షం పొందింది. పాల్గుణ మాసంలో శుక్ల పక్ష నాలుగవ రోజున ఇక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేస్తారు. హనుమత్‌జయంతి కార్యక్రమం రంగ రంగ వైభవంగా జరుగుతుంది.

ఇక్కడ బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం కూడా ఉంది. బ్రాహ్మణేతరులకు కూడా భోజన వసతి కలదు. అతి పురాతన,మహిమాన్విత ఆంజనేయ స్వామిని దర్శించేందుకు దేశ,విదేశాల నుండి కూడా వస్తుంటారు. ధ్వజస్తంభం సమీపంలో ఇక్కడ చెప్పులను వదలకూడదు.

ఈ క్షేత్రంలో తెలుగు,కనడ,హిందీ మరియు ఉర్దూ భాషలను మాట్లాడతారు. దేవస్థాణం వారు భక్తుల కోసం చిల్లికర కాటేజ్ పేరుతోను,పమిడి కాటేజ్,లక్ష్మణ సదనమ్,తుముకూర్ కాటేజిల నిర్మాణం జరిగింది. రోజుకు రూ. 300/– వసూలు చేస్తారు.

**కసాపురం దేవాలయ టైమింగ్స్:-**

ఉదయం. 4.30 నుండి 5.30వరకు మంగళవాయిద్యం, ప్రదోషకాల పూజ,స్వామివారి అభిషేకము జరుగుతుంది.



ఉద॥ 6.నుండి మధ్యాహ్నం. 12గం॥లకు ఆర్జిత సేవ,ఆకు పూజ, సహస్రనామార్చన.

మధ్యా॥ 3నుండి రాత్రి 8గం॥ల వరకు–ఆర్జిత సేవ,దర్శనం

రాత్రి 8గంటలకు–మహామంగళ హారతి మరియు ప్రసాద వినియోగం.

**కాసాపురం దేవాలయానికి వివిధ ప్రాంతాల నుండి ఎంతసమయం? ఎన్ని కిలో మీటర్లు?**

గుంటకల్ నుండి 4.7కి.మీ(10నిముషాలు)
అనంతపురం నుండి 115.6కి.మీ (2గంటలు)
గుత్తి నుండి 33.9కి.మీ (42నిముషాలు)
ఆదోని నుండి: 61కి.మీ.(గంటా 8నిముషాలు)
కర్నూలు నుండి:74కి.మీ.(గంటా 40నిముషాలు)
బళ్ళారి నుండి 115కి.మీ.(2గంటల38 నిముషాలు)
హైదరాబాద్ నుండి 334కి.మీ(4గంటల 46ని॥లు)
బెంగళూరు నుండి 298కి.మీ.(4గంటల 15ని॥లు)

గుంటకల్ దేశంలోనే 5వ పెద్దదైన రైల్వే స్టేషన్.రైల్వే జంక్షన్ ఇది.

అన్ని ప్రాంతాల నుండి ఈ క్షేత్రానికి ఆర్.టి.సి. బస్సులు,ఫ్లయిట్‌లో వచ్చేవారు బళ్ళారి విమానాశ్రయం వద్ద దిగి, అక్కడ నుండి 76కి.మీలో కసాపురం రావచ్చు. గుంతకల్‌నుండి బస్సు,రైలు సౌకర్యం కలదు.





# వేదపాఠశాలలో ప్రవేశానికి అడ్మిషన్ నోటిఫికేషన్:

తిరుమల తిరుపతి దేవస్థానం నిర్వహణలోని వేదపాఠశాలలో 2018-19వ విద్యాసంవత్సరానికి 1.వేద విజ్ఞాన పీఠం,ధర్మగిరి,తిరుమల,2.కీసరగుట్ట,3.చిలుకూరు, 4.ఐ.భీమవరం,5.విజయనగరం, 6.నల్గొండ, 7.కోటప్పకొండలలో ప్రవేశానికి అర్హులైన బాలుర నుండి అనగా వైదిక సాంప్రదాయం ప్రకారం ఉపనయనం కాబడి,నిర్ణీత వయసు మరియు విద్యాప్రమాణాలు కలిగిన వారి నుండి దరకాస్తులు కోరబడు చున్నాయి.దరకాస్తుకు ఆఖరి తేది.15-6-2018, వివరాలకు:www.tirumala.org/www.tirupati.org

## డిగ్రీ చదివిన వారికి సంస్కృత ఉపాధ్యాయునిగా ఉచిత శిక్షణ

పట్టభద్రులైన యువకులకు సంస్కృత ఉపాధాయులవటానికి సువర్ణావకాశం కల్పించింది. సంస్కృత భారతిచే ఉచిత శిక్షణ,శిక్షణ సమయంలో రూ.వెయ్యి ఉపకారవేతనం ఇవ్వబడును. శిక్షణానంతరం సంస్కృత ఉపాధ్యాయునిగా ఆకర్షణీయమైన వేతనంతో ఉద్యోగావకాశాలు ఇవ్వబడుతుంది. ***వివరాలకోసం:*** 9440418940/7382679023/09440557722/040-23247222/7013630634. బ్రహ్మవిద్యాకుటీరం,ప్లాటు నెం.176/1,సెక్రటేరియట్ కాలని,గోల్డెన్ టెంపుల్ దగ్గర,పుప్పాలగూడ, హైదరాబాద్-500089.

## వేదపండితులకు పింఛను

కంచి కామకోటి పీఠాధీశ్వరులై శ్రీశ్రీశ్రీజయేంద్రసరస్వతిస్వామివారు వృద్ధులైన (60సంవత్సరాలు దాటిన) వేదపండితులకు పింఛను మరియు ఆరోగ్య భీమా పథకాన్ని ఆవిష్కరించారు.ఈ సదుపాయాన్ని ఏప్రాంతంవారైనా,ఏశాఖవారైనా వేదపండితుడైతేచాలు ఉపయోగించుకోవచ్చు. వీరు ఈ క్రింద పేర్కొన్న వివరాలతో దరకాస్తు పంపుకోవాలి. **1.పేరు,2.పుట్టిన తేది,3.వయసు,4.గోత్రము,5.తండ్రిపేరు, 6.తల్లిపేరు, 7.చిరునామా:, 8.ఫోటో,9.సెల్ నెం.,10.ఇల్లు సొంత ఇల్లు/ అద్దె ఇల్లు (ఏదైతే అది టిక్‌పెట్టాలి),11.చదివిన వేదం,12.పాఠశాల పేరు,13.పాఠశాల చిరునామా,14.అధ్యాపకుని పేరు,ఈ దరకాస్తుకు చివర అభ్యర్థి సంతకంతో ఈ క్రింద పేర్కొన్న చిరునామాకు పంపుకోవాలి.** ***చిరునామా:*** శ్రీరమణ దీక్షితార్,136,సి, సోలయప్పన్ స్ట్రీట్,4వపదితుర్రై, కుంభకోణం-612001.సెల్: 9443188245.

## విద్యాసర్టిఫికెట్లేకాదు పదవులు కూడా కొనుక్కోవచ్చు!

ఇది ఔనా! అని ఆశ్చర్యపడక్కరలేదు. ఆంధ్రప్రదేశ్‌లోని రాష్ట్రస్థాయిలోని ఓ బ్రాహ్మణసంఘం పదవులను అమ్మేస్తున్నారు. కావాలంటే మీరూ కొనుక్కోవచ్చు! జిల్లాస్థాయిలో ఒక కార్యవర్గసభ్యుడు,ఏకంగా మరో నెల్లో రాష్ట్రస్థాయి సంఘంలో కార్యవర్గసభ్యుడు మరో రెండునెలకే రాష్ట్రస్థాయి సంఘంలో సంయుక్త కార్యదర్శి,అనంతరం మరో నెలకే ఆర్గనైజింగ్ కార్యదర్శి, ఆవ్యక్తి అంతటితో ఆగలేదు, రాష్ట్రనాయకుడిని నేనూ అయ్యాను కదా అంటూ తానూ డబ్బులు తీసుకొని పదవులకై వెంపర్లాడుతున్న వారికి ఆయన పదవులను పంపకం చేస్తున్నారు. ఈ విషయం రాష్ట్ర అసలు నాయకుల దృష్టికి తేస్తే,మీకు డబ్బులు ఇప్పిస్తానని చెప్పి సమాధానపర్చినట్లు తెలిసింది.ఒక ఊరిలో ఇపుడు రాష్ట్రస్థాయి పదవులు సుమారు అరడజను అందుకున్నారు అంటే ..ఏమనాలో మీరే చెప్పండి! ఇదేదో బాగుందని మీరు రాష్ట్రస్థాయి బ్రాహ్మణ సంఘాన్ని ఏర్పాటు చేస్తారేమో మహాశయా ఆపనిచేయకండి. అభాసుపాలు అవుతాం!



# దొందూ దొందే!!



ఇదేంటి ఒకరు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి ఆనందసూర్య, మరొకరు తెలంగాణ బ్రాహ్మణ వెల్‌ఫేర్ పరిషత్తు చైర్మన్ కె.వి.రమణా చారి. వీరిద్దరూ మీకు తెలియని వారు కాదు.కాకబోతే....ఏమిటీ సందర్భం అంటారా? అదే విషయానికే వద్దాం! దేశంలో ఎక్కడా లేని విధంగా తొట్టతొలిసారిగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు "ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్"ను ఏర్పాటు చేసి విశ్రాంత ఐ.ఏ.యస్.అధికారి ఐ.వై.ఆర్.కృష్ణారావును నియమించగా,ఇక తెలంగాణాలో ముఖ్యమంత్రి కవలకుట్ల చంద్రశేఖరరావు మరో విశ్రాంత ఐ.ఏ.యస్.అధికారి కే.వి.రమణాచారిని నియమించారు. అంతటితో కార్పొరేషన్,పరిషత్తు బాగుంటే సరిపోయేది. రెండు తెలుగు రాష్ట్రాల బ్రాహ్మణులకు శాపంగా మారిందనే చెప్పాలి.కృష్ణారావు నియామకానికి ముందే కార్పొరేషన్‌ను ఆంధ్రప్రదేశ్‌లో ఏర్పాటుచేసి యం.డి.గా వెంకట్ చంగవల్లిని నియమించారు. వెంకట్ అహర్నిశలు శ్రమించి కార్పొరేషన్ పథకాలను రూపొందించారు.కృష్ణారావు ఛైర్మన్‌గా నియామకం అయిన తర్వాత పథకాల ప్రచారం ఊపందుకొంది. అవేర్‌నెస్ ప్రోగ్రాములు విస్తృతస్థాయిలో ప్రచారం చేయగా,ఆంధ్రప్రదేశ్‌లోని గ్రామీణస్థాయి బ్రాహ్మణులు ఈ పథకాలను సద్వినియోగం చేసుకున్నారు. అలా మూడేళ్ళలో ప్రభుత్వం ఇచ్చే అరకొర నిధులు సరిపోకపోవడంతో ఐ.వై.ఆర్.అసంతృప్తికి లోనయ్యారు. ప్రభుత్వానికి పలుసార్లు విజ్ఞప్తిచేసినా ఫలితం లేకపోయింది.విజయవాడలోని గొల్లపూడిలో కార్పొరేషన్‌కు స్వంతభవనం ఏర్పాటు,అలాగే బ్రాహ్మణ కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని రూపకల్పనచేసి,చట్టభద్రత చేశారు.ఆయన చంద్రబాబు నిధులు విడుదలచేయకపోవడంపై అసంతృప్తికి లోనైన ఆయన ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఫేస్‌బుక్‌లో పోస్టులు పెట్టడం జరిగింది. దీనిపై చంద్రబాబు ఆగ్రహానికి గురై ఆయన్ను పదవీకాలం ఇంకా ఒక సంత్సరం ఉండగానే తొలగించారు.ఇక తెలంగాణాలో ఉన్న ఆనందసూర్యకు పార్టీ వాడని చంద్రబాబు చైర్మన్ గిరిని కట్టబెట్టాడు. ఇక ఆయన పదవి చేపట్టినప్పటి నుండి రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన అనే సంఘం హైదరాబాద్‌లో రిజిస్ట్రేషన్ కాబడినదానిని దులిపి, తనతోపాటు ఆ సంఘటన ఆంధ్రాకు తెచ్చి,కార్పొరేషన్ కలాపాలను పక్కనబెట్టి సంఘటన సభ్యత్వం పెంపుదలకోసం అలుపెరగని కృషిచేశారు. ఫలితంగా ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ బ్రాహ్మణ సంఘాలవారు ఒక్కసారిగా ఆయనపై విమర్శాస్త్రాలు సంధించారు. వాటిని లక్ష్యపెట్టని ఆనందసూర్య,ఇక కార్పొరేషన్ పని పద్దాం అంటూ చైతన్య ఋణాలను తన ఇష్టానుసారం ఇవ్వడం,తన సంఘటన సభ్యత్వం ఉన్నవారికే ఋణాలు,స్కాలర్‌షిప్‌లు మంజూరుచేయడం వంటివి చేశారన్న ఆరోపణలు ఆయన్ను పలుసార్లు పార్టీ కార్యాలయానికి పిలిపించి చీవాట్లు పెట్టేలా చేసింది. అయినా ఆయనలో మార్పులేదు.తుదకు ఆయన్ను ఏక్షణంలోనైనా తొలగించే పరిస్థితి ఉందని పార్టీవారు బాహాటంగా ప్రచారం చేస్తున్నారు. అయితే త్వరలో ఎన్నికలు రానున్నాయి కదా తనను తొలంగించలేరన్న ధీమాతో ఆనందసూర్య ఉన్నారు.


ఇక తెలంగాణాలో ఇప్పటికి బ్రాహ్మణ పరిషత్ ఏర్పాటుచేసి మూడేళ్ళుకావస్తున్నా ఇప్పటికి తెలంగాణాలో ఏ బ్రాహ్మణుని చెంతకు పథకాలు చేరుకోలేదు. పెట్టిన పథకాలు 17,అమలుకు నోచుకున్నది మూడు పథకాలే. ఆ పథకాల ద్వారా ఛైర్మన్ రమణాచారి తన డైరెక్టర్లకు పరిశ్రమలు ఏర్పాటుకు సబ్సిడీ ఋణాలు మంజూరుచేశారు తప్ప ఇతతరులకు ఎవరికీ ఏమీచేయలేదన్న అభియోగం ఉంది.బ్రాహ్మణ పరిషత్ నిర్వహణలో రమణాచారి పూర్తిగా విఫలుడయ్యాడని సాక్షాత్తు ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు అభిప్రాయపడ్డాడు. ఆయన్ను కలవడానికే రమణాచారి భయపడుత్ను పరిస్థితి ఏర్పడింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో బ్రాహ్మణులకు మేలు చేయండిరా బాబు అని ఛైర్మన్ పదవులు కట్టబెడ్తే వీరిరువురూ ఆశ్రితపక్షపాతంతో తమకు చెందినవారికే సబ్సిడీ ఋణాలు మంజూరు, నిధుల దుర్వినియోగం వంటి వాటికి పాల్పడి బ్రాహ్మణుల పరువును బజారునకీడ్చారని యావత్ బ్రాహ్మణీకం ఆందోళన చెందడమేకాక,వీరిరువురిని ఈసడించుకొనే పరిస్థితి ఏర్పడింది. చంద్రబాబు ఐ.వై.ఆర్.పై కోపగించుకున్నప్పుడు ఈ కార్పొరేషన్‌ను బి.సి.కార్పొరేషన్ పరిధిలోకి చేర్చాలని సంకల్పించారు. ఎలాగోలా ఆ చర్యకు పార్టీనేతలే అడ్డుపడి,కార్పొరేషన్‌ను కొనసాగించుకుంటూ వచ్చారు. ఇపుడు చంద్రబాబు ఏమిచేస్తారో చూడాలి. ఇక తెలంగాణాలో రూ.200కోట్లు ఇస్తే మూడేళ్ళకు కేవలం రూ.4కోట్లు ఖర్చుచేశారు. వాటిపై విమర్శలు వచ్చాయి. ఇక కే.సి.ఆర్.ఏమిచేస్తారో చూడాలి. బాగా బ్రతకండి అని కార్పొరేషన్‌లు ఏర్పాటు చేస్తే బ్రాహ్మలు ఇలా చేసారేంటి చెప్మా అంటూ ఇరు రాష్ట్రాల బ్రాహ్మణులు తలబాదుకుంటున్నారు.. ●

**ఆదర్శం లేని వ్యక్తి తెడ్డు లేని పడవ వంటివాడు.**

# బ్రాహ్మణ సొసైటీ చైర్మన్ గా ఎం.బీ.ఎస్.శర్మ



ఏలూరు: ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ రాష్ట్ర చైర్మన్‌గా ఎం.బి.ఎస్ శర్మను నియమిస్తూ ఏప్రిల్ 20న ఆధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. **ఈ సొసైటీ ఏర్పటైన తర్వాత తొలిసారిగా ప్రత్యేకంగా చైర్మన్ నియామకం చేయడం ఇదే ప్రథమం.** శర్మ ఇప్పటివరకు సొసైటీ పశ్చిమగోదావరి జిల్లా డైరెక్టర్‌గా పనిచేస్తున్నారు. ఏలూరు సొసైటీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 2014లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే పేద బ్రాహ్మణుల అభివృద్ధి ధ్యేయంగా సి.ఎం. చంద్రబాబు రూ.500కోట్ల బడ్జెట్‌తో బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేశారన్నారు. 2015లో దీనికి అనుబంధ:గా ఏ.పి.బ్రాహ్మణ కో ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని ఏర్పాటు చేసి రూ.50కోట్ల నిధులు సమకూర్చారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా బ్రాహ్మణులకు సొసైటీని ఏర్పాటు చేసిన ఘనత చంద్రబాబుదేనన్నారు. ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చే దిశగా పేద బ్రాహ్మణుల అభివృద్ధికి కృషిచేస్తానని శర్మ తెలిపారు.



## మంత్రిగారి వియ్యకుడు ఏ మత ప్రచారకుడైతే ఏంటి?
## తన వియ్యంకుని అభిమతం నెరవేరాలిగాని.. .



రాష్ట్ర ఆర్థికశాఖామాత్యులు యనమల రామకృష్ణులుకు స్వయానా వియ్యంకుడట. పెద్ద పారిశ్రామిక వేత్తట. కడపజిల్లాలో మూడు నుండి ఐదు నియోజకవర్గాలకు రేపొచ్చే ఎన్నికల్లో ఆర్థికంగా సర్దుబాటు చేయగల నాయుడాయన.ఆయన ఏ మత ప్రచారకుడైతేనేమి... అందుకే మన బాబుగారు ఆయన్ను సాదరంగా ఆహ్వానించి తిరుమల వెంకన్నను అప్పచెప్పాడు. ధర్మకర్తగా గత పాలకమండలిలో ఉండగా, అప్పటి చైర్మన్‌కు తిరుమలలో జరిగిన వైభోగాన్ని చూచి, ఆయన వియ్యంకుడై మంత్రిని కోరుకున్నాడు. ఆయన సరే! అన్నారు. బాబుగారు అన్నీ లెక్కలేసుకున్నారు. ఆతనే మనకు తగినవాడిగా ఎంపికచేశారు. పాపం పాయకరావుపేట శాసనసభ్యురాలు అనూరాధకు పాలకవర్గమండలిలో కేవలం సభ్యురాలిగా నియామకం చేస్తే, ఆమె వెంట సోషల్‌మీడియా పడితే తుదకు తనకు ఇది తగిన అర్హతగల దానిని కాదని మనశ్శాక్షి చెప్పినట్లే తాను ఆపదవి చేపట్టలేనని బాబుగారికి లేఖ వ్రాసి శహభాష్!అనిపించుకున్నది. కానీ మనవాడికి అవి ఏమీలేవు కాబోలు. తనకు ఆపదవి కావల్సిందేనని పట్టుబట్టుకొని సాధించారు. ఆ తిరుమలేశుడే ఒక చూసుకోవాలి.ఇందులో రాజకీయపవర్ గెలిచింది. దైవశక్తి గెలవలేకపోయింది. మరి చంద్రబాబు భవిష్యత్తును ఆ వెంకటేశుడు ఏమి చేస్తాడో చూడాలి మరి!! విశ్వహిందూపరిషత్‌లు,శివస్వాములు ఎందరున్నా ఆయన పదవికి విఘాదం కలిగించలేకపోయారు.




డా॥ మల్లెల శ్రీహరిగారికి సత్కారం

### వెంకటగిరిలో ఘనంగా జరిగిన శంకరజయంతి ఉత్సవాలు!


నెల్లూరుజిల్లాలోని వెంకటగిరిలో 1913లో స్థాపించబడిన శంకర మఠంలో ఏప్రిల్ 17వతేదీ నుండి 20వ తేదీ వరకు వైభవంగా జరిగాయి. 17వతేదీనుండి 20వతేదీ వరకు ఉదయం స్మార్త వేద పండితులచే మహన్యాసపూర్వక రుద్రాభిషేకకాలు,తీర్థ,ప్రసాద వినియోగాలు జరిగాయి. సాయంవేళలలో డా॥మల్లెల శ్రీహరి టి.టి.డి హిందూ ధర్మ పరిషత్ జిల్లా కోఆర్డినేటర్ పాల్గొనగా, 18వ తేదీన యస్.వెంకటశర్మ టి.టి.డి శ్రీవెంకటేశ్వర భక్తిఛానల్ మాజీ అధికారి చక్కటి ఆధ్యాత్మిక ప్రవచనాలు జరిగాయి.ముందుగా రవీంద్రనాథ్ ఆధ్వర్యంలో నామసంకీర్తన జరిగింది.19వతేదీన బాల బాలికలచే నృత్య,నాటిక,పద్య,కీర్తనలతో అందరినీ అలరించాయి.20వతేదీన వినోద్‌కుమార్ బృందం గాయకులచే కచేరి జరిగింది.(భాస్కర సూర్యనారాయణ)

# రంగ రంగ వైభవంగా జరిగిన
# ఏ.పి.బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ కుమార్తె వివాహం







ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్ వేమూరి ఆనందసూర్య ఏకైక కుమార్తె సాయిపూజిత వివాహం తిరుమలలోని శ్రీఅహోబిల మఠంలో ఏప్రిల్ 19వతేదీన జరుగగా, 22వతేదీన విజవాడ బందర్‌రోడ్‌లోని ఎ-కన్వెన్షన్ సెంటర్‌లో రిసెప్షన్ జరిగింది. **ఈ రిసెప్షన్‌కు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సేవాసంఘ సమాఖ్య ప్రధాన కార్యదర్శి కోనూరి సతీష్‌శర్మ హాజరై గ్రూపు ఫోటోకూడా దిగారు.** పొద్దునలేస్తే ఆనందసూర్యను విమర్శించే సతీష్ హాజరుకావడం చర్చనీయాంశమయ్యింది. **ఆల్ ఇండియా బ్రాహ్మిణ్ ఫెడరేషన్ ముఖ్య సలహాదారు కోట శంకరశర్మ హాజరయ్యారు.** రాష్ట్రస్థాయి బ్రాహ్మణ సంఘాల ప్రాతినిధ్యం వహించేవారు ఎవరూపెద్దగా హాజరుకాలేదనే చెప్పాలి. శుభలేఖపై దేవుళ్లఫోటోలు చిన్న సైజులో ప్రచురించగా, తనకు పదవి ఇచ్చిన రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు ధర్మపత్ని శ్రీమతి భువనేశ్వరి ఆత్మీ ఆశీస్సులతో అని ప్రచురించారు. ఇంత స్వామి భక్తి పదవిని నిలుపుకోవడానికే!! ఈ రిసెప్షన్‌కు ముఖ్య మంత్రిగానీ,మంత్రులు ఎవరూ హాజరుకాకపోవడం విచారకరం.ప్రకాశంజిల్లా యంయల్.సి కరణం బలరాం మాత్రమే విచ్చేశారు. ఇదీ ఛైర్మన్‌గారి కుమార్తె వివాహ విశేషాలు.



# అటెకెక్కిన బ్రాహ్మణ సర్వే

ఐ.వై.ఆర్.కృష్ణారావు ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్ ఛైర్మన్‌గా ఉన్నప్పుడు ప్రతిష్టాకరంగా భావించి ఒక ప్రత్యేకమైన ప్రొఫార్మా తయారుచేసి,బ్రాహ్మణ కుంటుంబాల శాస్త్రీయ సర్వే కొరకు ఒక సంస్థకు సుమారు రూ.80లక్షల మేరకు ఒప్పందం కుదుర్చుకున్నది. ఈ జనాభా సర్వే సుమారు 60శాతం మేరకు కూడా పూర్తయ్యింది. అయితే కృష్ణారావును తొలగించిన తర్వాత ఆనందసూర్యను ఛైర్మన్‌గా నియమించగానే,ఈ జనాభా సర్వేను అటకెక్కించారు. ఆ సంస్థవారి వద్ద సర్వే మధ్యలోనే ఆపేసాం కాబట్టి,చెల్లించిన నిధులను కూడా కొంత శాతం పైకం ఆయన వ్యక్తిగతంగా తీసుకున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. అంతేకాదు. ఉపాధికొరకు వ్యాపారం,పరిశ్రమలు పెట్టుకొనే వారికి, శిక్షణ ఇచ్చేవారి నుండి కూడా ఇదే క్రమంలో జరిగిందని, ఈ శిక్షణ ఆంధ్రప్రదేశ్‌లో కాకుండా హైదరాబాద్‌లో నిర్వహించడంలోని మతలబు ఇదేనని కార్పొరేషన్ సిబ్బంది కొందరు చెవులు కొరుక్కుంటున్నారు.


## హెరిటేజ్ పాలతో కేన్సర్!




హెరిటేజ్ పాలతో కాన్సర్ వస్తుందని
కేరళాప్రభుత్వం శాస్త్రీయ ప్రామాణికంగా
తెలుపుతూ ప్రభుత్వం గజెట్ పబ్లికేషన్
చేయించింది.
ఇది గమనించి వ్యవహరించండి వినియోగదారుడా!!

# గాయత్రీమంత్రం ఎలా ఉచ్ఛరించాలి!

-శ్రీ తోటపల్లి శ్రీధర్ శర్మ



గాయత్రి మంత్రమనేది ఒకటి వుందని తెలిసినా, అదేమిటో అసలు ఎలా జపించాలో తెలియదు.గాయత్రీ మంత్రం బయటకు చెప్పకూడదు కానీ అవగాహన కొరకు ఉచ్చారణలో తప్పులు దొర్లకుండా ఉండడానికి చాలా మందికి గాయత్రి మంత్రమనేది ఒకటి వుందని తెలిసినా, అదేమిటో అసలు ఎలా జపించాలో తెలియదు...... కొందరికి మంత్రము తెలిసినా కాలంతోపాటు పరిగెడుతూ హడావిడిగా జీవితాలను గడపాల్సి రావటం వల్ల ఈ మంత్రాన్ని గబగబా బట్టీయం పట్టినట్టు మొక్కుబడిగా దేవుని ముందు అప్పగించేసి హమ్మయ్య ఈ రోజుకి చదివేసాను అనుకుంటారు.....

నిజానికి గాయత్రీ మంత్రాన్ని అలా చదవకూడదు...అసలు గాయత్రీ మంత్రమేమిటో అది ఎలా జపించాలో తెలుపవలెనని నా యొక్క చిన్న ప్రయత్నం.....

గాయత్రీ మంత్రము అంటే......

*ఓం భూర్భువస్సువ: తత్ సవితుర్వరేణ్యం,*

*భర్గోదేవస్య ధీమహి,ధియో యో న: ప్రచోదయాత్*

ఇది మంత్రము. <u>ఈ మంత్రాన్ని ఏకదాటిగా చదవకుండా మంత్రాన్ని నాలుగు చోట్ల ఆపి చదవాలి...అది ఎలా గంటే........</u>



**ఓం**

**భూర్భువస్సువ:**

**తత్సవితుర్వరేణ్యం**

**భర్గోదేవస్య ధీమహి**

**ధియో యోన:ప్రచోదయాత్**

గాయత్రీ మంత్రం బయటకు చెప్పకూడదు కానీ అవగాహన కొరకు ఉచ్చారణలో తప్పులు దొర్లకుండా ఉండడానికి ఇలా మంత్రం మధ్యలో నాలుగు సార్లు ఆపి చదవాలి......

ఈ మంత్రములో **ఓం** అనేది ప్రవచము, **భూర్భువస్సువ:**లోని **భూ భువ్ సువ:**అనేవి వ్యాహృతులు....వ్యాహృతులు అనేవి దివ్యశక్తిని కలిగిన పదాలు.... ఇవి మూడు లోకాలను సూచిస్తాయి.....తత్ నుంచి మిగిలిన భాగాన్ని సావిత్రి అని అంటారు.....

**గాయత్రీ మంత్రంలో 24 బీజాక్షరాలున్నాయి..... వాటిని ఆధారం చేసుకుని నిర్మితమైన కొన్ని గొప్ప ఆలయాలను ఒకసారి అవలోకించుకుందాం.......**

**కంచి కామాక్షి మందిరంలో అమ్మవారు మూలవిరాట్టుగా కూర్చుని ఉన్న మంటపాన్ని గాయత్రి మంటపం అంటారు...... ఆ ప్రాకారంలో 24 స్తంభాలున్నాయి. అవి 24 బీజాక్షరాలకు ప్రతీకలు......**

**కోణార్క్ లోనిసూర్య దేవాలయ సముదాయం ఒక పెద్ద రథం మీద వున్నట్టు నిర్మించబడి వున్నది...... ఆ రథానికి గాయత్రీ మంత్రానికి ప్రతీకగా 24 చక్రాలు వున్నాయి. వాటిని ఆంగ్లేయులు 24 గంటలని చెప్పారు. ధర్మ చక్రంలో వున్నా 24 చువ్వలు ( spokes) వాటికి ప్రతీకలు....... దాన్నే మనం సమయచక్రం అని కూడా అంటున్నాము........ జైన సిద్ధాంతంలో 24 తీర్థంకరులు ఇది అవైదిక మతమైనా వాటికి మూలం మన వేదమే.....**

24 కేశవ నామాలు.....

24 తత్వాలు: ఐదు జ్ఞానేంద్రియాలు,5 కర్మేంద్రియాలు,పంచ తన్మాత్రలు,5 మహద్భూతాలు,బుద్ధి,ప్రకృతి, అహంకారం, మనస్సు........ చందస్సులలో ఒకానొక గొప్ప ఛందస్సు గాయత్రి పేరు మీద వున్నది.........

భగవద్గీతలో శ్రీ కృష్ణుడు ఇలా చెబుతాడు: **బృహత్సామ తథా సామ్నాం గాయత్రీ చందసామాహం.........**

రామాయణం గాయత్రి మంత్రాన్నే ప్రతిపాదిస్తోంది.....

కావాలంటే మీరే ఒకసారి తరచి చూడండి........

1:1001,2001,3001,4001,.........2300001శ్లోకాలను గనుక మీరు చూస్తె మీకు గాయత్రి మంత్రమే కనబడుతుంది.......

దీన్ని గాయత్రీ రామాయణం అని కూడా అంటారు.......

ఒక వీణలో 24 చిర్రలు వుంటాయి. సంగీత శాస్త్రం తెలిసిన వాళ్ళు దీన్నే గాయత్రి ఉపాసన అని అంటారు.....

మన వెనుబాములో 24 ముదులాస్తులు ( cartilage )వుంటాయి........ వాటికి అది దేవతలే గాయత్రి మంత్రాక్షరాలు.......

**న గాయత్రీ త్రాహ్యా పరం మంత్రం.. నమాతా: పర దైవతం** అన్నారు పెద్దలు .....24 బీజాక్షరాలతో కూడిన గాయత్రీ మాతను ఒక్కసారి జపిస్తే చాలు, సర్వ పాపాలు హరిస్తాయంటారు.....

సకల దోషాలు తొలగి పోతాయంటారు....

సకల దేవతా స్వరూపం గాయత్రీ.....

రామాయణ సారం గాయత్రీ.......కోర్కెలు తీర్చు మంత్ర రాజం గాయత్రీ....

విశ్వశాంతికి పరిష్కారం గాయత్రీ .........

సకల కోర్కెలు ఈడేర్చే మహ మంత్రం గాయత్రీ .........

24 బీజాక్షర సంపుటి గాయత్రీ......

అలాంటి గాయత్రీ మాతను స్మరణం చేసుకోవడం అంటే నిజంగా పూర్వ జన్మ సుకృతమే అని చెప్పాలి....... ●


**సృష్టిలో సహజంగా ఉన్నది అనురాగం, కష్టించి మనం కల్పించుకున్నది ద్వేషం.**

# కీర్తిశేషులైన వాగ్గేయకారుడు బాలాంత్రపు



ప్రముఖ వాగ్గేయకారుడు,ఆకాశవాణి విశ్రాంత సంచాలకుడు, రచయిత బాలాంత్రపు రజనీకాంతరావు(98) ఏప్రిల్ 22వతేదీన స్వర్గస్తులయ్యారు. విజయవాడ సీతారామపురంలోని తన స్వగృహంలో ఆయన మృతి చెందారు. సంగీత,సాహిత్యాల్లో బహుముఖ ప్రజ్ఞాశాలి అయిన రజనీకాంతరావు విజయవాడ ఆకాశవాణి కేంద్రానికి జాతీయస్థాయి గుర్తింపు తెచ్చినవారిలో కీలకమైనవారు. ఆకాశవాణి రజనీకాంతరావుగా ఆయన సుప్రసిద్ధులు.రజనీకాంతరావు 1920 జనవరి 29న పశ్చిమగోదావరి .ఇల్లా నిడదవోలులో జన్మించారు. ఆయన తండ్రి బాలాంత్రపు వేంకటరావు ప్రసిద్ధి చెందిన వేంకట పార్వతీశం కవుల్లో ఒకరు. బాలాంత్రపు 1941లో మద్రాసు ఆలిండియా రేడియోలో ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా చేరి అంచలంచెలుగా స్టేషన్ డైరెక్టరు స్థాయికి ఎదిగారు. 1947 ఆగస్ట్ 15న బాలాంత్రపు స్వయంగా రచించి బాణీలు సమకూర్చిన **"మ్రోగించినా జయభేరి...వాయించు నగారా"**గీతం మద్రాసు ఆకాశవాణి నుంచి ప్రసారమైంది. అదే దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన రోజున రేడియోలో దేశభక్తి గీతం పాడిన ఘనత ఆయనకే దక్కింది. **"మాది స్వతంత్ర దేశం...మాది స్వతంత్ర జాతి"** అనే దేశభక్తి గీతాన్ని రచించిబాణీలు సమకూర్చారు. ఆ గీతం తెలుగుజాతికెంతో ఉత్తేజాన్నిచ్చింది. దేవులపల్లి కృష్ణశాస్త్రిత,దాశరథి,టంగుటూరి సూర్యకుమారి తదితరులతో రేడియోలో అనేక కార్యక్రమాలకు రూపకల్పన చేసిన ఘనత ఆయనది. తొలితరం సంగీత దర్శకుల్లో బాలాంత్రపు ఒకరు. లలిత సంగీతం,యక్షగానాలతో రేడియో శ్రోతల లభిమానాన్ని సంపాదించారు. ఆయన భక్తిరంజని,ధర్మసందేహాలు వంటి కార్యక్రమాలతో అందరికీ సుపరిచతులు. చండీదాస్,గ్రీష్మ రుతువు వంటి పలు స్వీయ రచనలు చేసారు. శతపత్ర సుందరి ఏరుతో గేయ సంకలన చేశారు. పలు చలనచిత్రాలకు సైతం బాలాంత్రపు సంగీతం అందించారు.ప్రముఖ గాయకులు ఘంటసాల వెంకటేశ్వరరావు,రావు బాలసరస్వతిలను తెలుగు చిత్రసీమకు పరిచయం చేసింది ఈయనే. రజనీకాంతరావు రచించిన వాగ్గేయకార చరిత్ర 20వ శతాబ్దంలో తెలుగులో వచ్చిన గొప్ప పుస్తకాల్లో ఒకటొ. దీనికిగాను ఆయనకు కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కారం 1961లో లభించింది. ఇవేగాక కళారత్నఅవార్డు,కళాప్రపూర్ణఫ,ప్రతిభామూర్తి జీవితకాల సాఫల్య బహుమతి,నాథ సుధార్ణవ,పుంభావ సరస్వతి,నవీన వాగ్గేయకార వంటి ఎన్నో పురస్కారాలు కూడా ఆయనకు అభించాయి. 2015లో రాష్ట్ర ప్రభుత్వం ఉగాది సందర్భంగా **"తెలుగు వెలుగు"**పురస్కారంతో సత్కరించింది. వీరికి ఐదుగురు సంతానం.

## ఇద్దరు బ్రాహ్మణులకు దక్కిన తిరుమల తిరుపతి దేవస్థాన పాలకవర్గ సభ్యత్వం





కొత్తగా రాష్ట్రప్రభుత్వం నియమించిన తిరుమల తిరుపతి దేవస్థానపాలకమండలిలో ఇరువురి బ్రాహ్మణరులకు సభ్యులుగా నియమించింది.వారిలో డొక్కా జగన్నాథ్ బాబు,(డొక్కా సీతమ్మగారి కుటుంబ సభ్యులు),మరో సభ్యురాలు ఇన్ఫోసిస్ అధినేత నారాయణమూర్తి ధర్మపత్నిని శ్రీమతి సుధా నారాయణమూర్తిని నియమించారు.వీరు కర్నాటక రాష్ట్ర కోటాలో సభ్యురాలిగా నియామకం జరిగింది.

**భంగపడ్డ అనిత** మన పెద్దలు చెబుతుంటారు **"నోరా! వీపుకు దెబ్బలు తేకురా!"**-ని ఇదే రీతిలో పాపం అనితగారి పరిస్థితి. హెచ్.యం.టి.విఇంటర్వ్యూలో ఎంతో గర్వంగా,విశ్వాసంతో **"తాను ఎప్పుడూ బైబిల్ దగ్గర ఉంచుకుంటానని,కారులో కూడాఒక బైబిల్ ఉంటుందని"** అనిత తెలిపింది. ఈ క్రైస్తవ మత విశ్వాసరాలిని టి.టి.డికి సభ్యునిగా నియమించడంపై సోషల్‌మీడియా తుదకు పదవి పోగొట్టింది.



**గొప్ప మేధస్సు,నలిగిన దారిలో నడవదు,ఇంతవరకు ఆవిష్కరించని దారుల్ని వెతుక్కుంటుంది.**

# శంకరజయంతిపై పరంధామయ్యచెణుకులు!






బావా! ఏంటీ సంగతులు?
పరంధామయ్య:మన బ్రాహ్మణ సంఘాల వారు పోటాపోటీగా ఏప్రిల్ 20శంకర జయంతి ఉత్సవాలు జరిపారు.
దీంట్లో పెద్ద విశేషమేముంది బావా?
అదే నీకు తెలియని విషయం. ఊర్లోవారి చందాలు.మన వైభోగంగా సాగింది. అంటే? ఏముంది పరంధామయ్య! మన కోర్కెలన్నీ ఈ శంకరజయంతి ఉత్సవాల్లో తీర్చుకోవడమే! అంటే?
భక్తిభావంతో జరిపేది కొన్నిచోట్లే! మిగతావన్నీ పోటా పోటీలే! తమ గణంతో తామేదో సాహసకార్యం చేస్తున్నట్లు చేయడమే నచ్చలేదు బావా! అంతేకాదు ఎంత విచిత్రాలు జరిగాయో చెప్పనా బావా!
అయినా బావా నేను చెప్పద్దన్నా చెప్పకుండా వుండగలవా? పరంధామయ్యా చెప్పు-
ఊరిలో కేశవనామాలు వచ్చినవాడల్లా వేదపండితులని సంబోధిస్తూ, సన్మానాలు!
కార్యవర్గ సభ్యులందరికీ సన్మానాలు, నిర్వాహకులు తమకు తాము ఒకరి తర్వాత ఒకరికి సన్మానం ఏంటీ బావా? ఇదెక్కడిచోద్యం. లోకుల సొమ్ముతో మన షోకులేంటి బావా? ఇదే నచ్చలేదు. అర్హత ఉన్నవానికి,లేనివారికీ ఒకేవేదికపై సన్మానాలు. మనకిష్టమైన వారితో ప్రవచనాలు,శ్రోతలు ఎవరు వింటున్నారో,వినడంలేదో గమనించకుండానే ఆ ప్రవచకుని ప్రవచనమే. అంతేకాదు శ్రోతలను అలరింపలేకపోయినా (ఆవ్యక్తిలోని బలహీనతను సొమ్ముచేసుకొనేందుకు అతనితో సంగీత కచేరి ) ఆ వ్యక్తే పాట కచేరి అది.అది విన్నా వినకపోయినా సరే! తొలిరోజు ఓ నిర్మాహకుడు ఏ.సిగదిలో రెస్టు,ఇదేంటని ప్రశ్నించినమరో వ్యక్తి,దీనిపై గొడవతో తొలి అంకుర్పారణ కార్యక్రమం.
ఆఖరిరోజు శంకరాచార్యుని నగరోత్సవానికి పట్టుపని పదిమంది తిరగని వైనం బావా,ఇలా జరగడం బాధగా ఉంది బావా. అంతేకాదు నిర్వాహకునిగా తానేదో పెద్ద ఘనాపాఠీగా ఊకదంపుడు ఉపన్యాసం.ఊడిపోతున్న పంచ,జారిపోతున్న ఉత్తరియం అర్ధనగ్న ప్రదర్శన.... అదీ ఎప్పుడూ భోజన సతర్పణ జరుగుతుంటే..నా సామిరంగా! వీరెక్కడికిపోరు వీరంతా నాకు బంధీలు అనే రీతిలో ఎవరికి తెలియని కొత్త సంగతులు చెబుతున్నట్లు బిల్డప్లు ,వాటి ఫోటోలు,వాడ్సాప్లు దండులా తమ జట్టులకు పంపడమే బాలేదు బావా! అంతేకాదు బావా! రైల్వేస్టేషన్లలో,బస్‌స్టేషన్లలో జోబుదొంగలున్నారు .ఆగ్రత్త! అంటూ ఫోటోల ఫెక్సీ వేస్తారు,అదేవిధంగా శంకరజయంతి ఉభయదాతల ఫోటోలు మంచిదే,వారిఫోటోల క్రింద నిర్వాహకు లంటూ ఫోటోలు పెట్టారు బావా! పోనీ కార్యవర్గసభ్యులందరిదా అంటే అదీకాదు ముగ్గురు ఫోటోలే అన్నిచోట్ల ఇది అవసరమా? ఏమైనా ఏదోఒకటి మన సాంప్రదాయం పోగొట్టకుండా చేస్తున్నారు కదా! శంకరజయంతిని వదిలేయకుండా బావా! నీకళ్ళకు అందరూ పచ్చకామెర్లవాళ్ళకు పచ్చకామెర్లుగా కనుపడుతున్నాయి బావా! అలా కాదు బావా!
అయినా చాదస్తం గానీ, ఇలా చేసేవాళ్ళకు ఇది తప్పు,ఇది ఒప్పు అని చెప్తే వింటారా? అసలు వినరు ఎవరిపాపం వారిది మనం ఏమిచేయగలం బావా! అంతా శంకరాచార్యులే చూసుకోవాలి!!
గమనిక: శంకర జయంతులు జరిపే నిర్వాహకులు చిత్తశుద్ధితో,ఎంతో భక్తివిశ్వాసాలతో జరుపుకోవాలి తప్ప,ఏదో తామెదో గొప్పఘనకార్యం చేస్తున్నట్టుగా చేస్తే ఫలితం ఏమీ ఉండదు. శంకరజయంతి ఉత్సవాలకు నూటికి నూరు శాతం బ్రాహ్మణులు హాజరుకాలేకపోవడం జరగుతుంది. దీనికి గ్రామాల్లో/పట్టణాల్లో శంకరజయంతి నిర్వాహకులు అందర్నీ కలుపుకోలేక పోవడం,వర్గపరంపరలను అవలంభించడం చాలా చోట్ల జరుగుతున్నది. దాన్ని నివారించి నపుడు అది అందరి పండుగ అవుతుంది. అదే నిజమైన అద్వైతానికి మనం భాష్యం చెప్పినట్లవుతుంది. దీన్ని మనం గుర్తించనంత కాలం ఈ శంకర జయంతి ఒక వర్గ సంబరమే తప్ప అందరిదీ కాదు.కానేరదు. పరంధామయ్య తన బావతో జరిపిన సంభాషణ మనలోని మనవారు చేసుకునే సంభాషణే ఇది.మనం ఇది చదివిన తర్వాతైనా మనం ఇలా మన ఊర్లో ఇలా జరకకుండా చూసుకోవడమే! భక్తితో శంకరాచార్యులు జయంతి జరుపుకోవాలన్నదే మన అభిలాష!

**ఉత్సాహం లేకుండా ఇంతవరకు ఎవరూ గొప్ప పనుల్ని సాధించలేదు.**

ధారా వాహికం



# బ్రాహ్మణౌన్నత్యము

రచన:- శ్రీ మేరికపూడి సీతాపతిరావు,గుంటూరు

గతసంచిక తరువాయి. ..

## కుచేలుడు


ఆంధ్రభాగవత రచయిత బమ్మెరపోతన గారికి భాగవతంలో నున్న భక్తుల పాత్రలన్నీ పోతనగారితో పరా కాయ ప్రవేశం చేసినవని చెప్పినది తప్పుగాదుజ కుచేలుని పేరు కులం తప్ప ఆయన ఔరిపేరు భార్యపేరు వంటివి చెప్ప లేదు.

కుచేలుడు అన్నమాటకు చెడ్డ వస్త్రములు ఉన్నవాడు – చినిగిన వస్త్రములు ధరించినవాడని అర్ధం. ఈయన చిన్ననాటి శ్రీకృష్ణునితో కలిసి సాందీప్ అనే గురువుగారి దగ్గర చదివారు.భార్యా పిల్లలు దరిద్రం ఇవి కుచేలుని వివరాలు. ఒకనాడు ఆయన భార్య దరిద్రం భరించలేక బాల్యమిత్రుడు కృష్ణుని దగ్గరకు వెళ్ళమన్నది. కుచేలునితో ఆయన మిత్రుడికి తీసుకనోవుటకు కానుక కావాలంటే ఆమె కాసిన అటుకులు ఆయన చినిగిన పైపంచలో మూటకట్టి ఇక పోయిరమ్మన్నది. ఆయనకు కుశస్థల పురి–ద్వారకకు బయలుదేరి,ద్వారకకు ఎట్టా చేరాలి? కృష్ణుని అంత:పురము ఎట్లా తెలుస్తుంది? లోపలికి పోవడానికి ఎవరైనా అడ్డుపడితే ఇవ్వడానికి ఏమున్నది?అని అనుకుంటూ నడిచి,తనకు తెలియకుండానే శ్రీకృష్ణుని అంత:పురములో ఆయన పడక గదిలోకి చేరెను.కుచేలుని చూచిన శ్రీకృష్ణుడు లేచి వచ్చి కౌగిలించుకొని,తీసుకొని వెళ్ళి,తన శయ్యమీద కూర్చొనబెట్టి, బంగారు చెంబుతో నీళ్ళు తెప్పించి,కాళ్ళు కడిగి,ఆ నీటిని తన తలమీద చల్లుకొని,తన పై పంచతో కుచేలుని కాళ్ళు తుడిచెను. ఇదంతా చూస్తున్న భార్యలు,చెలికత్తెలు ఆశ్చర్య పోయిరి. నాకోసం ఏమి తెచ్చావంటూ– మూట విప్పుకొని అటుకులు గుప్పెడు తిని,రెండవ గుప్పెడు తీసుకోబెతే,రుక్మిణి వారించింది. చిన్ననాటి ముచ్చట్లు చెప్పుకున్నారు. ఆరాత్రి ఉండి, తెల్లవారి తన ఇంటికి బయలుదేరాడు. కుచేలుడు వస్తానన్నాడు.కృష్ణుడు మంచిది,పోయిరమ్మన్నాడు. కృష్ణుడు ఎందుకు వచ్చావనలేదు. కుచేలుడు సహాయం చేయమని అడుగలేదు. ఉత్తరియం భుజాన వేసుకొని బయలుదేరిన కుచేలుడు,దారిన నడుస్తూ, ధనం కావాలని అడుగలేదు.నా మిత్రుడు ఎందుకు వచ్చావని అడుగలేదు.నాకు ధనం ప్రాప్తం లేదేమో,లేకపోతే నా మిత్రుడు ఇవ్వడా? అని ఆలోచించు కుంటూ వచ్చాడు.తన పూరిపాక స్థానంలో భవ్యమైన మహా భవనం, అప్సరసలవంటి వారు వచ్చి ఆయన చెయ్యిమ పట్టు కొని పట్టుకొని పోయారు. తన భార్య సకల ఐశ్వర్యాలతో లక్ష్మీ లాగా వెలిగిపోతున్నది. ద్రుపద,ద్రోణుల సంగతి ఇక్కడ గుర్తుకు తెచ్చుకోవాలి. కృష్ణుడు బ్రాహ్మణులు నాకు దైవంతో సమానమంటారు. నిజంగా కుచేలుని దైవంగానే పూజించారు. ఆయన తప: ఫలమే **ఇదే బ్రాహ్మణ ఔన్నత్యం.**

కుచేలుడి తప:ఫలము నేను బ్రాహ్మణుడని విర్రవీగితే ఉన్నతి కలగదు. బ్రాహ్మణుడిలాగా మనసా,వాచా,కర్మణా ఆచరించితేనే ఔన్నత్యం కలుగుతుంది. ఇది మనం గుర్తించి మెలగాలి.

**బ్రాహ్మణుడిగా జన్మించినందుకు గర్వపడు !**
**బ్రాహ్మణునిగా మనం ఆచరించాల్సిన సంప్రదాయాలను ఆచరించు !**
**ఆదర్శవంతునిగా ప్రవర్తించు ! .**
**ఇదే మన పూర్వీకులు ఇచ్చిన ఆస్థి !!**

## హిజ్రాలచే చంద్రబాబుకు గుడి–భూమిపూజ



నంద్యాల: రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకు కర్నూలుజిల్లా నంద్యాలలో గుడి కట్టేందుకు ఏప్రిల్ 20వతేదీన భూమిపూజ చేశారు. **నంద్యాల శివారులోని చెరువుకట్ట సమీపంలో సమతా హిజ్రాల సంఘం ఆధ్వర్యంలో జరిగింది.** రాష్ట్రంలోని హిజ్రా లకు ఫించన్ సౌకర్యం కల్పిస్తూ చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయానికి ఈగుడి నిర్మాణానికి ప్రణాళిక రూపొందించారు. ఆ సంఘ గౌరవాధ్యక్షులు విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. **చంద్రబాబు వెండి విగ్రహాన్ని జిల్లా తెలుగుదేశంపార్టీ ఉపాధ్యక్షులు అభిరుచి మధు రూ. 5లక్షల విరాళం ప్రకటించారు.** ఈ కార్యక్రమానికి మంత్రి భూమా అఖిలప్రియ,శాసనసభ్యులు భూమా బ్రహ్మానందరెడ్డి. ఆర్.డి.వో రాంసుందర్‌రెడ్డి, పురపాలక కమీషనర్ పుల్లా రెడ్డి,ఎస్.ఎం.డీ ఫిరోజ్,కౌన్సిలర్లు తదితరులు హాజరయ్యారు.

# తెలంగాణ బ్రాహ్మణపరిషత్ 17 పథకాల్లో 14 పథకాలు రద్దు



హైదరాబాద్: పేద బ్రాహ్మణుల సంక్షేమానికి బ్రాహ్మణ పరిషత్తు ప్రవేశ పెట్టిన 17 పథకాల్లో 14 పథకాలను ప్రభుత్వం రద్దు చేసింది. మిగిలిన మూడు పథకాల్లో మార్పులు చేసి కొనసాగించాలని నిర్ణయించింది. రద్దయిన పథకాల్లో ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు చేయూత.ఆరోగ్య భీమా,సామూహిక ఉపనయనాలకు ఆర్థిక సాయం. క్రీడాకారులు, కళాకారులకు ప్రోత్సాహం,అంతిమ సంస్కారాలకు ఆర్థిక సాయం వంటివి ఉన్నాయి. ఇందుకు కారణం.. **నిధులు ఇచ్చి,పూర్తి స్థాయిలో అధికారాలు అప్పగించినా సరిగా ఉపయోగించుకోవడంలో పరిషత్తు విఫలం కావడమే. పేద బ్రాహ్మణుల సంక్షేమానికి పెద్దపీట వేయాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ సదాశయం ఆచరణలో నీరుగారి..పథకాలు అర్హులకు చేరకుండా అయిన వారికి ఉపయెగపడేలా మార్గదర్శ కాలు తయారయ్యాయి. దీంతో వాటిని రద్దు చేయాలన్న నిర్ణయానికి ప్రభుత్వం వచ్చింది.** ఇందుకు సంబంధించి ఇటీవల ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంది.నిజానికి, **అభివృద్ధి,సంక్షేమం అనే రెండు చక్రాలుగా బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు పథకాలను రూపొందించింది. కానీ,అమల్లో వాటిని పేద బ్రాహ్మణలకు చేర్చడంలో విఫలమైంది.తమ వారికే చేయూత అన్నట్లుగా పరిషత్తు తీరు మారింది. పరిషత్తును ప్రసన్నం చేసుకోవడమే ప్రామాణికమైంది. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో పలు కళా సంఘాలు ఉన్నాయి.** ఓ సంఘాలు ఉన్నాయి.ఓ సంఘం పాటలు పాడేందుకు పిల్లలకు తర్ఫీదు ఇచ్చిందని చెప్పి కూడా నిధులు మంజూరు చేసినట్లు సమాచారం. అలాగే ఔత్సాహిక పార్నిశామికవేత్తలకు ప్రోత్సాహం అందించేందుకు రూపొందించిన పథకం కూడా వివాదాస్పదమైంది. బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తులో 18 మంది సభ్యులు ఉన్నారు. వీరంతా కలిసి పథకాల రూపకల్పన విధాన నిర్ణయాలు తీసుకోవడం వంటివి చేయాలి కానీ వీరిలో కొంతమంది ఓ అంతర్గత కమిటీగా ఏర్పాడ్డారని,నిర్ణయాలన్నీ వారే తీసుకుంటున్నారనే ఆరోపణలున్నాయి. ఈ నేపథ్యంలోనే సభ్యుల మధ్య అంతర్గత విభేదాలు నెలకొని, ఉన్నతాధికారులకు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారని. ఈ వ్యవహారం సీఎం కేసీఆర్ వద్దకు కూడా వెళ్లిందని తెలిసింది, పరిషత్తు పథకాలపై ఇటీవల సమీక్ష నిర్వహించిన ముఖ్యమంత్రి.. 14 పథకాలను రద్దు చేయాలని నిర్ణయించారు. విదేశాల్లో ఉన్నతవిద్య అభ్యసించే విద్యార్థులకు వివేకానంద పథకం ద్వారా రూ. 5 లక్షలు,రూ 10 లక్షలు,రూ. 20లక్షలు ఇవ్వాలని పరిషత్తు నిర్ణయించింది. అయితే,ఈ పథకం కింద రూ 20 లక్షలు ఆర్థిక సహాయం అందించాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారు. ప్రస్తుతం సరస్వతీ విద్యా ప్రశస్తి పథకం కింద పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రూ. 7500 చెల్లిస్తున్న పథకాన్ని ప్రభుత్వం రద్దు చేసింది. రాని స్థానంలో రామానుజ పథకం ప్రవేశపెట్టింది. పదో తరగతిలో 90 మార్కులు సాధించిన విద్యార్థులకు రూ. 10 వేలు చెల్లించాలని నిర్ణయించింది.వేద పాఠశాలలు నిర్వహించే వారికి గతంలో రూ,3 లక్షలు చెల్లిస్తుండగా.. ఆ మొత్తాన్ని రూ. 2 లక్షలకు తగ్గాంచింది. త్వరలో ఓసీ కార్పోరేషన్ ఏర్పాటు చేయనుందని తెలిసింది.ఇప్పుడు బ్రాహ్మణులకు అమలు చేసే ఆరోగ్య బీమాను దాని ద్వారా అమలు చేయాలని భావిస్తున్నట్లు తెలిసింది. ఇక, విమర్శలు రావడంతోనే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆర్థిక సాయం పథకాన్ని రద్దు చేసింది. కాగా, పథకాల రద్దు అంశంపై ముఖ్యమంత్రితో చర్చించేందుకు పరిషత్తు అధికారులు సిద్ధమవుతున్నారు.ఒకటి,రెండు రోజుల్లో సీఎం అపాయింట్‌మెంట్ తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. అయనతో పూర్తి స్థాయిలో చర్చించిన తర్వాతే పథకాల రద్దు కొనసాగింపుపై ఒక అంచనాకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది, ఈ అంశాలపై బ్రాహ్మణ సంఘాలతో కూడా చర్చించేందుకు పరిషత్తు అధికారులు సిద్ధమయ్యారు. ●

**బ్రాహ్మణ బిజినెస్ నెట్‌వర్క్ ప్రారంభం:** బ్రాహ్మణుల్లో పారిశ్రామిక వేత్తలు,వ్యాపారులను ప్రోత్సమించాలనే ఉద్దేశ్యంతో బ్రాహ్మణ బిజినెస్ (బి.బి.యస్) ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రభుత్వ సలహాదారు కె.వి.రమణాచారి అభిప్రాయపడ్డారు. హిమయత్‌నగర్ లోని కుబేరా హెూటల్‌లో ఏప్రిల్ 9వతేదీన జరిగిన కార్యక్రమంలో బి.బి.ఎన్‌కు చెందిన అంతర్జాలాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార,పారిశ్రామిక రంగాలలో బ్రాహ్మణులు కాస్త వెనుకపడి ఉన్నారని పేర్కొన్నారు. సాహించకపోతే భవిష్యత్తు ఉండదని విషయాన్ని మరువరాదన్నారు. మాజీమంత్రి సముద్రాల వేణుగోపాలాచారి మాట్లాడుతూ బి.బి.ఎన్.ఏర్పడ్డం అభినందనీయమని అన్నారు. వెంకటేశ్వరశర్మ, సి.వి.రామన్ రాజ్యలక్ష్మి,స్వాతి,చతుర్వేది తదితరులు పాల్గొన్నారు.

**నిరాశ చెందకుండా పరాజయాన్ని భరించడం,ధైర్యానికి సునిశితమైన పరీక్ష.**



# యజ్ఞోపవీతం

## వివాహబంధం



### ప్రతినెలా 8పేజీల అనుబంధం
### మే - 2018

## వధువులు

**1.ములకనాడు-లోహితస**-సుబ్బలక్ష్మి అలియాస్ స్వాతి - 16-10-1993- చెన్నైయ్-స్వాతి-2వ పాదం-155సెం.మీ-బి.కామ్- వర్కింగ్ యాజ్ ప్రాసెస్ ఎగ్జిక్యూటివ్-సం॥కు రూ. 3లక్షలు-**కాంటాక్టు:** గౌరీశంకర్,6సి.ఆర్జున్‌ప్లాట్స్,12వ క్రాస్ స్ట్రీట్,మంగళనగర్,పోరూరు,సెల్: 8807659459/7397494920.

**2.ఆత్రేయస-జి.పవిత్ర-1-7-1996**-చెంగల్‌పేట-పురాగం-5.4"-బి.యస్.సి.,**కాంటాక్టు:** వి.గణేష్,న్యూ స్ట్రీట్,పి.వి.కొలట్టార్,కాంచీపురం,చెగల్పాట్,సెల్:9940373019/9791113707.

**3.ఆరువేలనియోగులు-హరితస-వీణలకంటి జాహ్నవీ దేవి**-25-6-1994-9.27ఏ.యం,-ఒంగోలు-ఉత్తరాషాడ-2వ పాదం-5.3"-బి.యస్.సి.,-వర్కింగ్-రూ.20వేలు (నెలకు),**కాంటాక్టు:** దుర్గాప్రసాద్,జనప్రియా అపార్టుమెంట్,12/245,చర్చికాలని దగ్గర,రామంతపూర్,హైదరాబాద్,సెల్:9949125581.

**4.వైదికి-వెలనాడు-లంకారత్నమాల-కాశ్యపస**-7-1-1968-6.25ఏ.యం-పాలకొల్లు-ఉత్తరాభాద్రా-4వ పాదం-5.1"-బి.ఏ.,- **కా.వి:** తగిన చదువు,తగిన ఉద్యోగం-ఎత్తు.5.5"లేదా 5.6",కాంటాక్టు: జి.జయకుమారి ఇం.నెం. 37-18-1/1/1ఏ,శ్రీకాలని,నెరెట్‌మెట్ ఎక్స్ రోడ్,సికింద్రాబాద్,సెల్:86864338669/8374401446.

**5.వైదిక-తెలగాణ్యులు-బమిడిమర్రి రవళి-భారద్వాజస**-8-4-1994-విశాఖపట్నం-6.12పి.యం-పూర్వాభాద్ర-3వ పాదం-5.3"-బి.యస్.సి.,స్టాటిస్టిక్స్-నేషనల్ ఇన్సూరెన్సు కంపెనీ(ప్రభుత్వ)-హైదరాబాద్-వార్షికంగా 3.5లక్షలు-**కా.వి:** డిగ్రి/పి.జి,5.6"వుండాలి,2-4సం॥ వయసు తేడా,హైదరాబాద్/ గోదావరిఇ జిల్లాయై ఉండాలి.**కాంటాక్టు:** బి.యస్.యన్.శర్మ,ఇంనె.1-5-390/1,ప్లాట్ నెం.403,రవితేజా రెసిడెన్సీ,సూర్యనగర్,ఓల్డు ఆల్వాల్,హైదరాబాద్-10, సెల్:8985417848,6492753855.

**6.ఆరువేలనియోగి-భారద్వాజస-గంగవరం శిల్ప**-24-1-1993-నంద్యాల-ధనిష్ట-4వ పాదం-5.0"-బి.యస్.సి., కంప్యూటర్స్-జూనియర్ అసిస్టెంట్,రెవిన్యూశాఖ(కడప)-**కా.వి:** గ్రాడ్యుయేట్,ప్రభుత్వ ఉద్యోగికి ప్రాధాన్యత,5.4", 2-3సం॥ల వయసుతేడా,**కాంటాక్టు:** లేట్ జి.సుబ్రహ్మణ్యేశ్వరరావు,కేరాఫ్ బి.యల్.యన్.ప్రకాష్,ఏ-307,మే ఫ్లవర్‌పార్క్, మాలాపూర్-హైదరాబాద్-76,సెల్: 9704184572/9291467225.

**7.ఆరువేలనియోగులు-బోడపాటి యోగ్నిక-శ్రీవత్సస**-5-6-1993-4.23పి.యం-విజయవాడ-మూలా-1వ పాదం-5.6"-బి.యస్.సి.కంప్యూటర్స్-సాఫ్టువేర్ ఇంజనీర్.టి.సి.యస్,-హైదరాబాద్,జీతం నెలకు రూ.25వేలు-**కా.వి:** గ్రాడ్యుకేట్,అబౌవ్ బి.టెక్ మంచి ఉద్యోగం,5.8"-1-5సం॥ వయసు తేడా,**కాంటాక్టు:** కేరాఫ్ బాలచంద్రశేఖర్,ప్లాట్ నెం.39,2వ ఫ్లోర్,ఆదిత్యానగర్,ప్రగతినగర్ రోడ్,జెజయన్.టి.యు,కుక్కట్‌పల్లి,హైదరాబాద్,సెల్:9985128547. 9966388622.

# యజ్ఞోపవీతం వివాహ బంధం

శివాలయం వీధి,మార్కాపురం,ప్రకాశంజిల్లా,సెల్:9966250595.

## వధువులు

**8.ఆరువేలనియోగులు-ప్రధమశాఖ-చదలవాడ స్నేహలక్ష్మి**-2-8-1996-10.40ఏ.యం-వినుకొండ- పూర్వా భాద్రా-1వ పాదం- 10వ తరగతి,**కా.వి:** తగిన సంబంధం,తగిన ఉద్యోగం-5.4"నుండి 5.6",వయసు 2-4సం॥ల తేడా, **కాంటాక్ట్:** సి.హెచ్.రవీంద్రనాథ్,ఇం.నెం.30-212/2,సాపీనగర్,ఓల్డుసాఫీగూడ,మల్కాజ్‌గిరి-సికింద్రాబాద్-56, సెల్:955092254,

**9.ప్రధమశాఖ నియోగులు-డైవర్సీ-కాశ్యపస-దగ్గుపాటి సూర్యదీప్తి**-8-4-1986-9.00పి.యం-గంటూరుజిల్లా-రేవతి-1వ పాదం-5.2"-బి.ఏ.,-జాబ్‌కు ప్రయత్నం-**కా.వి:** డైవర్సీ,**కాంటాక్ట్:** ప్రకాష్‌బాబు(లేట్),ప్రియానివాస్ బ్లాక్-3,ప్లాట్ నెం.102,మోహన్‌నగర్-హైదరాబాద్,సెల్: 9581260635.

**10.వైదిక-వెలనాడు-కౌండిన్యస-కొందూరి.వి.అనుపమ-డైవర్సీ**-30-11-1986-7.55ఏ.యం-విజయవాడ-విశాఖ-4వ పాదం-4.5"-ఇంటర్-**కా.వి:** ద్వితీయ వివాహం,పిల్లలు ఉండకూడదు,**కాంటాక్ట్:** గణేశ్ బస్తీ,కొత్తగూడెం,సెల్:915 4525461.

**11.గోల్కొండ వెలనాడు-శ్రీవత్సస-పరాంకుశం సి.యం.స్వాతి-డైవర్సీ**)-5సం॥7ల వయసు పిల్లవాడు కలడు-19-2- 1987-8.20పి.యం-జైపూర్-స్వాతి- 5.2" -బి.కామ్.,యం.బి.ఏ.,-**కా.వి:** డైవర్సీ,లేదా భార్య చనిపోయిన వ్యక్తి అయినా, **కాంటాక్ట్:** పి.వి.రంగం,భాస్కర్ అపార్టుమెంట్,సీతమ్మధార,విశాఖపట్టణం,సెల్: 9704286585,87121 39302.

**12.వైదికి-వెలనాడు-హరితస-వడ్లాలి లలిత**-28-4-1987-6.15ఏ.యం-హైదరాబాద్-అశ్విని-4వ పాదం-5.0" బి.కామ్.,-**కా.వి:** బి.ఇ/బి.టెక్,లేదా ప్రభుత్వ ఉద్యోగం/ప్రైవేట్ ఉద్యోగం,**కాంటాక్ట్:** వి.సుబ్రహ్మణ్యం,1-1-380/ 11/3,అశోక్ నగర్,హైదరాబాద్-20,సెల్:9912842518.

**13.ఆరువేలనియోగులు-కౌండిన్యస-అజరాపు శృతికీర్తి**-21-8-1987-11.45ఏ.యం-నెల్లూరు-ఉత్తర-2వ పాదం-5.5" -బి.కామ్.,-**కా.వి:** తగిన సంబంధం,**కాంటాక్ట్:** రామలింగేశ్వరరావు,ప్లాట్ నెం.11,ప్లాట్ నెం.407,ఉదాకాంప్లెక్స్, సరూర్‌నగర్,హైదరాబాద్,సెల్:9963693479.

**14.ఆరువేల నియోగులు-కౌశికస-అత్తలూరి మణిలక్ష్మీప్రసన్న**-1993-పిడుగురాళ్ళపల్లి-మఖా-ఎరుపు-5.4"-10వ తరగతి-**కా.వి:** స్మార్తం,ఉద్యోగం.**కాంటాక్ట్:** అత్తలూరి హయగ్రీవరావుశర్మ,ఇంనెం.16-434,కరణంగారి వీధి,పిడుగు రాళ్లపల్లె,సెల్: 9494374504.

**15.ఆరువేలనియోగులు-భారద్వాజ-కాశిరాజు ఝాన్సిలక్ష్మీ తేజశ్వి**-27-9-1996-4.20పి.యం-ఉత్తరాభాద్రా-5.2" బి.కామ్.,-**కా.వి:** ప్రభుత్వ ఉద్యోగం/బ్యాంకు,నెలకు 40వే జీతం ఉండాలి,**కాంటాక్ట్:** కె.నారాయణరావు.సిమెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగి,ఇం.నె.13-36-3,బ్రాహ్మణ బజార్,జగ్గయ్యపేట,కృష్ణాజిల్లా,సెల్:9963250115.

**16.వైదికి-వెలనాడు-కౌండిణ్యస-కాజా సాయివెంకట శర్మిలాదేవి**-(కవల పిల్లలు-రెండవ అమ్మాయి)-20-8-1995, 8.54ఏ.యం.-మృగశిర-1వ పాదం,ఏలూరు-ఫెయిర్-5.4"-బి.కామ్.,జూనియర్ అకౌంటెంట్-శ్రీదత్త లాజిస్టిక్స్, హైదరా బాద్-నెలకు.రూ.10వేలు,**కా.వి:** ప్రభుత్వ/ప్రైవేట్ ఉద్యోగం,**కాంటాక్ట్:** కె.భాస్కరశివకుమార్,1-8-148,రోడ్ నెం.4,గణేష్‌పురి కాలని,చైతన్య పురి,హైదరాబాద్,సెల్: 8143694461.9640354178.

మిగతా ప్రక్క పేజీలో . . .

# వధువులు

**9.వైదికి-వెలనాడు-కాజా సాయి వెంకట ఊర్మిళాదేవి**-(కవల పిల్లలు-మొదటి అమ్మాయి) 20-8-1995- 8.52 ఏ.యం.మృగశిర-1వ పాదం-ఏలూరు-5.4",బి.కామ్.,-శ్రీదత్తాలాజిస్టిక్స్ ,హైదరాబాద్,నెలకు రూ. 10వేలు,**కా.వి:** ప్రభుత్వ/ప్రైవేట్,**కాంటాక్ట్:** కె.భాస్కరశివకుమార్,1-8-148,రోడ్ నెం.4,గణేష్‌పురి కాలని,చైతన్య పురి,హైదరాబాద్, సెల్: 8143694461.9640354178.

**10.గోల్కొండ వ్యాపారస్తులు-అగస్త్యస-పమిటన సాయిప్రియాంక**-2-9-1998-8.18పి.యం-జె.ఆర్‌జగూడెం -వెస్ట్‌గోదావరి జిల్లా-పూర్వాషాఢ-4వ పాదం-5.2"-బి.యస్.సి.కంప్యూటర్-**కా.వి:** ఉద్యోగస్తుడు,**కాంటాక్ట్:** సత్య వెంకట రామారావు,బయ్యనగూడెం,సెల్:9912638899/9951319531.

**11.ఆరువేలనియోగులు-హరితస-దొండేటి వి.సాయిదీప్తి**-28-11-1998-2.40పి.యం.-కనిగిరి-పూర్వాభాద్ర-3వ పాదం,50"-బి.యస్.సి.,-**కా.వి:** తగిన సంబంధం-**కాంటాక్ట్:** మల్లికార్జున కుమార్,కేరాఫ్ ఏ.వి.కృష్ణారావు,వి.ఆర్.ఓ. రిటైర్డ్,ప్రభుత్వ కళాశాల,పామూరు,ప్రకాశంజిల్లా,సెల్:9948658673/9676786828.

**12.వైదికి-తెలగాణ్యులు-భారద్వాజస-గండికోట అంజనీభావన**-17-5-1999-1.45మధ్యా,ఖమ్మం-రోహిణి-3వ పాదం-5.1"-బి.యస్.సి(3వ సం॥),**కా.వి:** తగిన సంబంధం,**కాంటాక్ట్:** వెంకటరమణ,ప్రశాంతినగర్,ఖమ్మం,సెల్: 9866402097.

**13.వైదిక-వెలనాడు-వాదులస-పాలునికీర్తి**-26-7-1999-4.02పి.యం.-విశాఖపట్టణం-పూర్వాషాఢ-5.3"-ఇంటర్-రెండవ సంవత్సరం-**కా.వి:** ఏదైనా డిగ్రి,స్వంత ఇల్లు,పౌరోహిత్యమైనా ఫర్వాలేదు-**కాంటాక్ట్:** ప్రకాశశాస్త్రి,విశాఖపట్టణం సెల్:9550357389.

**14.వైదికి-వెలనాడు-గౌతమస-వల్లభజోశ్యుల వైష్ణవి**-3-12-1997-8.05ఏ.యం,మచిలీపట్నం-పూర్వాషాఢ-5.5" బి.ఏ.,బి.ఇ.డి.,-హెచ్.ఆర్, మేనేజరు-ఆంధ్రాహాస్పటల్,మచిలీపట్నం-**కా.వి:** మంచి శాశ్వతమైన ఉద్యోగం,**కాంటాక్ట్:** వి.వి.రత్నం,మచిలీపట్నం,సెల్:9440728468.

**15.వైదికి-తెలగాణ్యులు-హరితస-ఖైరభట్ల స్వాతి గాయత్రి**-25-12-1997-12.55పి.యం-కోదండ-ఆర్.ఆర్.జిల్లా -స్వాతి-3వపాదం,5.4"-డిగ్రి,**కా.వి:** ప్రభుత్వ ఉద్యోగం,**కాంటాక్ట్:** రఘురామరావు,మౌలాలి,హైదరాబాద్,సెల్:9848 239345.

**16.ప్రథమశాఖ నియోగులు-కౌండిన్యస-కొలవేణుసాయి తేజస్విని**-13-31998-6.30పి.యం-హనుమాన్‌జంక్షన్-విజయవాడ-స్వాతి-2వ పాదం-5.3"-బి.యస్.సి.కంప్యూటర్స్-బి.డి.పి.యస్.హైదరాబాద్-నెలకు రూ. 25వేలు-**కా.వి:** ఏదైనా డిగ్రీ/పి.జి,**కాంటాక్ట్:** కె.వి.కృష్ణశర్మ,వివేకానంద నగర్,రంగారెడ్డిజిల్లా,సెల్:040-24054519,9603865814.

**17.ప్రథమశాఖ నియోగులు-భారద్వాజస-కోమనమంచి శ్రీదుర్గ**-23-3-1998-10.10ఏ.యం-అనకాపల్లి-ఉత్తరాషాఢ-3వ పాదం-5.0"-బి.యస్.సి.ఫైనల్ ఇయర్-**కా.వి:** తగిన సంబంధం-**కాంటాక్ట్:** వి.రామకృష్ణ,చింతన పూల అగ్రహారం-అనకాపల్లి-సెల్:96186543239.

**18.వైదికి-వెలనాడు శ్రీవత్సస-కూచిభట్ల శర్వాణి**-10-6-1998-మచిలీపట్నం-మధ్యా॥ 1గం॥-అశ్వని-2వ పాదం-5.2-బి.యస్.సి.,- **కా.వి:** బి.టెక్,**కాంటాక్ట్:** సుధాకర్,25-7-27,నాగంవారి వీధి,గాంధీనగర్,విజయవాడ-3, సెల్:9490770197/9985553869.

**19.ఆరువేలనియోగులు-కౌండిన్యస-దిగవాలినాగసత్యసాయిలలిత**-2-8-1998-11ఏ.యం-హైదరాబాద్-అనూరాధ-2వ పాం,బి.కామ్.,మొదటి సం॥-వాసన్ ఐ.కేర్,నెలకు రూ. 10వేలు,**కా.వి:** ప్రభుత్వ ఉద్యోగం,**కాంటాక్ట్:** డి.రవికృష్ణ,42-545/1,జగత్‌గిరిగుట్ట,హైదరాబాద్,సెల్:8519974384/9177625204.

# వధువుల సమాచారం

**1.ద్రవిడ-భారద్వాజస-**వేదుల శ్రీవెంకట సూర్యమాధురి-20-3-1984- 10.10పి.యం-స్వాతి-4వ పాదం-5.3”-బి.కామ్,చార్టర్అకౌంటెంట్-వార్షికంగా రూ.5లక్షలు-***కా.వి:*** యం.టెక్/యం.యస్/యం.సి.ఏ, ***కాంటాక్టు: కాంటాక్ట్:*** వి.రమణమూర్తి,విష్ణుటవర్స్ .కుమార్ల స్ట్రీట్,తణుకు,వెస్ట్ గోదావరి,సెల్:7075490553/088191228438

**2.వైదికి-వెలనాడు-**కౌండిన్యస-గోర్తి దుర్గాభవాని-(డైవర్సీ-21-3-1984-11.05 ఏ.యం-రాజమండ్రి- విశాఖ-3వ పాదం-5.3”-బి.యస్.సి., పనిచేయుటలేదు- ***కా.వి:*** తగిన సంబంధం.***కాంటాక్టు:*** సెల్:9848398723.

**3.వైదిక-వెలనాడు-గౌతమస- నూతి మాధవి-11-4-1984-7.25**పి.యం-**(ద్వితీయ వివాహం)** -ఆశ్లేష-4వ పాదం-5.5”-బి.యస్.సి.,యం.సి.ఏ., ***కా.వి: సాఫ్టువేర్/ప్రభుత్వ ఉద్యోగి.కాంటాక్టు:*** యం.న్.కె.టి.శర్మ,యస్.ఆర్ నెం.117/ఏ, కాచీగూడా,సీతారామనగర్-56,సెల్: 8333043275/9154391248.

**4.వైదికి-వెలనాడు-కౌండిన్యస-**గొల్లపూడి అనుపమ-12-4-1984-ఉద|| 6.15ని||లకు-హైదరాబాద్-,మఖ-3వ పాదం-5.4”-యం.యస్.సి,సైన్స్ ఎడిటర్ మార్చ్మిలాన్ పబ్లిషింగ్ హౌస్,. ***-కా,వి:*** ఏదైనా పి.జి/పి.హెచ్.డి,యం.టెక్ యైనా ఫర్వాలేదు-***కాంటాక్టు:*** జి.రవీంద్రనాథ్,410,భాగ్యశ్రీ అపార్ట్ మెంట్,నాగార్జున నగర్,తార్నాకా, సికింద్రాబాద్,సెల్: 9494671728.

**5.ప్రథమశాఖ నియోగులు-కౌండిన్యస-**గోపరాజు సత్యశ్రీ-23-4-1984-9.50పి.యం,-హైదరాబాద్-శ్రవణా-3వపాదం-5.2”-బి.ఇ.,-మెడ్ కంపెనీలో ఉద్యోగం-18కె.పి.యం.***-కా.వి:*** మంచి చదువున్న అబ్బాయి,***కాంటాక్టు:*** యస్.ప్రసాద్,బీరప్పనగర్,క్విటివెల్లాపూర్,చింతల్,ఆర్.ఆర్.జిల్లా,సెల్:8801820782/9700327986.

**6.ఆరువేలనియోగులు-భారద్వాజస-**చోటవరపు సౌమ్య-20-6-1984-6.45ఏ.యం-బంటుమిల్లి,హైదరాబాద్-పూర్వాభాద్ర-1వ పాదం-5.4”-యం.టెక్,యం.బి.ఏ.,-విష్ణు కెమికల్ లిమిటెడ్-నెలకు రూ.20వేలు-కా.వి: మంచి ఉద్యోగి, ***కాంటాక్టు:*** లేటు పి.సత్యనారాయణ,యల్.ఐ.జి-80/11,3వ ఫేస్,కె.పి.హెచ్.బి.,హైదరాబాద్,సెల్: 99497 92728.

**7.వైదికి-వెలనాడు-గుంటూరు స్వప్న-**29-6-1984-1.15పి.యం-నెల్లూరు-ఆరుద్ర-3వపాదం-5.6”-బి.టెక్-ప్రస్తుతం యు.యస్.ఏలో ఉంది***-కా.వి:*** తగిన సంబంధ:,***కాంటాక్టు:*** సత్యనారాయణమూర్తి,మీనాక్షీస్ట్రీట్,పిరంబూర్, చెన్నైయ్,సెల్:9791111321.

**8.వైదికి-తెలగాణ్యులు-శ్రీవత్సస-వంగలదీప్తి-(వితంతువు)2**4-7-1984-8.19పి.యం-కాకినాడ-రోహిణి-3వ పాదం- 5.4”-బి.టెక్,సాఫ్టువేర్ఇంజనీర్,టి.సి.యస్(బెంగుళూరు)-5లక్షలువార్షికంగా **-** ***కా.వి:*** సాఫ్టువేర్ ఇంజనీర్,1-2 వయసు తేడా,5.6”పైన ఉండాలి,***కాంటాక్టు:*** డబ్ల్యు.సుబ్రహ్మణ్యం,వైట్ఫీల్డ్,బెంగళూరు,సెల్:9490366359.

**9.శ్రీవైష్ణవ-భారద్వాజస-ప్రతాపురం మౌనిక-**30-6-1997-15.30ఏ.యం-హైదరాబాద్-అశ్వని-5.3”-బి.యస్.సి ఉద్యోగం-వార్షికంగా రూ.లక్ష-***కా.వి:*** మంచి విద్యావంతుడు,ప్రభుత్వ ఉద్యోగి***-కాంటాక్టు:*** శ్రీశ్రీనివాసాచార్యులు,మారుతీ నగర్,విజయపురి కాలని,వనస్థలిపురం,హైదరాబాద్,సెల్:9949502937.9949917303.

**10.ఆరువేల నియోగులు-కౌశికస-శ్రీపురపు అమృతవల్లి-**10-8-1997-6.20ఏ.యం-మచిలీపట్నం-స్వాతి-1వ పాదం,5.5”-డిగ్రి,2వ సం||చదువుతున్నది***-కా.వి:*** మంచి ఉద్యోగం,స్వంత ఇల్లు,***కాంటాక్టు:*** రామచంద్రమూర్తి,యస్.యన్.పురం, విశాఖపట్టణం,సెల్ 8121289860.

**గతంతో సంబంధాన్ని తెంచివేస్తే భవిష్యత్తు అవసరంలేదు.**

వివాహబంధం మే-2018

# యజ్ఞోపవీతం వివాహ బంధం

శివాలయం వీధి,మార్కాపురం,ప్రకాశంజిల్లా, సెల్: 9966250595.

## వరులు

**1.వైదికి-తెలగాణ్యులు-హరితస-**శ్రిష్ఠి శీతారామరవికృష్ణ -5-9-1989-ఉద॥ 2.20 ని॥లకు-స్వాతి-1వ పాదం-బి.టెక్-ఆంధ్రాబ్యాంకు మేనేజరు-నెలకు రూ.50వేలు-**కా.వి:** బి.టెక్/బి.యస్.సి., /యం.బి.ఏ/ఏదైనా ప్రభుత్వ ఉద్యోగం/ బ్యాంకు ఉద్యోగి - **కాంటాక్ట్:** శ్రిష్ఠి వెంకట సుబ్రహ్మణ్యశర్మ,త్రిపురాంతకం-పోస్టు,ప్రకాశంజిల్లా, సెల్: 9959578581/8333015096.. .(6-2)

**4.వైదికి-తెలగాణ్యులు-**వెంగల వెంకట సాయి కృష్ణ సందీప్-10-11-1990-శ్రీవత్సస-ఆశ్లేష-4వ పాదం-బి.టెక్- 5.8"-సాఫ్టువేర్ ఇంజనీర్-ఒరికల్ ప్రైవేట్ కంపెనీ-నెలకు రూ.70వేలు-**కా.వి:** సంప్రదాయం,బి.టెక్ చదివి ప్రొఫెసర్ ఉద్యోగం లేదా ఉద్యోగి. **కాంటాక్ట్:** వి.శ్రీనివాస మూర్తి,ఇం.నె.1జ508,జానకిరామ్ పేట,గూడూరు-524101సెల్: 7989506898, 94733 54453.(6-4)

**5.ఆరువేల నియోగి-భారద్వాజస- (ద్వితీయ వివాహం,ఒక మగపిల్లవాడు కలడు)** -తాడువాయి శివశంకర్ -5-11- 1975-అనూరాధ-2వ పాదం-యం.ఏ.,బి.ఇ.డి.,- 5.6"-ఎయిడెడ్ స్కూలులో టీచర్-గుంటూరు-నెలకు రూ.45 వేలు-**కా.వి: లీగల్గా డైవర్సీ తీసుకుని,పిల్లలు లేనివారు లేదా పిల్లలు లేని వితంతువు.కాంటాక్ట్:** శివప్రసాదరావు,రిటైర్డ్ టీచర్, ఇం.నె.1-408, పోలేరమ్మగుడి దగ్గర,పాతూరు,మాచర్ల,గుంటూరుజిల్లా,సెల్:9959585105/996328 9156.(6-3)

**6.ఆరువేలనియోగి-కణ్వస-**భాస్కర్ చిలకపాటి-26-3-1989-ఉద॥ 6.30ని॥లకు-ఒంగోలు,విశాఖ-3వ పాదం-యం.ఏ.,(సోషయాలజి)-5.6"-తెలుపు-మైనంపాడులో వి.ఆర్.ఏ-నెలకు.రూ.15వేలు-**కా.వి:** సాంప్రదాయ కుటుంబీకం- **కాంటాక్ట్:** చలప్పాలెం-గ్రామం,మైనంపాడు-పోస్టు,సంతనూతలపాడు మండలం,ప్రకాశంజిల్లా,సెల్: 7893033787 (రామకృష్ణ).(6-2)

**7.ప్రథమశాఖ నియోగులు-శ్రీవత్సస-**రాయభారం శ్రీరామశేషారావు,25-1-1986-పునర్వసు-4వ పాదం- యం.కామ్.,-5.4"-చామనఛాయ-అకౌంటెంట్ -జీతం నెలకు రూ.35వేలు-**కా.వి:** మంచి కుటుంబం,**కాంటాక్ట్:** ఆర్.శ్రీరామశేషారావు, ఇం.నె.8-3-66,మొదటి అంతస్తు,చపల్భాయ్ రెండవ వీధి,సికింద్రాబాద్-500003, సెల్:99480 62894.(1)

**8.వైదికి-తెలగాణ్యులు-హరితస-ఆలస్యవివాహం-**కందర్ప శ్రీధర్-8-11-1975-ఉద॥ 8.15-పూర్వాభద్ర-2వ పాదం-బి.యల్.,5.3"-చామనచాయ-స్వయం ఉపాది-నెలకు రూ.10వేలు,**కా.వి:** 10వ/ఇంటర్/డిగ్రీ,వయసు తేడా 10సం॥లు ఉనానంన ఫర్వాలేదు,**కాంటాక్ట్:** కె.సూర్యభాస్కర్,ఇం.నెం.17-31-8,టీచర్స్ కాలని,లలితానగర్,రాజమండ్రి-533105,సెల్:7382287199.(6-1)

## వధువులు

**1.ఆరువేలనియోగి-విశ్వామిత్రస-**వాశిరాజు సంతోషీ మనస్విని - 25-11-1994- ఆశ్లేష-బి.టెక్-5.6"-తెలుపు-సాఫ్టువేర్-**కా.వి:** మంచి కుటుంబం,25-28వయసు మధ్య,బి.టెక్,సాఫ్టువేర్ ఉద్యోగి-**కాంటాక్ట్:** సెల్:09790980748. మి-8,ఇం.నెం.94,2వ మెయిన్ రోడ్,నంగమల్లు,చెన్నైయ్-61.(6-5).

**2.వైదిఇకి-వెలనాడు-గౌతమస-కాపూరి లావణ్య పావని-**23-8-1997-10.05పి.యం.-విజయవాడ-కృష్ణాజిల్లా-భరణి-5.2" బ.కామ్.,కంప్యూ(ఫైనల్ ఇయర్),**కా.వి:** ప్రభుత్వ ఉద్యోగం,**కాంటక్ట్:** కృష్ణమూర్తి,సెల్: 9652799315.

**3.వారువేలనియోగులు-భారద్వాజ-కోమమూరి వి.శివసాయి** వైష్ణవి-20-10-1997-2.20ఏ.యం.నిడదవోలు-మృగశిర-2వ పాదం,5.6"-బి.యస్.సి.,(ఫైనల్ ఇయర్) **కా.వి:** సాఫ్టువేర్/ ప్రభుత్వ ఉద్యోగం,**కాంటాక్ట్:** లేట్ నాగేశ్వరరావు,కేరాఫ్ కె.రాధాకృష్ణ, 3బి-2-12,దొంగలమండపం రోడ్,ఏలూరు,సెల్:9247109806./9949102100.

మిగతా ప్రక్క పేజీలో . . .

# ఉచిత వివాహ సమాచార కేంద్రం

శ్రీ ఏ.సుదర్శనరావు, బి-13,యఫ్-2,కేంద్రీయ విహార్, మియాపూర్,
హైదరాబాద్-500049, సెల్:9963203924,040-23046192.

## వధువులు వధువులు

**1.ఆరువేల నియోగి-శ్రీవత్సస-**ముల్పూరి కల్యాణ సుజన- 9-8-1987-సాయ॥4.40ని॥లకు-శ్రవణం-4పా 5.4"- హైదరాబాద్- బి.టెక్ యం.యస్.,యు.యస్.ఏ-బిజినెస్ యలాలసిస్ట్.,**అమెరికా-కా.వి:-** అమ్మాయి చదువుకు సమాన మైన చదువు,ఉద్యోగం అమెరికాలో ఉన్న వారికి ప్రాధాన్యం- ,**కాంటాక్టు:** తండ్రి - యల్.సుబ్రహ్మణ్యం, హైదరాబాద్- సెల్:9908508998.

**2.వైదికి-వెలనాడు-కౌండిన్యస-**వారణాసి అలేఖ్య-23-12-93- రాత్రి.28-హైదరాబాద్-బి.టెక్-హెచ్.సి.ల్,హైదరాబాద్- **కాంటాక్టు:** తండ్రి: విఠల్‌సత్యనారాయణ,హైదరాబాద్,సెల్: 9391145825.

**3.ఆరువేలనియోగులు-హరితస-**బి.స్వాతిరత్న-23-8-1993-ఉద॥ 11.03-తెనాలి-బి.టెక్.,ఇసిఇ,**కాంటాక్టు:** తండ్రి బి.వి. గిరి కుమార్, గుంటూరు-6,సెల్:7842548951.

**4.ఆరువేలనియోగులు-హరితస-**అన్నలూరి నీలిమ-6-8-1995-అనూరాధ-5.2"-చామనఛాయ-బి.టెక్.,-ఇ.ఇ.ఇ.- ఐ.బి.యం. బెంగుళూరు- **కా.వి:**సాఫ్టువేర్,గవర్నమెంటు/బ్యాంకు బి.టెక్‌పై చదువు,**కాంటాక్టు:** దశరధరామమూర్తి,జెగ్గిపల్లి రాపూరం, సెల్:97053 28182.

**5.కీర్తి-వార్దులస-ద్వితీయ వివాహం-**సాఫ్టువేర్-5.4"-26-2-1987- నెలకు రూ. 50వేలు- తెలుపు- **కా.వి:-** వెల్‌సెటిల్డ్,మొదటి/ద్వితీయ వివాహం చేసుకొనేవారైనా-**కాంటాక్టు:** 9397925375.

**6.పల్లేర్ల ఋచిక శరణ్య-శ్రీవత్సస-ఉత్తరాభాద్రా-**7-6-1991-5.9"-తెలుపు-యం.బి.బి.యస్-యన్.ఆర్.ఐ.గుంటూరు,**కా.వి:** పి.వి.రాజగోపాల్,యస్.బి.ఐలోఉద్యోగం,తల్లి: ఉషారాణి,కెనరాబ్యాంకులో ఉద్యోగం,**కాంటాక్టు:** 9949663613/9440822502.

**7.వారణాశి అలేఖ్య-కౌండిన్యస-అశ్వని-**23-12-1993-మధ్యా॥ 1.28-హైదరాబాద్-5.6" -తెలుపు,బి.టెక్-హెచ్.సి. యల్, హైదరాబాద్,**కా.వి:** **కాంటాక్టు:** 9391145825.

**8.ఆరువేలనియోగులు-హరితస-బి.స్వాతిరత్న-**23-8-1993-ఉద॥ 11.03-తెనాలి- 5.3"- విశాఖ-1వ పాదం,బి.టెక్(ఇ.ఇ.ఇ),**కాంటాక్టు:** బి.వి.గిరికుమార్,కృష్ణనగర్,2వ వీధి,గుంటూరు-6,సెల్:7842548951.

## వరులు వరులు

**1.వైదీకి- ములకనాడు - కౌండిన్యస -** సాధు రాఘవేంద్ర- 8-6-1983- రేవతి-4పా॥-5.6"-యం.బి.ఏ.,-హెచ్.ఆర్- మౌరిటెక్- వార్షి కంగా రూ. 8లక్షల **కా.వి:-**శాఖాబేధం లేదు. అందం,డిగ్రిపైన **కాంటాక్టు:**తండ్రి సుబ్రహ్మణ్యం,హైదరా బాద్,సెల్: 9247284632.

**2.ఆరువేల నియోగి-కాశ్యప-**సీతంరాజు వేణుగోపాల్ -10- 4-1980-ఉద॥.10.05ని॥- విజయవాడ- 5.6"- మృగశిర-3,పా॥ - యం.కామ్.,యకనెట్స్ మేనేజరు,వార్షికంగా రూ. 6లక్షలు-**కా.వి :-**శాఖాబేధం లేదు,డిగ్రి,అందంగల అమ్మాయి , **కాంటాక్టు:**తండ్రి: యస్.ఆర్.యస్. ప్రసాద్, సికింద్రా బాద్,సెల్:9968306932/040-48518751.

**3.ఆరువేల నియోగి-కాశ్యపస-**సీతంరాజు జయమణి కుమార్-29-12-1998-ఉద॥.10.40-విజయవాడ-యమ్.బి.ఏ.,బి.కామ్.,రెసిడెంట్ మేనేజరు తర్ఫో ఇంజనీరింగ్ సర్వీసువార్షికంగా రూ. 24లక్షలు **కా.వి:-**తెలుపలేదు-**కాంటాక్టు:** యస్.ఆర్. యస్.ప్రసాదు,సికింద్రాబాద్, సెల్:996830 6932/040-48518751.

**4.ఆరువేలనియోగులు-కాశ్యపస-** సీతంరాజు సుధాకర్- 14-10-1986-ఉద॥ 6.58ని॥లకు,శతభిషం-2పా॥ -5.4"-బి.టెక్., -పి.జి- సీనియర్ ఇంజనీరు వార్షికంగా రూ. 8లక్షలు, **కా.వి:-** డిగ్రి,శాఖాభేదం లేదు.అమ్మాయి అందంగా ఉండాలి. **కాంటాక్టు:** తండ్రి- యస్. ఆర్.యస్.ప్రసాదు,సికింద్రా బాద్,సెల్:9908306932/040-4818751.

**5.ఆరువేల నియోగి-భరద్వాజస-**అనంతరాజ్ జయ వర్ధన్-18-8-1986-ఉద॥ 8.25-జగదేవి (పామూరు వద్ద)-ఉత్తరాషాఢ- 5.11"- యం.సి.ఏ,న్యూస్ రీడర్, యల్.ఐ.సి. ఏజెంట్,నెల్లూరు- **కా.వి:-** గృహిణి, శాఖాభేదం లేదు,డిగ్రి,- **కాంటాక్టు:** తండ్రి-మాలకొండేశ్వరరావు, నెల్లూరు, సెల్:9491452599.

**6.వైదీకి-వెలనాడు-కాశ్యపస-** వారణాశి రాహుల్ కృష్ణ- 20-8-1992-రాత్రి.9.50ని॥-5.10"-కృత్తిక-1పా॥- యమ్.ఫార్మశి- అరవిందో రీసెర్చి అసోసియేట్,హైదరాబాద్, నెలకు.రూ. 25వేలు-**కా.వి:-**ఫార్మశి/డిగ్రి,శాఖా బేధం లేదు **కాంటాక్టు:** వి.యస్.బాలాజి, ఒంగోలు, సెల్:9441269175/08592-256895.

మిగతా ప్రక్క పేజీలో . . .

# ఉచిత వివాహ సమాచార కేంద్రం

శ్రీ ఏ.సుదర్శనరావు,బి-13,యఫ్-2,కేంద్రీయ విహార్,మియాపూర్,
హైదరాబాద్-500049, సెల్:9963203924,040-23046192.

## వరులు వరులు

**7.ద్రావిడ-కౌండిన్యస-**అయిలా సోమయాజుల శ్రీకాంత్- 25-10-1987-విజయనగరం-5.6"-సాఫ్టవేర్ ఇంజనీర్ - వార్షికంగా. రూ.9లక్షలు,హైదరాబాద్- **కా.వి:-** శాఖాబేధ: లేదు,ఉద్యోగిని,అందం ఉండాలి.,**కాంటాక్టు:**తండ్రి: రామ మూర్తి ,హైదరాబాద్, సెల్: 995900634/ 8977953313.

**8.వైదీకి-వెలనాడు-శ్రీవత్సస-**పిల్లుట్ల సతీష్ కుమార్- 5.10"- బి.టెక్,యం.బి.ఏ.- ప్రవేట్ ఉద్యోగం- నెలకు. రూ.35వేలు, **కా.వి:-** డిగ్రి, అందమైన,శాఖాబేధం లేదు **కాంటాక్టు:** రామకృష్ణరావు,హైదరాబాద్,సెల్:9703140045.

9.**ఆరువేల నియోగి-భారద్వాజస-**వుండవల్లి వేణుమాధవ్- 4-10-1988- రాత్రి. 11.50ని॥-గుంటూరు-పుబ్బా- 3పా॥- 5.11"- బి.టెక్.,మెకానికల్-ఇన్ఫోసిస్-సాఫ్టవేర్,75కె నెలకు,**కా.వి:-** శాఖాబేధం లేదు, యం.సి.ఏ./యం.బి. ఏ., **కాంటాక్టు:**తండ్రి: వి.వి.యన్.ప్రసాదు, ఉండవల్లి, సెల్:9949364203/08645-272312.

**10.ఆరువేల నియోగి- కౌండిన్యస-** పొత్తూరి వెంకట శ్రీరామ్-20-10-1988-ఉద॥ 4.30ని॥-గుంటూరు- శ్రవణా- 4పా॥- 5.11"- బి.టెక్-(సి.యస్.సి)-సాఫ్టవేర్- అమెరికా-నెలకు.75వేలు, **కా.వి:-** బి.టెక్/యం.బి.ఏ., వీ.సా కలిగిన అమ్మాయి, **కాంటాక్టు:**తండ్రి: పూర్ణచంద్ర రావు, గుంటూరు,సెల్: 9849668985/0863-2253678.

**11.ఆరువేల నియోగి-కౌండిన్యస-**పంగులూరి చంద్రశేఖర్-27-12-1981-రాత్రి.10.15ని॥-ఏలూరు-పూర్వాషాడ-4పా॥- 5.11"- అందం-బి.టెక్-మేనేజర్ ప్రవేట్ కంపెని-నెలకు రు.40వేలు-**కా.వి:**-డిగ్రి,శాఖా బేధం లేదు,అందమైన అమ్మాయి, **కాంటాక్టు:** శేషగిరి రావు,హైదరాబాద్,సెల్:9848334399.

**12.వైదికి-వెలనాడు-హరితస-**వేంపాటి వంశీకృష్ణన్-23-7-1991-రాత్రి.3.42గం॥లకు-జ్యేష్ఠ-4- అందం-హైదరాబాద్- యం.టెక్ -సాఫ్టవేర్-కెనరాబ్యాంకు ఆఫీసరు-***కాంటాక్టు:*** వేంపాటి ఫణిరాజు-8-6-210/2/2,సాయికృష్ణ కాలని,ఓల్డు బోయనపల్లి, సికిందరా బాద్,సెల్:9441462449.

**13.వైదికి-వెలనాడు-కౌసికస-**కప్పగంతుల రవికుమార్-7-11-1987-ఉద॥7.05-మృగశిర-4--5.7"-యం.సి.ఏ-సీనియర్ ఇంజ నీర్- కాంటాక్టు:-జె.పి.నగర్-హైదరాబాద్,హైదరాబాద్-500049,సెల్: 9885558187,9703448196.

**14.వైదికి-వెలనాడు-హరితస-**దేవళ్ళ.వి.చంద్రశేఖర్-29-11-1987-రాత్రి॥ 2.37-పూర్వాభద్రా-3-ఇంటర్- ఐ.టి.ఐ.- గవర్నమెంటు ఉద్యోగి, చెన్నెయ్-జీతం 20కె.,***కాంటాక్టు:*** తండ్రి: వి.వలువన్,బిగ్ కాంచీపురం-631502,సెల్: 09944871889/ 09443233938.

**15.కాశ్యపస-పతంగి ఆదినారాయణ-డైవర్సీ-ఒక కుమారై-28సం॥-కొడుకు-27సం॥లు ఉన్నారు,**సొంత ఇల్లు,గుంటూరు **కా.వి:**-ద్వితీయ **వివాహం-శాఖాబేధం లేదు-పిల్లలు లేనివారు కావలెను, *కాంటాక్టు:*** పతంగి ఆదినారాయణ,గుంటూరు-సెల్: 7707578187.

---

**16.ఆరువేలనియోగులు-గౌతమస-యస్.రాజశేఖరం**-9-5-1980-టాలెం సత్యం-బి.కామ్., నెలకు రూ. 25వేలు,***కాంటక్టు:*** సుబ్రహ్మణ్యం,10యస్.యం,గోవిందస్వామి స్ట్రీట్,షోలింగ,నల్లూరు,చెన్నైయ్,సెల్:9941984212.

**17.వైదీకులు-తెలగాణ్యులు-కౌండిన్యస**-జిడ్డు వీరభద్రం-8-9-1984-1.29పి.యం.-రాజమండ్రి-ధనిష్ట-3వ పాదం-5.7"- ఇంటర్-హార్డువేర్-పౌరోహిత్యం-హైదరాబాద్-నెలకు రూ. 35వేలు-**కా.వి:** 10వతరగతి,ఉద్యోగం/ నిరుద్యోగి,***కాంటాక్టు:*** లేట్ జె.శ్రీరామశాస్త్రి,కేరాఫ్ వి.ఏ.ఆర్.కె.ప్రసాదు,ప్లాట్-402,ఆయుష్ ప్రె.లి,కె.పి.హెచ్.బి.హైదరాబాద్,సెల్ 9397009001.

**18.వైదీకులు-వెలనాడు-భారద్వాజ-గండికోట వెంకటకృష్ణ సోమశేఖర్**-17-2-1985-11.45ఏ.యం-ఉత్తరాషాడ-3వ పాదం,5.8"-బి.యస్.సి.,కంప్యూ-వరాకిల్,హైదరాబాద్ నెలకు రూ.45వేలు,**కా.వి:** ఏదైనా డిగ్రి,ఉద్యోగం అవసరం లేదు,***కాంటాక్టు:*** జి.యస్.ఆర్.మూర్తి,4వ లైను,సాయిరాం నగర్,బయ్యానగూడ,బోడుప్పల్,హైదరాబాద్,సెల్: 9441736745,9491884683.

**19.వైదీకులు-వెలనాడు భారద్వాజస-బుర్రాసురేష్**-10-7-1978-7.31పి.యం-కంకిపాడు-పుబ్బా-3వ పాదం-5.9"- బి.యస్.సి.కంప్యూ-యం.బి.ఏ.,సాఫ్టవేర్ ఇంజనీరు.వార్షికంగా రూ. 22లక్షలు,**కా.వి:** ఏదైనా డిగ్రీ,ఉద్యోగం ప్రాధాన్యం,***కాంటాక్టు:*** బి.సత్యనారాయణ,న్యూమింట్ కాలని,రోడ్ నెం.4,హె.సి.యల్.-హైదరాబాద్,సెల్:9440647591.

**బలవంతులు కృషిని నమ్ముకుంటే,బలహీనులు అదృష్టాన్ని నమ్ముకుంటారు.**



## పామూరులో శంకరజయంతి సందర్భంగా మజ్జిగ ఉచిత పంపిణి

జగద్గురు ఆదిశంకరాచార్య జయంతి వేడుకలు పామూరు బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో జరిగింది.సంఘ అధ్యక్షులు ఆకుమల్ల చలపతిరావు సారధ్యంలో జరిగింది. వైయస్.ఆర్ సెంటర్‌లో మజ్జిగ పంపిణీచేశారు. సర్పంచ్ డి.వి.మనోహర్ ఈ మజ్జిగ శిబిరాన్ని ప్రారంభించారు.సంఘరాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొల్లూరి వెంకట రవికిరణ్‌శర్మ,నెల్లూరి నరసింహారావు,మధు,అశోక్‌కుమార్,కొమాండూరి రంగబాబు,రాయప్రోలు తులసీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

**బ్రాహ్మణ వధూవరుల పరిచయవేదికల వారికి విజ్ఞప్తి** :- మీకు సంబంధించిన వివాహ పరిచయవేదికల వివరాలు మీ లెటర్‌ప్యాడ్ లేదా కరపత్రంను మాకు పంపితే చాలు "యజ్ఞోపవీతం" పత్రికలో ఉచితంగా ప్రచురిస్తాం.
ఈ సదవకాశాన్ని వినియోగించుకోగలరు.. -మేనేజరు.

అంతేకాదు.యజ్ఞోపవీతంలో మీ మ్యాట్రిమోనియల్ సంస్థపేరుతో "యజ్ఞోపవీతం" పత్రికలో ప్రచురించుటకు అవకాశం కలదు. కాబట్టి తెలంగాణ,ఆంధ్రాలోని బ్రాహ్మణ మ్యాట్రిమోనియల్ నిర్వాహకులు మా కార్యాలయాన్ని సంప్రదించగలరు.
-మేనేజరు.

**ఈకూపన్ పంపుతూ మీ అబ్బాయి లేదా అమ్మాయి వివరాలు మాత్రమే ప్రచురించుటకు రూ.100/- (నెలకు)ఫోటోతో అయితే రూ.200/- పంపితే ప్రచురిస్తాము.వరుసగా 6నెలలకు రూ.500/-, ఫోటోతో 6నెలలకు రూ.1000/- చెల్లించాలి.**

ఇంటిపేరుతోసహాపూర్తిపేరు:..........................................................................................
పుట్టిన తేది:.........................
నెల:..............................సంవత్సరం:.................................
శాఖ.................................. గోత్రం:..............................
నక్షత్రం:...................................
చదువు:.......................................
ఎత్తు:...................................రంగు:............................
ఉద్యోగ వివరాలు:......................................................జీతం వివరాలు (నెలకు)రూ.................
కావలసిన వధువు/వరునికి ఉండాల్సిన లక్షణాలు:...........................................................
.............................................................................................................
పూర్తి చిరునామా::-..........................................................................................
.............................................................................................................
ఫోన్:.............................. సెల్:..................................

సంబంధిత వ్యక్తి సంతకం

# ఉపనిషత్కథలు: ఉపకోశలుడు-అగ్నివిద్య



జాబాల కుమారుడు సత్యకాముడు గౌతమ మహర్షి దగ్గర శిష్యుడుగా చేరి గోసేవ చేసి బ్రహ్మజ్ఞానాన్ని పొందాడు. గురువుని మించిన శిష్యుడు అనిపించుకున్నాడు. గౌతమ మహర్షి తరువాత కాలంలో ఉన్న ఆచార్యుల్లో సత్యకాముడు గొప్ప ఆచార్యుడిగా ప్రసిద్ధికెక్కాడు. దేశంలో ఉన్న అన్ని ప్రదేశాలనుంచి అనేక మంది వచ్చి శిష్యులుగా చేరి అతడి దగ్గర విద్యను నేర్చుకునేవాళ్ళు.వారిలో కములుడి కొడుకైన ఉపకోశలుడు కూడా ఒకడు.

ఆ రోజుల్లో గురువు దగ్గరికి వచ్చినవాళ్ళ పన్నెండు సంవత్సరాలు అక్కడే ఉండి బ్రహ్మచర్య దీక్షని తీసుకుని విద్యను నేర్చుకునేవాళ్ళు. తరువాత గురువుగారి అనుమతి తీసుకుని తాము నేర్చుకున్న విద్యనుబట్టి వృత్తినిగాని, తమకు ఇష్టమైన వేరే వృత్తిని గాని ఎంచుకుని ధర్మప్రవర్తనతో జీవితాన్ని గడిపేవాళ్ళు. ఉపకోశలుడు కూడా సత్యకాముడి దగ్గర బ్రహ్మచర్య దీక్షని తీసుకున్నాడు. గురువుగారికి,అగ్ని హోత్రానికి సేవచేస్తూ పన్నెండేళ్ళు నియమంగా ఉన్నాడు.

బ్రహ్మచర్యాన్ని అవలంబిస్తూ,గురువుగార్ని సేవిస్తూ వేదాల్ని,శాస్త్రాల్ని అధ్యయనం చెయ్యడం పన్నెండేళ్ళల్లో పూర్తి చేసిన శిష్యుల్ని, విధివిధానాలతో నేర్చుకున్నారో లేదో పరీక్షించి వాళ్ళకి స్నాతకం చేయించిన తరువాతే ఇళ్ళకు పంపించేవాడు సత్యకాముడు. శిష్యుల వివాహానికి కూడా గురువుగారి అనుమతి కావాలి. ఉపకోశలుడు బ్రహ్మవిద్యను నేర్చుకోవడానికి అర్హత పొందాడు కనుక అతణ్ణి మాత్రం కొంతకాలం గురుసేవలోనే ఉంచాలనుకున్నాడు.

ఉపకోశలుడు గురువుగారికి , అగ్నులకి చక్కగా సేవ చెయ్యడం చూసిన గురుపత్ని, ఒకరోజు సత్యకాముణ్ణి బ్రహ్మచర్య వ్రతాన్ని గొప్ప నిష్ఠతో చేస్తూ ఎంతో ఓర్పు నేర్పు కలిగి అగ్ని హోత్రానికి కూడా సేవ చేస్తున్న ఉపకోశలుడంటే మీకు చాలా ప్రేమని అందరికీ తెలుసు. ఇతడికి బ్రహ్మోపదేశం చేసి స్నాతకం చేసి పంపించవచ్చు కదా! అని అడిగింది కాని సత్యకాముడు బదులు చెప్పకుండా ఉపకోశలుడికి అగ్ని సేవలు అప్పగించి వేరే ఊరు వెళ్ళి పోయాడు.

గురువుగారు తనకు ఇంకా గొప్ప మేలు కలిగేట్టు చేస్తున్నారని తెలియని ఉపకోశలుడు మనస్సులో బాధపడ్డాడు. చివరికి అనశనవ్రతం (నిరాహారదీక్ష) మొదలు పెట్టి అగ్నుల ఎదుట మౌనంగా కూర్చున్నాడు. గురుపత్ని ఉపవాసంతో ఉన్న బ్రహ్మచారిని చూసి **నాయనా! భోజనం చెయ్యకుండా ఎందుకు బాధపడుతున్నావు?**నీకు అంతా మంచే జరుగుతుంది.వచ్చి భోజనం చెయ్యి అని అనునయంగా చెప్పింది.

అది విని ఉపకోశలుడు అమ్మా నేనే విద్య నేర్చుకోవడంలో కృతార్థుణ్ణి కాలేక పోయాను. ఈ పురుష శరీరంలో అనేకమైన కోరికలు నన్ను అన్ని వైపులకి తీసుకుని పోయే అవకాశం ఉంది. ఇదొక వ్యాధి. వ్యాధితో బాధపడేవాళ్ళు భోజనం చెయ్యరు. నాలో ఉన్న ఈ వ్యాధుల్ని నాశనం చెయ్యాలంటే ఈ దేహాన్ని కృశించేలా చెయ్యాలి. అందుకే నేనే ఉపవాసవ్రతం చేస్తున్నాను అన్నాడు.

ఉపకోశలుడు ఉపవాసం ఉంటూనే గురువుగారు తనకు అప్పగించిన అగ్ని సేవల్ని వదలకుండా శ్రద్ధగా చేస్తున్నాడు. అతడి సేవలకి సంతోషించిన మూడు అగ్నులు(గార్హపత్యం,దక్షిణాగ్ని,ఆహవనీయం) అతడి బాధను అర్థం చేసుకుని అతి శ్రద్ధతో మనకు సేవలు చేస్తున్న ఈ బ్రహ్మచారికి మనం బ్రహ్మ విద్యను ఉపదేశిద్దాం అని నిశ్చయించుకున్నాయి. వెంటనే ఉపకోశలుడి దగ్గరికి వచ్చి బ్రహ్మవిద్యని ఉపదేశించడం ప్రారంభించాయి.

ఉపకోశలా! ముఖ్య ప్రాణమే బ్రహ్మ స్వరూపం.అది హృదయంలో చేరినప్పుడు కలిగే అంతులేని ఆనందం (క అంటే ఆనందం)బ్రహ్మ స్వరూపమే. ఈ అంతులేని ఆనందానికి ఆశ్రయమైన ఆకాశం (ఖ అంటే హృదయంలో ప్రాణంతో కూడి ఉన్న ఆకాశం హృదయాకాశం) కూడా బ్రహ్మస్వరూపమే అని చెప్పాయి.

అది విని ఉపకోశలుడు **"అయ్యా! ముఖ్య ప్రాణమే బ్రహ్మ స్వరూపం అని నాకు తెలుసు. ఎందుకంటే ప్రాణం ఉన్నంతవరకే జీవనం కొనసాగుతుంది కాబట్టి.అది లేకపోతే ప్రాణి ఉండదు. మరణించినట్టే కదా!"** మీరు చెప్పినట్టు ఆనందం బ్రహ్మ స్వరూపం,ఆకాశం బ్రహ్మ స్వరూపం అన్నది మాత్రం నాకు అర్థం కాలేదు అన్నాడు.

**"ఉపకోశలా! గొప్పదైన ఆనందం శాశ్వతం కాదు. ఆకాశం అని చెప్పబడేది అనంతం కాబట్టి అది శాశ్వతం. హృదయంలో నిలిచి ఉన్న ప్రాణాన్ని ,దానికి ఆశ్రయమిస్తూ దానితో కలిసి శాశ్వతమైన ఆనందాన్ని కలిగిస్తున్న హృదయాకాశాన్ని బ్రహ్మస్వరూపంగా ధ్యానం చేస్తూ ఉపాసించాలి అని అర్థం"** అని చెప్పాయి.

ఉపకోశలుడికి మొదటిదైన గార్హపత్యాగ్ని **"బ్రహ్మచారీ! ఈ భూలోకం కళ్ళకి కనిపిస్తున్న ఈ అగ్ని, ప్రాణానికి ఆధారమైన అన్నం, లోకాలన్నిటికీ వెలుగుని ప్రసాదించే సూర్యుడు ఈ నాలుగు నా శరీరాలు. సూర్యుడిలో అంతర్గతంగా**

మిగతా ప్రక్క పేజీలో . . .

**25వ పేజీ తరువాయి. ..**



ఉండి ప్రకాశిస్తున్న పురుషుణ్ణి నేనే. కాబట్టి, అనుభవించబడే భూమి, అన్నం అనబడే రెండు భోగ్యపదార్థాల్ని నా ధర్మాలుగా భావించి ఉపాసించేవాడు పాపాలన్నీ నశించి అగ్నిలోకాన్ని పొందుతాడు. అతడి సంతానం తరతరాలకు నిలిచి ఉంటుంది. అగ్ని రూపాలైన మేము నలుగురం అతణ్ణి కాపాడుతూ ఉంటాము. ఇది తెలుసుకుని ఉపాసన చెయ్యాలి అని చెప్పింది.

తరువాత దక్షిణాగ్ని "బ్రహ్మచారీ! నీరు, దిక్కులు, నక్షత్రాలు,చంద్రుడు ఈ నాలుగూ నా శరీరాలు. నేను నా శరీరాన్ని నాలుగుగా విభజించుకుని దక్షిణాగ్ని (అన్వాహార్య పచనాగ్ని) రూపంలో కనిపిస్తున్నాను. చంద్రమండలంలో కనిపిస్తున్న పురుషుణ్ణి నేనే. నాలుగుగా విభజించబడిన నా స్వరూపాన్ని తెలుసుకుని ఉపాసించేవాడు పాపాలన్నీ నశించి అగ్నిలోకాన్ని పొందుతాడు. సంపూర్ణమైన ఆయుర్ధాయాన్ని పొందుతాడు. పవిత్రమైన జీవితాన్ని గడుపుతాడు. అతడి సంతానం తరతరాలకు నిలిచి ఉంటుంది. మేము అతణ్ణి ఈ లోకంలోను, పరలోకంలోను కూడా కాపాడుతూ ఉంటాము" అని చెప్పింది.

తరువాత ఆహవనీయాగ్ని ఉపకశలుడితో "బ్రహ్మచారీ! ప్రాణం ఆకాశం,ద్యులోకం,విద్యుత్తు ఈ నాలుగూ నా శరీరమే! వీటిలో విద్యుత్తు మండలంలో ఉన్న పురుషుణ్ణి నేనే. మిగిలిన అవయవాలు నా ధర్మాలు.ఈ విధంగా నాలుగుగా విభజింపబడిన నా స్వరూపాన్ని తెలుసుకుని నన్ను ఉపాసించినవాడు పాపాలన్నీ నశించి అగ్ని లోకాన్ని చేరుకుంటాడు. పూర్ణాయుర్ధాయాన్ని పొందుతాడు. పవిత్రమైన జీవితాన్ని గుడుపుతాడు. అతడి సంతానం తరతరాలకి నిలిచి ఉంటుంది. ఈ లోకంలోను పరలోకంలోను మేము అతణ్ణి కాపాడుతాం" అని చెప్పింది.

తరువాత మూడు అగ్నులు కలిసి **"ఉపకోశలా! మేము నీకు అగ్ని విద్య గురించి చెప్పాం.ఇంక ఈ విద్యని ఎలా ఉపాసించాలో దాని వల్ల కలిగే ప్రయోజనం ఏమిటో మీ గురువుగారు వచ్చి చెప్తారు"** అని చెప్పాయి.

అంతలో గురువుగారు ఆశ్రమానికి తిరిగి వచ్చారు.ఉపకోశలుణ్ణి చూసి ఆశ్చర్యపోయారు. అతడి ముఖం బ్రహ్మతేజస్సుతో వెలిగిపోతోంది. అతణ్ణి దగ్గరికి పిలిచి **"నాయనా! నీ ముఖంలో బ్రహ్మతేజస్సు ఉట్టిపడుతోంది. నీకు బ్రహ్మజ్ఞానం ఎవరు ఉపదేశించారు?"** అని అడిగారు.

**"గురువుగారూ! మీకు తప్ప నాకు ఉపదేశం చెయ్యగలం అర్హత ఎవరికి ఉంది. మీరు లేనప్పుడు ఈ మూడు అగ్నులు వచ్చి నేను చేసిన సేవకు తృప్తి పడ్డామని చెప్పి ఉపదేశం చేసి వెళ్ళాయి.** గురువుగారు అడిగారు **"నాయనా! వాళ్ళు నీకు ఏమని ఉపదేశం చేశారు?"** ఉపకోశలుడు తనకు అగ్నులు ఉపదేశించినదాన్ని గురువుగారికి చెప్పాడు.

శిష్యుడు చెప్పింది విని **"కుమారా!అగ్నులు నీకు కేవలం లోకాల్ని గురించి మాత్రమే చెప్పాయి. నేనే నీకు బ్రహ్మవిద్యా విషయం గురించి అంటకుండా ఉంటుందో అదే విధంగా దీన్ని ఉపాసన చేసినవారికి ఏ పాపం అంటదు"** అన్నారు.

**"గురువర్యా! తప్పకుండా ఆ విషయాన్ని నాకు ఉపదేశించండి"** అన్నాడు ఉపకోశలుడు.


**"బ్రహ్మచారీ! ఇంద్రియనిగ్రహం కలిగిన సమాహిత చిత్తం కలిగిన వివేకవంతులు నేత్రంలో ఉండే పురుషుణ్ణి చూడగలుగుతారు. అతడే ఆత్మ. ఆ ఆత్మకు భయం ఉండదు. చావు ఉండదు. అదే బ్రహ్మం . ఆ పురుషుడికి స్థానమైన నేత్రంలో నెయ్యిగాని, నీరుగాని పోస్తే నేత్రానికి అంటుకోకుండా తామరాకు మీద పడిన నీటి బొట్టులా అటూ ఇటూ కనురెప్పల్లోకి జారిపోతుంది. ఆ పురుషుడు ఉండే స్థానానికి అంత గొప్పతనం ఉంటే,ఆ స్థానంలో ఉండి దేనినీ అంటుకోని గుణం కలిగిన పురుషుడి యొక్క గొప్పతనం ఎంతని చెప్పగలం! కాబట్టి ఈ స్వరూపాన్ని సంయద్వామ అని బ్రహ్మవేత్తలు చెప్తున్నారు".**

**"ఆకర్షణీయమైన వస్తువులన్నీ ఇతణ్ణి చేరడమే లక్ష్యంగా ఉంటాయి. అంటే సమస్త పుణ్యకర్మల ఫలితాన్ని ఇతడే సూర్యుడు, చంద్రుడు, అగ్ని స్వరూపాల్లో ప్రకాశింస్తుంటాడు. దీని గురించి తెలుసుకున్నవాడు కూడా అన్ని లోకాల్లోను ప్రకాశిస్తుంటాడు."**

ఇప్పుడు గురువుగారు బ్రహ్మజ్ఞాని మరణించిన తరువాత ఉండే స్థితిని గురించి చెప్తున్నారు. బ్రహ్మవేత్త అయిన వారికి చనిపోయిన తరువాత అతడికోసం చేసే అంత్యక్రియలు లేదా కర్మలు చేసినా చెయ్యకపోయినా అతడు ఉపాసవిద్య సామర్థ్యంతో, సూక్ష్మదేహ సంబంధంతో అర్చి (కాంతి) అనే అగ్ని లోకానికి చేరుతున్నాడు. అర్చి అభిమాన దేవత నుండి పగటి అభిమానదేవతను, దాని నుంచి శుక్లపక్షానికి అభిమాన దేవతను, దాని నుంచి ఆరుమాసాల ఉత్తరాయణాభిమాన దేవతను, దానినుంచి సంవత్సరాభిమాన దేవతను, దాని నుంచి వరుసగా సూర్యుణ్ణి,చంద్రుణ్ణి,విద్యుత్తునీ పొందుతాడు. ఈ విధంగా విద్యుల్లోకానికి చేరిన ఉపాసకుణ్ణి బ్రహ్మలోకం నుండి దివ్యపురుషులు వచ్చి సత్యలోకంలో ఉన్న బ్రహ్మ వద్దకు తీసుకునిపోతారు. ఇదే దేవ మార్గం. ఇదే బ్రహ్మమార్గం. ఈ మార్గం ద్వారా ప్రయాణం చేసిన ఉపాసకుడు తిరిగి మానవ లోకానికిరాడు. హిరణ్యగర్భ లోకం లేదా సత్యలోకం పొందుతాడు. **"ఇమం మానవ మావర్తం నావర్తనే,"** వీళ్ళు మానవ సుడిగుండంలో పడరుగాక పడరు! ●

**ఒక మంచి సలహాకు,ఒక చెడు సలహాకు భేదం ఏమిటో చెప్ప గలిగితే నీకసలు సలహా అనేదే అవసరం లేదు.**

# వ్యక్తిత్వ వికాసం ఆత్మతృప్తి



మహాత్ముడైన ఏకనాథ్ మహారాష్ట్రకు చెందిన భక్తాగ్రేసరుడు. ఆయనకు ఒకసారి రామేశ్వరానికి వెళ్ళి, అక్కడ వెలసి ఉన్న రామనాథస్వామిని ఆరాధించాలని ఆకాంక్ష కలిగింది. రామనాథస్వామిని ఆరాధించడానికి మునుపు ఆయన ప్రయాగ సందర్శించాడు. అక్కడ గంగా యమునా సరస్వతీ నదులు సంగమం అయ్యే త్రివేణీ సంగమంలో,రామనాథ స్వామికి అభిషేకం చేయడానికి ఆ పావన జలాన్ని తీసుకున్నాడు. తరువాత ఆ పావన జలం గల పాత్రను కావడిలా తన భుజాల మీద మోసుకుని, కాలినడకన రామేశ్వరానికి బయలుదేరాడు. చాలా రోజుల కాలినడకన పయనం తరువాత చివరికి ఆయన రామేశ్వరం సమీపించాడు. అది మండుటెండల వేసవి కాలం.


అక్కడ ఒక గాడిద నేలమీద పడిపోయి విపరీతమైన దప్పికతో తల్లడిల్లిపోవడం ఏకనాథ్ కంటపడింది: అలా వదలివేస్తే కాసేపట్లో అది చనిపోవడం తథ్యం.ఏకనాథ్ క్షణం కూడా ఆలోచించలేదు. వెంటనే ఆయన తను ప్రయాగనుండి అంత ప్రయాసపడి తీసుకువచ్చిన త్రివేణీ సంగమ జలాన్ని మరణావస్థలో ఉన్న ఆ గాడిద నోట్లో ఎంతో అక్కరతో పోశాడు. దైవప్రార్థన చేశాడు. అంతే! ప్రాణాధారమైన నీరు నోట్లోకి జాలువారగానే, మృత్యుగహ్వారంలో తల్లడిల్లిపోతున్న ఆ గాడిదకు పోయిన ప్రాణం వచ్చినట్లయింది. దాని ప్రాణం నిలిచింది. కాసేపు అది సేదతీరి,లేచి మెల్లగా నడుస్తూ తన దారిన తాను వెళ్ళిపోయింది.

రామనాథస్వామికి అభిషేకం చేయడానికనే ప్రయాగ నుండి అతి ప్రయాసతో తీసుకువచ్చిన త్రివేణీ సంగమ పావన జలాన్ని మహాభక్తుడైన ఏకనాథ్,గాడిద దప్పిక తీర్చడానికి వినియోగించాడు!

ఈ చర్య వలన రామేశ్వరంలో వెలసిన రామనాథస్వామికి ఆ పావన జలంతో అభిషేకం చేసి ఉంటే ఎంతటి ఆత్మతృప్తి పొంది ఉంటాడో,అంతకన్నా ఎక్కువ ఆత్మతృప్తిని ఏక్‌నాథ్ పొందాడని విడిగా చెప్పనక్కర్లేదు! ●

## వికాస మంత్రాలు

సుఖాల్ని పొందినందుకు దేవుడికి మనం
కృతజ్ఞులుగా ఉండడం అవసరం
అనుకుంటే... దుంఖాల్ని పొందనందుకైనా
కృతజ్ఞులుగా ఉండవచ్చుగదా !



## విజ్ఞత...కృతజ్ఞత..

మనం పొందిన కష్టాలను ఇసుకలో రాసుకోవాలి.మనకు అందిన కరుణను రాయిపై రాసుకోవాలి! మనకు ప్రసాదించిన వాటి పట్ల మనం కృతజ్ఞత చూపితే,మనకు మరింతగా ప్రసాదించ బడుతుంది.

. చెడులో మంచిని చూడటం,విషాదంలో సంతోషాన్ని చూడటం, కష్టంలో లాభాన్ని చూడటాన్ని మనం అభ్యసించాలి. అప్పుడు మనం ద్వేషానికి బదులుగా కృతజ్ఞతను పెంపొందించుకోవాలి.

. చేసిన ఉపకారాన్ని మరవడం.. అజ్ఞత.
ఉపకారికి ఉపకారం చేయడం.. విజ్ఞత.
ఉపకారికి అపకారం చేయడం.. కృతఘ్నత.
అపకారికి ఉపకారం చేయడం.. ధన్యత!

# మహనీయులు: విజయకృష్ణ గోస్వామి

-శ్రీయం.పి.సాయినాథ్



*గత సంచిక తరువాయి. ..*

గురూజీ విజయకృష్ణగోస్వామికి చెమటలు కారుతున్నాయి.అక్కడ ఉన్న శిష్యులందరూ బ్రహ్మచారి కులదానంద కూడా చూచాడు. ఇదేమిటి? అనుకున్నారు. విసపకర్రను తెచ్చారు శిష్యులు. గోస్వామి విసరించుకోలేదు. వద్దన్నారు గోస్వామి ఆ బ్రహ్మచారి తన సాలిగ్రామాన్ని దాచి ఉంచే చిన్న పెట్టెదగ్గరికి వెళ్ళాడు. చూచేవారందరూ గోస్వామి అలా ఎందుకు చేస్తున్నాడో అర్ధం కాలేదు. గోస్వామి ఆ సాలిగ్రామాన్ని బయటికి తీసాడు. ఆ సాలిగ్రామానికి చెమటలు పట్టి ఉన్నాయి. (తడిసి ఉన్నది). ఇదేంటి అని అందరూ ఆశ్చర్యపోయారు. గెస్వామిఇ తన విసనకర్రతో తనకు పట్టిన చెమటపై వసురుకొపక, ఆ సాలిగ్రామానికి విసిరారు. ఆ చెమట కొద్దిసేపటికి పోయింది.



గోస్వామి సాలిగ్రామానికి పరమాన్నం పెట్టడం గుర్తుచేశాడు. ఆ పరమాన్నం వేడి వేడిగా ఉన్నది. అది తినలేనంత వేడిగా ఉన్నది. ఆ విషయాన్ని ఆ శిష్యుడు గ్రహించలేకపోయాడు .ఎందుకంటే ఆ శిష్యుడి దృష్టి అంతా ఆ పరమాన్నం నివేదించి,ఆ సాలిగ్రామాన్ని యధాస్థితిలో ఉంచడంపైనే కేంద్రీకృతమైంది.

సాలిగ్రామం సాక్షాత్తు దైవమే. ఆ దైవానికి అంతటి వేడి వేడి పదార్ధాన్ని నివేదించకూడదు. పైగా నివేదించు సమయంలో విసరనైనా విసరలేదు. సాలిగ్రామం సాక్షాత్తు బాల నారాయణుడే అనుకోవాలి. ఆ బాలకుడు ఎటువంటివి తినగలడో,తినలేడో చూడాలి. నివేదన కేవలం మొక్కు తీర్చుకోవడమే కాదు. సాక్షాత్తు ఆ శ్రీమన్నారాయణుడు అక్కడ కొలువై ఉన్నట్లు భావించాలి.

ఒక ఈ విషయం ఆ శిష్యునకు ఇతరులకు తెలిసింది అయితే అదే సమయంలో గోస్వామికి కూడా చెమటలు ఎలా పుట్టాయి? గోస్వామికి, ఆ సాలిగ్రామానికి భిన్నంలేదు అని గ్రహించడమే శిష్యులు తెలుసుకొనవలసిన విషయం. ●

మిగతా వచ్చే సంచికలో . . .

# పీవీ గృహాన్ని సందర్శించిన ఢిల్లీ నెహ్రూ మ్యూజియం అధికారి

దివంగత ప్రధాని కీ.శే. పాములపర్తి వెంకట నరసింహారావు (పి.వి. నరసింహారావు) స్వగ్రామం వంగరను ఏప్రిలు 12వతేదీన నాడు ఢిల్లీ నెహ్రు మ్యూజియం ఆకాడమి కన్సల్టెంట్ బెనారస్ హిందూ యూనివర్శిటి చరిత్ర ప్రొఫెసర్ డా.కేశవ్‌మిత్రా సందర్శించారు. ఈ సందర్భముగా పివి సోదరుని కుమారుడు పివి మదన్‌మోహన్ స్వాగతం పలికి పివి తన చిన్ననాటి నుండి గడిపిన ఇంటిని తన స్నేహితులను వంగర గ్రామ పరిసరాలను చూపించారు. అనంతరం పివి మానసపుత్రిక అయిన డా.పివి రంగారావు బాలికల గురుకుల పాఠశాలను దర్శించి పిల్లల ద్వారా పివి కుటుంబ సభ్యుల ద్వారా అందుతున్న సేవల గూర్చి వివరించారు. అనంతరం కేశవ్ మిత్రా మాట్లాడుతూ మాజీ ప్రధానులు వాజ్‌పేయ్. పివి నరసింహారావుల జీవితచరిత్రపై క్షుణ్ణంగా పరిశోధన చేసి పత్రం సమర్పించడానికి వచ్చామన్నారు. పివి నిరుపేద విద్యార్ధులకై రెసిడెన్షియల్ విద్యను ప్రవేశపెట్టి ఎందరో జీవితాల్లో వెలుగులు నింపారాన్నారు. ములుకనూర్ మ్యాంక ఉపాధ్యక్షుడిగా సహకార వ్యవస్థకు జీవం పోయడం అభినందనీయమన్నారు. సరళీకృత ఆర్ధిక విధానాలతో ప్రపంచ దేశాల సరసన భారతదేశాన్ని నిలిపిన రాజకీయ జీవితంలో ఎదుర్కొన్న సంఘటనలను ఇతివృత్తం చేస్తూ తన బాల్యం నుండి పరమదించేవరకు తన జీవితంలోని అనుభవాలను ముందు ఉంచేలా కృషి చేస్తానన్నారు. బృహస్పతి ఆఫ్ ఇండియాగా ప్రపంచ దేశాల్లో గుర్తింపు పొందిన పివి సాహితి సేవలను కూడా పూర్తిస్థాయిలో అందిస్తున్నామన్నారు. అనంతరం పివి స్నేహితులను కలుసుకొని మాట్లాడారు. ఆ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అశోక్ రెడ్డిస స్థానికులు శ్రీరామోజు మొండయ్య కండే చక్రపాణి. పివి కుటుంబ సభ్యులు పరిమళ రవి, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కర్మ నాశనం ఎలాగ?

– కీ॥శే॥ కంఠంరాజు వెంకటేశ్వర్లు,నెల్లూరు.

**మ**నది కర్మభూమి. జీవుడు ఎన్నో జన్మలలో చేసిన భవబంధాలై మనల్ని సంసార చక్రంలో పడేసి గిరగిర తిప్పుతుంటాయి. దీనినే **బ్రహ్మరాత** అంటాం. అంతమాత్రం చేత మన చేతిలో ఏమీ లేదనుకోవడం తప్పు. ప్రతీ కార్యానికి దైవం, పౌరుషం ఉంటాయి. దైవానుగ్రహం మొదటిదైతే పురుష ప్రయత్నం రెండవది. ఇక్కడ పురుష అంటే లింగభేదం లేని జీవుడని అర్థం, పురుష ప్రయత్నం బాగానే ఉన్నా, దైవం అనుకూలించక శ్రీరామ పట్టాభిషేకం ఆగిపోయింది. అలాగే జీవితాలలో ఎన్నో జరుగుతుంటాయి. ఒక కార్యం జరిగినపుడు అంతా నా ప్రయత్నమే అనుకోవడం చేయరాదు. దైవానుగ్రహం ఉంటేనే ఏ సత్కార్యమైనా సానుకూలం అవుతుంది. అయితే దైవానుగ్రహం సంపాదించడం ఎలా.మానవత్వం, దైవత్వం రెండూ వేరు కావని మనం గ్రహించాలి. మానవత్వం పెంపొదించుకోగలిగితే, దైవం మనకు దగ్గర అవుతుంది. మనం ఏ కర్మఅయినా ధర్మానికి అనుగుణంగా చేయగలిగి ఉండాలి, ఇలా చేసినప్పుడు దైవానుగ్రహం వల్ల మన సంచిత (పూర్వ) కర్మలు నిప్పులో పడిన దూదిలాగ దగ్ధం అవుతాయి. ఆగామి(రాబోయే) కర్మలు తామరాకు మీద నీటి బొట్టులా మనకు అంటకుండా పోతాయి. ఈ జన్మలో ప్రారబ్ధ కర్మను అనుభవిస్తూ సత్కర్మలను చేస్తూ దైవ ప్రార్ధనలతో గడిపితే దైవానుగ్రహం లభించి ఇహపరాలను పొందగలము. శుభమ్ భూయాత్ ●

**యజ్ఞోపవీతం పత్రిక**
**మీ ఇంట ఉంటే సకల సౌభాగ్యాలే!**

### రచయితలకు విజ్ఞప్తి

బ్రాహ్మణులను చైతన్యపరిచే వ్యాసాలు,బ్రాహ్మణ ఔన్నత్యం చాటే వ్యాసాలు,కవితలు,ప్రముఖుల పరిచయాలు(వారిఫోటోతో) మాకు పంపిన మీ పేరుతో ప్రచురించగలం.

–సంపాదకులు.

**గమనిక:** గ్రంథ సమీక్ష కొరకు 2ప్రతులు మా కార్యాలయానికి పంపిన సమీక్షను ప్రచురించగలము

–సంపాదకులు.

### చందాదారులకు గమనిక:–

మీకు "యజ్ఞోపవీతం"పత్రిక ప్రతినెలా 20వ తేదీలోగా అందకపోతే దయచేసి ఫోన్లు చేయకుండా,మీ అడ్రసు తెలుపుతూ.మీకు ఏ నెల పత్రిక రాలేదో తెలియజేసి మాసెల్: 9966250595కు యస్.యం.యస్ పంపండి.మేము తిరిగి 30వతేదీలోగా పత్రిక మరో కాపి పంపుతాం లేదా కొత్త సంచికతోపాటు మీకు అందలేదన్న ఆ పత్రికను కలిపి పంపుతాం. పుస్తకం అందనివారు దయచేసి ఫోన్లు చేయక, యస్.యం.స్ మాత్రమే పంపండి.

ఈ విషయం చందాదారులు గమనించ ప్రార్థన. –సంపాదకులు




### మహాశివరాత్రి సందర్భంగా త్రిపురాంతక కేత్రంలోని అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

**గమనిక:**- ఏప్రిల్ నెలలో మహాశివరాత్రి సందర్భంగా విరాళాలు పంపిన దాతలందరికి(రూ.500/-పైగా పంపిన వారికి) ప్రసాదం,విబూది,కుంకుమ, శ్రీబాలత్రిపురసుందరీదేవి, శ్రీత్రిపురాంతకేశ్వరుని ఫోటో పంపబడింది.వాటిలో డి.టి.డి.సి కొరియర్ ద్వారా మేము పంపిన ప్రసాద కవర్లు రిటర్న్ వచ్చినవారివి

శ్రీఆర్.వెంకట రాజేశ్వరి,టెక్మల్,మెదక్‌జిల్లా

శ్రీసర్వప్రయాగరావు,వేటపాలెం,ప్రకాశంజిల్లా

శ్రీబి.హెచ్.వి.రామారావు, దువ్వా,పశ్చిమగోదావరి జిల్లా.

శ్రీయస్.నరసింహారావు,ఖమ్మంజిల్లా.

గత రెండు నెల్లో మాకు అందిన విరాళాల తాలూకు పేర్లను ప్రచురించడం జరిగింది. ఎవరైనా విరాళాలు పంపి,తమ పేర్లు ప్రచురించకపోతే వాటిని మా దృష్టికి తీసుకవస్తే తప్పక ప్రచురించగలం.పాఠకుల వద్ద ఇంకా రశీదు పుస్తకాలు వుంటే దయచేసి పంపండి. ఆడిట్‌కోసం అవసరంకలదు. కనుక సహకరించగలరు.

–మేనేజరు.

# మృత సమయము నందు అశౌచ సమయ నిర్ణయ చక్రము

| మృతిచెందినవారు (బాంధవ్యము) | పురుషులకు అశౌచ సమయం | స్త్రీలకు అశౌచసమయం |
|---|---|---|
| 1.తల్లి | 10రోజులు | 3రోజులు |
| 2.తండ్రి | 10రోజులు | 3రోజులు |
| 3.తండ్రి యొక్క తండ్రి(తాత) | 10రోజులు | ఒకటిన్నర రోజు |
| 4.తండ్రి యొక్క తల్లి (నానమ్మ) | 10రోజులు | ఒకటిన్నర రోజు |
| 5.చిన్నాన్న(పిత్రువ్యులు) | 10రోజులు | స్నానం |
| 6.పిత్రువ్యుల భార్యలు | 10రోజులు | స్నానం |
| 7.తండ్రి యొక్క మేనత్త | ఒకటిన్నర రోజు | స్నానం |
| 8.తండ్రి యొక్క మేనత్త కుమారులు | ఒకటిన్నర రోజు | స్నానం |
| 9.తండ్రి యొక్క పిన తల్లులు, పెద్ద తల్లులు(నానమ్మ తోబుట్టులు) | ఒకటిన్నర రోజు | - |
| 10.నానమ్మ తోబుట్టువుల కుమారులు - | ఒకటిన్నర రోజు | - |
| 11.తండ్రి యొక్క మేనమామ | ఒకటిన్నర రోజు | - |
| 12.తండ్రి యొక్క మేనమామ కుమారులు - | ఒకటిన్నర రోజు | - |
| 13.తల్లి యొక్క తండ్రి తోబుట్టువులు (తల్లి మేనత్త) | ఒకటిన్నర రోజు | - |
| 14.తల్లియొక్క మేనత్త కుమారులు | ఒకటిన్నర రోజు | - |
| 15.తల్లి యొక్క మేనమామ | ఒకటిన్నర రోజు | - |
| 16.తల్లి యొక్క మేనమామ కుమారులు- | ఒకటిన్నర రోజు | - |
| 17.తల్లి యొక్క తోబుట్టువులు (పిన్నమ్మలు,పెద్దమ్మలు) | ఒకటిన్నర రోజు - | ఒకటిన్నర రోజు |
| 18.తల్లి యొక్క తోబుట్టువుల కుమారులు - | ఒకటిన్నర రోజు- | స్నానం |
| 19.తండ్రి యొక్క తోబుట్టువులు(మేనత్తలు)- | ఒకటిన్నర రోజు- | స్నానం |
| 20.మేనత్త | ఒకటిన్నర రోజు | స్నానం |
| 21.మేనత్తకుమారులు | ఒకటిన్నర రోజు | - |
| 22.మేనమామ | ఒకటిన్నర రోజు | ఒకటిన్నర రోజు |
| 23.మేనమామ కుమారులు | ఒకటిన్నర రోజు | ఒకటిన్నర రోజు |
| 24.సవతి మేనమామ | ఒకటిన్నర రోజు | ఒకరోజు |
| 25.అనుపనీత మేనమామ | ఒకటిన్నర రోజు | ఒకటిన్నర రోజు |
| 26.సొంత మేనమామ భార్య | ఒకటిన్నర రోజు | ఒకటిన్నర రోజు |
| 27.ఉపనీత మేనల్లుడు | 3రోజులు | - |
| 28.సాపత్ని మేనల్లుడు | 3రోజులు | - |
| 29.అనుపనీత మేనల్లుడు | ఒకటిన్నర రోజు | - |
| 30.మేనకోడలు | స్నానం | - |
| 31.తల్లి యొక్క తండ్రి(మాతమహుడు) | 3రోజులు | 3రోజులు |
| 32.తల్లి యొక్క తల్లి (మతాతహీ) | 3రోజులు | 3రోజులు |

| మృతిచెందినవారు (బాంధవ్యము) | పురుషులకు అశౌచ సమయం | స్త్రీలకు అశౌచసమయం |
|---|---|---|
| 33.అనుపనీత దౌహిత్రుడు | ఒకటిన్నరరోజు | ఒకటిన్నరరోజు |
| 34.ఉపనీత దౌహిత్రుడు | మూడు రోజులు | మూడు రోజులు |
| 35.దౌహిత్రి | స్నానం | స్నానం |
| 36.పిల్లనిచ్చిన అత్తమామలు(వశురం) | ఒకటిన్నరరోజు | - |
| 37.స్వంత అల్లుడు | ఒకరోజు | ఒకరోజు |
| 38.ఉపనీత భార్య సోదరుడు | ఒకరోజు | - |
| 39.భార్యమృతి అనంతరం శ్యాలక మృతి జరిగిన | స్నానం | - |
| 40.అనుపనీత భార్య సోదరుడు | స్నానం | - |
| 41.భార్య యొక్క సోదరి | స్నానం | - |
| 42.తమ్ముని బిడ్డ(వివాహిత) | స్నానం | - |
| 43.నమకరణాత్పూర్వం మగ శిశువు మృతి - తండ్రి 3రోజులు,తల్లికి 3రోజులు సపిండులకు స్నానం. | | |
| 44.నామకరణాత్పూర్వం ఆడ శిశువు మృతి- తండ్రికి ఒకరోజు-తల్లికి ఒకరోజు సపిండులకు స్నానం | | |
| 45.అనుపనీతసోదరుడు | 3రోజులు | పెళ్లయిన అక్కాచెల్లెళ్ళకు స్నానం |
| 46.3సం॥లనుండి యుక్త వయసురాలైన అవివాహిత మృతి | తండ్రికి 3రోజులు-తల్లికి 3రోజులు. పసికందులకు ఒక రోజు | |
| 47.కన్యాదాన వాగ్దానాంతరం అవివాహిత మృతి | తండ్రికి 3రోజులు-తల్లికి 3రోజులు, కాబోయే భర్తకు 3రోజులు | |
| 48.వివాహితన్య పితృగృహమందు మృతము చెందినచో- తండ్రికి-3రోజులు- తల్లికి మూడురోజులు-సోదరులకు 3రోజులు,సపిండులకు స్నానం | | |
| 49.వివాహిత కన్య గృహమందు మృతము చెందినచో- తండ్రికి,తల్లికిఒకటిన్నరరోజు-సోదరులకు,ఒకటిన్నరరోజు సోదరీమణులకు-ఒక రోజు | | |
| 50.దత్త పుత్రుడు | జనక పిత 3రోజులు | జనకమాత 3రోజులు |
| 51.జనక పిత మృతి | 3రోజులు | 3రోజులు |
| 52.జనకమాత మృతి | 3రోజులు | 3రోజులు |
| 53.పెండ్లికాని చిన్నమ్మ పెద్దమ్మలమృతి-ఒకటిన్నరరోజు-ఒకరోజు | | |
| 54.పెళ్లయిన సొంత అక్కాచెల్లెళ్ళు-ఒకటిన్నరరోజు-ఒకటిన్నరరోజు | | |
| 55.సొంత అక్కాచెల్లెళ్ళ భర్త (బావ) ఒకటిన్నరరోజు-ఒకటిన్నరరోజు | | |
| 56.ఉపనీత సోదరుడు | 10రోజులు | 3రోజులు |
| 57.సహాధ్యాయి | ఒకరోజు | స్నానం |
| 58.మిత్రుడు | ఒకరోజు | స్నానం |
| 59.రాజు (పరిపాలకుడు) | నక్షత్ర దర్శనం | స్నానం |
| 60.ఇంటి పురోహితుడు | ఒకరోజు | స్నానం |
| 61.శిష్యుడు | ఒకరోజు | స్నానం |
| 62.గురువు | ఒకటిన్నరరోజు | స్నానం |

సమాప్తం

# వేదాలను వెక్కిరించే వెదవలకు కలనైనా ఊహించని నిజాలు!!

-సేకరణ: శ్రీ యం.వి.ఆర్.శాస్త్రి ,హైదరాబాద్.

**వే**దాలను **శృతి** అని అంటారు. అంటే విని మరల మననం చేసి శిష్యులకు సాంప్రదాయంగా నేర్పుతారు.ఒక వేదమంత్రానికి వర్ణం,స్వరం మాత్ర (ఎంతసేపు పలకాలో),.బలం(ఎక్కడ ఒత్తి పెట్టి పలకాలో, సమం(ఏకపద్ధతి) మరియు సంతాన (ఎక్కడ విరవాలో,ఎక్కడ పొడిగించాలో) అనే 6 ముఖ్య ప్రామాణిక సూత్రాలకు లోబడి వుంటుంది. వీటిలో ఏది మారినా ఆ మంత్రానికి మొత్తం అర్ధం మారిపోతుంది. వాటి వలన అనుకున్న దానికి వ్యతిరిక్త ఫలితాలు రావచ్చును. ఈ వేదం మంత్రరాశిని కాపాడుకోవడానికి ఎన్నో పద్ధతులను మన ఋషులు వాడారు "వాక్య, పద,క్రమ, జట, మాల, శిఖా,రేఖా,ధ్వజ, దండ,రథ,ఘన" పద్దతులలో నేర్చుకునేవారు, ఇవన్నీ అత్యంత గుహ్యమైన గొప్ప ఎరర్ కరెక్టింగ్ కోడ్స్

**వాక్య పాఠం:** దీనిలో సంహిత పాఠం అని కూడా అంటారు.అంటే ఒకే క్రమంతో ఉచ్చారణ స్వరం మాత్రలను జాగ్రత్తగా మంత్రాన్ని పఠించడం. **A-B-C-D-E** పద్ధతిలో చెప్పే ఈ విధానం Plain data transrer లాంటిది.

**పద పాఠం:** దీనిలో పదాలుగా విభజించి పదాలు పదాలుగా గుర్తు పెట్టుకోవడం,దీని వల్ల తప్పు జరగడం తక్కువ అవుతుంది. ఒక్కొక్క సెట్‌గా ఉంచుకుని వాక్య,పద పాఠాలు కలిపి చదువుకుంటే తప్పులుంటే తప్పక తెలిసిపోతాయి. SECDED అనే పద్ధతి నేటి ఎర్రర్ కరెక్షన్‌లో అతి సాధారణంగా మనం చూస్తూ వుంటాం. ఇది అదే పద్ధతి ఉదాహరణకు ఒకరి ఫోన్ నెంబర్ గుర్తు పెట్టుకోవాలంటే మొత్తం పది digits సుర్తుపెట్టుకోవడం వాక్యపాఠం పద్ధతి. దాన్నే రెండు రెండు digits గా గుర్తు పెట్టుకోవడం వల్ల తప్పు జరిగే అవకాశం తక్కువ. లేదా మూడు మూడు digits గుర్తుపెట్టుకుంటే తప్పు జరిగే అవకాశం మరింత తక్కువ.

ఈ పై రెండు పద్ధతులు ప్రాకృతిక పద్ధతులు.వాటి natural order లో చదువుతాము.అలా కాక natural order ని ఛేదించి artificial order లో వెళ్తే ఎర్రర్ కరెక్షన్‌కి మరింత అవకాశం వుంటుంది.వీటిలో మూడు ముఖ్యమైన పద్ధతులను చూడండి.

**క్రమ పాఠం : A,B;B,C;C,D;D,E** -ఇది ఒక పాయింటర్ పద్ధతి ప్రకారం చైన్ కనెక్షన్‌లా మొత్తం encrypt + single redundancy మెథడ్ నేటి కాలంలో మనం విరివిగా చూస్తున్న చైన్ బేస్డ్ మెమరీ టెక్నిక్ ఇదే చూడండి. నేడు కొంతమందికి వండర్ మెమరీ అని పేరు చెప్పి ఎంత పెద్ద సీక్వెన్స్ అయినా గుర్తు పెట్టుకునేలా నేర్పుతున్నారు. మధ్య నుండి అడిగినా మరల మొత్తం సీక్వెన్స్ reconstruct చెయ్యవచ్చు. చూసారా! ఇంజనీరింగ్ చదివిన వారు ఇది యిట్టె పట్టేస్తారు పాయింటర్ లాజిక్.ఇది మనం నేడు చదువుకుంటున్నాం కానీ ఈ పద్ధతి మనం వాడుకలో ఎప్పటి నుండి వాడుతున్నామో చూడండి.

**జటపాఠం: A-B-B-A-A-B-C-C-B-A-A-B-C;C**-D-D-C-C-D;(A-B) ఒక సెట్ అయితే దాని మిర్రర్ ఇమేజ్ (B-A) మరల (A-B) దీన్ని Redundancy, అలాగే క్రిప్టోగ్రఫీ కలగలిపిన పద్ధతి. ఇప్పుడు ఈ రకంగా డేటా పంపితే దీనినుండి మూలకమైన (A,B) ఏ రకంగానూ డేటా లాస్‌కి లోను కాక మొత్తం decrypt చెయ్యగలం .నేటి redundant codes, ఎన్క్రిప్షన్ Methods మన జటపాఠంలో ఎలా నిబిడీకృతమై ఉన్నదో ఒకసారి చూడండి-

**ఘనపాఠం: A-B- B-A -A-B-C- C-B-A- A-B-C; B-C-C-B- B-C-D- D-C-B B-C-D;** ఇదొక అడ్వాన్స్ పద్ధతి. ఈ పద్ధతి ద్వారా డేటా మరింత బలంగా ఎన్క్రిప్షన్ జరుగుతుంది. అలాగే ఇటువంటి పద్ధతిలో డేటా లాస్ అనేది చాలా చాలా తక్కువ. ఋగ్వేదం మొత్తం ఘనంలా పఠించాలంటే ఏకంగా 450గంటలు పడుతుందిట, అంత వారు నేర్చుకుని అలా పఠించగలిగే సాధన వారికి కనీసం 25సంవత్సరాల అభ్యాసం మీద వస్తుంది. ఇటువంటి ఘనమైన చరిత్ర ,పద్ధతి మనది.తలచుకుంటేనే మన ఒళ్ళుగగుర్పాటుకు గురవ్వక మానదు, ఇటువంటి గొప్ప పద్ధతులు పేటెంట్ అయి లేవు.వేదం జ్ఞానం అందరికీ అందాలని చెప్పింది తప్ప IP లా దాచుకోమని ఎన్నడూ భోదించలేదు.●

**(సోషల్ మీడియా నుంచి సేకరించింది... ఎవరు రాశారో తెలియదు)**

**దృఢ సంకల్పం గల వ్యక్తి ప్రపంచాన్ని తనకు నచ్చిన విధఃగా మలుచుకోగలడు.**

# విశ్వదేవతలు

దక్ష ప్రజాపతి నవ బ్రహ్మలలో నొక్కడు. అతని భార్య ధరణీ దేవి. ఆ దంపతులకు అమిత సంతానము కలిగినది. వారిలో సతీదేవి పెద్దబిడ్డ. దక్షదంపతులు సతీదేవిని పరమ శివునకిచ్చి పరిణయముగావించినారు. కొంతకాలము పిమ్మట ఒకానొక కారణముగా అల్లుడైన శివునిపై దక్షునకు కోపము వచ్చెను. చివరకు తాను తలపెట్టిన యజ్ఞమునకు కూడా కూతురిని,అల్లుని ఆహ్వానింప లేదు. పిలువని పేరంటమునకు వచ్చిన సతీదేవి అవమానముతో ఆత్మాహుతిగావించుకొన్నది. ఆ సంగతి తెలిసిన రుద్రుడును ఆగ్రహోదకు గురై తన పరివారముతో దక్షాధ్వర ధ్వంసము గావించడమే గాక దక్షుని శపించెను. ఆ శాపఫలితంగా మరుజన్మలో ఆతడు **మారిష** అను స్త్రీ గర్భ మున జన్మించి,**దక్షుడు** అను పేరుతోనే పెరిగి పెద్దాయెను. పెండ్లీడు రాగానే, పంచజనప్రజాపతి కుమార్తె అయిన **అసిక్ని** అను నామెను పెండ్లాడెను. వీరికి **విశ్వ** అను పేరుగల కుమార్తె జన్మించెను. ఆమెకు యుక్త వయసు రాగానే **ధర్మున**కిచ్చి వివాహం గావించిరి. కాలక్రమేణా వీరికి **పదముగ్గురు కుమారులు** కలిగిరి.

ఆ దినములలో శ్రాద్ధము జరువుసమయములో రక్షకులైన దేవతలెవ్వరూ లేకపోవడంచేత నానా విధములైన భూతములు, పిశాచములు, యక్షులు,రాక్షసులు అక్కడకు వచ్చిన శ్రాద్ధప్రక్రియకు ఆటంకములు కల్పించుచుండిరి.

ఆ అవాంతరమును అధిగమింపజేసి,శ్రాద్ధము సక్రమంగా జరుగునట్లు సంరక్షించులకు గాను ఆలోచించినవాడైన **బ్రహ్మదేవుడు,తన మునిమనమలైన విశ్వసుతులను శ్రాద్ధసంరక్షక దేవులుగా నిర్దేశించి వివిధరకములైన శ్రాద్ధములకు తగినట్లుగా ఇద్దరిద్దరిని నియమించెను.**

**అప్పటినుంచి ఆ విశ్వపుత్రులు విశ్వదేవతలు గా పేరుకెక్కిరి.**

*దక్షస్తదుహితా సాధ్వీ । విశ్వానామ ప్రకీర్తితా॥*
*తస్యాపుత్రా మహావీర్యా । విశ్వేదేవా స్త్రయోదశా॥*
*ఇ శ్రాద్ధే దక్షక్రతూ॥ సంకీర్త్యౌ వైశ్వదైవికా॥*
*నాందీశ్రాద్ధే సత్యవసూ॥ తీర్థేధురి విలోచనౌ॥*
*పురురవార్ద్ర వౌచైవ । పార్వణీ సమపస్థితే॥*
*హేమశ్రాద్ధే ధనురుచీ । సపిండే కాల కాముకౌ॥*
*ఏకోద్దిష్టే రుద్ర సంజ్ఞో । విశ్వేదేవాస్త్రయోదశ॥*

(ఆబ్దిక ప్రయోజనము వైద్యనాధీయే శ్రాద్ధకాండే)

తా॥ 1. దర్శ పౌర్ణమాసేష్టులందు –
అ). దక్ష
ఆ). క్రతు అను పేర్ల గల వారును;
2) తీర్థ శ్రాద్ధమునందు
అ) ధురి
ఆ) విలోచన అను పేర్ల గల వారును;
3) నాందీ శ్రాద్ధమునందు
అ) సత్య
ఆ) వసు అను పేర్ల గల వారును;
4)ప్రతిసాంవత్సరీకశ్రాద్ధమందు
అ)పురూరవ
ఆ)ఆర్ద్రవులను అను పేర్ల గల వారును;
5) వారణ్య శ్రాద్ధమునందు
అ) ధను
ఆ) రుచులను అను పేర్ల గల వారును;
6) సపిండీకరణమునందు
అ) కాల
ఆ) కాముకు అను పేర్ల గల వారును;
7) ఏ కోద్దిష్ట శ్రాద్ధమునందు
అ) రుద్ర అను పేరు గల వాడును
అయిన విశ్వేదేవులు శ్రాద్ధ సంరక్షకులుగా నియ మింప బడిరి.

*శ్లో॥ తత్పాలనాయ విహితా । విశ్వేదేవా స్వయంభువా॥*
*మహాలయేచాబ్దికేచ । సాపింద్యే మాసికేతథా॥*
*వృద్ధం భవతి తచ్ఛ్రాద్ధం । విశ్వేదేవా వినాకృతం ॥*

ఈ విశ్వేదేవులు మహాలయము,ప్రతి సాంవత్సరీకము,మాసికము,సపిండీకరణములందు నిమంత్రింపబది,శ్రాద్ధసంరక్షణము చేయుచుందురు. వీరు లేని శ్రాద్ధము నిష్ప్రయోజనమవుతుంది కనుక ఈ విశ్వదేవులను ఆయాశ్రాద్ధములకు అనుగుణముగా ఆహ్వానించి .ఆ ఆరాధనాప్రక్రియను నిరాటంకముగా జరుపుకొనుట. శ్రేయోభివృద్ధి దాయకమై యుడి ఆచార వ్యవహారమై,సనాతన సంప్రదాయమైనది.

**ఉపయుక్త గ్రంధములు:–**

1) పూర్వ గాధాలహరి
2) ఆబ్దిక ప్రయోగము (వైద్యనాధీయే శ్రాద్ధకాండే)
గ్రంధకర్తలకు కృతజ్ఞతాభివందనములు)

*సేకరణ:- శ్రీ యం.చంద్రశేఖరశర్మ,బెంగుళూరు.*

**చట్టాలను తయారు చేయడం కన్నా,అమలు చేయడం ముఖ్యం.**

# ఆరోగ్య యజ్ఞం హెల్త్‌కి మంచిదని రోజూ ఓట్స్ తింటున్నారా? అయితే. . ప్రతి ఒక్కరూ ఇది చదవండి!.

ఉదయం బ్రేక్ ఫాస్టు తీసుకోవాలని అందరికీ తెలిసిందే. ఎందుకంటే.. క్రితం రోజు రాత్రి ఆహారం తీసుకున్న తరువాత చాలా సమయం కడుపు ఖాళీగా ఉంటుంది. కనుక ఆ స్థితిలో ఉన్న శరీరానికి శక్తి కావాలంటే ఎవరైనా కచ్చితంగా ఉదయాన్నే బ్రేక్ ఫాస్ట్ తీసుకోవాలి. అయితే నేటి తరుణంలో చాలా మంది ఉదయం పుట కొవ్వు ఎక్కువగా ఉండే ఆహారాలు,ఆయిల్ ఫుడ్స్‌ను బ్రేక్ ఫాస్టుగా తీసుకుంటున్నారు. కానీ అవి గుండెకు కీడు చేస్తాయని గ్రహించలేకపోతున్నారు. మరి అలాంటి వారు తీసుకోవాల్సిన ఆహారం ఏమిటో తెలుసా.. **ఓట్స్** ..అవును,అవే రోజు ఉదయాన్నే బ్రేక్ ఫాస్టులో ఓట్స్‌ను తీసుకుంటే దాంతో అనేక ఆరోగ్యకర ప్రయోజనాలు, లాభాలు కలుగుతాయి. అవేమిటో ఇప్పుడు తెలుసుకుందాం–

**1.చర్మం :**

రోజు ఉదయాన్నే బ్రేక్ ఫాస్టులో ఓట్ మీల్ తీసుకుంటే చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. ఎగ్జిమా, దద్దుర్లు తగ్గుతాయి. ఓట్స్‌లో ఉండే పలు ముఖ్యమైన విటమిన్లు మినరల్స్ చర్మానికి మేలు చేస్తాయి, వాటిల్లో ఉండే జింక్ చర్మాన్ని క్లీన్ చేస్తుంది. అందులో ఉండే టాక్సిన్లను ఇతర విష పదార్థాలను బయటకు పంపుతుంది, అలాగే చర్మానికి కొత్త కాంతిని అందిస్తుంది. ఓట్స్‌లో ఉండే ఐరన్ చర్మ కణాలను మృదువుగా మారుస్తుంది, వాపులను తగ్గిస్తుంది, గాయాలు పుండ్లు మానిపోతాయి. ఓట్స్‌లో ఉండే మెగ్నాషియం రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. చనిపోయిన చర్మకణాల స్థానంలో కొత్త కణాలు ఏర్పడేలా చేస్తుంది.

**2.కండరాలు:**

ఓట్స్‌లో ఉండే ప్రోటీన్లు కండరాలకు బలాన్నిస్తాయి. కేవలం 8 టేబుల్ స్పూన్లు ఓట్స్‌ను తింటే చాలు మనకు రోజు మొత్తంలో కావల్సిన ప్రోటిన్‌లో 15శాతం వరకు అందుతుంది. అలాగే విటమిన్ ఇ, యాంటి ఆక్సిడెంట్లు, గ్లూటమైన్ వంటి పోషకాలు ఓట్స్‌లో సమృద్ధిగా ఉంటాయి. ఇవి కండరాలకు మరమ్మత్తులు చేస్తాయి. కొత్త కండరాలు ఏర్పడేలా చేస్తాయి.

**3.యాంటి ఆక్సిడెంట్లు :**

ఓట్స్‌లో యాంటి ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి దురదలు, వాపులు, హైబీపీని తగ్గిస్తాయి.గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుంది. దీంతో మదుమేహం అదుపులో ఉంటుంది. ఓట్ మీల్‌లో ఆరెంజ్ జ్యూస్ కలుపుకుని తింటే ఇంకా ఎక్కువ లాభాలు కలుగుతాయి.

**4.శక్తి :**

ఓట్స్‌లో పిండి పదార్థాలు కూడా పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావల్సినంత శక్తిని అందిస్తాయి. దీంతో రోజంతా చురుగ్గా పనిచేయవచ్చు.త్వరగా అలసిపోకుండా ఉంటారు.

**5.అధిక బరువు:**

ఓట్స్‌ను రోజూ తింటూ ఉంటే శరీర మెటబాలిజం ప్రక్రియ మెరుగు పడుతుంది. అధిక బరువు తగ్గుతారు. ఓట్స్ కొన్ని తిన్నా కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఎక్కువ క్యాలరీలను ఇచ్చే ఆహారాన్ని తీసుకోకుండా ఉంటారు. తద్వారా బరువు తగ్గుతారు.

**6.కొలెస్ట్రాల్:**

ఓట్స్‌లో బీటా గ్లూకాన్ అనే ఓ రకమైన ఫైబర్ ఉంటుంది. ఇది శరీరంలో ఉన్న చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. ఓట్స్‌లో ఉండే లినోలీక్ యాసిడ్, ఫైబర్‌లు రక్తంలో ఉండే ట్రై గ్లిజరిడ్స్ తగ్గిస్తాయి. రక్తనాళాలను శుద్ధి చేస్తాయి. వాటిల్లో కొవ్వు పేరుకుపోకుండా చూస్తాయి. హర్ట్ ఎటాక్ రాకుండా చూస్తాయి.

**7.గుండె సమస్యలు :**

ఓట్స్‌లో మన శరీరానికి పనికొచ్చే ఆరోగ్యకరమైన కొవ్వులు ఉంటాయి. ఇవి గుండె కణాలను, రక్త సరఫరా వ్యవస్థను రక్షిస్తాయి. అలాగే ఓట్స్‌లో ఉండే యాంటి ఆక్సిడెంట్లు రక్తనాళాల గోడలను డ్యామేజ్ కాకుండా చూస్తాయి. దీంతో గుండె జబ్బులు రాకుండా ఉంటాయి. ●

**ఎప్పుడూ వెలుగును చూడడం నేర్చుకో,అప్పుడు అసలు చీకటి కనిపించదు.**

## విద్యా,ఉద్యోగ సమాచారం

## తెలంగాణాలో కొత్తగా రానున్న నోటిఫికేషన్ల వివరాలు

తెలంగాణా నుంచి అతిత్వరలో తొలిగ్రూప్-1,నోటిఫికేషన్ 200పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ ఇచ్చే అవకాశాలున్నాయి.

### తెలంగాణా జెన్‌కోలో 75పోస్టులకు విడుదలైన నోటిఫికేషన్

మొత్తం పోస్టులు-75,జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్-42పోస్టులు,

అర్హత: మాస్టర్ ఆఫ్ డిగ్రి,(ఎంకామ్),

అసిస్టెంట్ మేనేజరు- 33పోస్టులు,ఆన్‌లైన్ ప్రాసెసింగ్ ఫీజు:రూ.150/-,పరీక్ష ఫీజు రూ.350/-,ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చివరితేది: మే9,ఫీజు చెల్లించడానికి చివరి తేది: మే10.

పరీక్ష తేది: మే 27,

## ఆంధ్రప్రదేశ్‌లో....

**ఆంధ్రప్రదేశ్ పోస్టల్ సర్కిల్,విజయవాడ డివిజన్‌లో 84 మల్టీటాస్కింగ్ (ఎం.టీ.ఎస్),**పోస్టుల భర్తీకి దరకాస్తులు కోరుతున్నది-అర్హత: మెట్రిక్యులేషన్ లేదా ఐ.టి.ఐ ఉత్తీర్ణత,వయోపరిమితి: 18-25ఏళ్ళ మధ్య ఉండాలి.పరీక్షాకేంద్రాలు: కర్నూలు, విజయవాడ,విశాఖపట్టణం.పరీక్షఫీజు: రూ400+దరకాస్తు ఫీజు:రూ.100/-ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌కు చివరితేది: మే12,ఫీజుకు ఆఖరుతేది: మే 14,దరకాస్తుకు చివరి తేది: మే 18.

## కేంద్రప్రభుత్వనోటిఫికేషన్స్:-

**కొంకణ్ రైల్వేలో-**178పోస్టులు.స్టేషన్‌మాస్టర్-55,గూడ్స్‌గార్డ్-37,అకౌంట్స్ అసిస్టెంట్-11,సీనియర్‌క్లర్క్-10పోస్టులు స్టేషన్‌మాస్టర్లకు,గూడ్స్ గార్డ్స్‌కు-ఏదైనా డిగ్రి,అకౌంట్స్ అసిస్టెంట్‌కు-బి.కామ్.,సీనియర్‌క్లర్క్-డిగ్రి/బి.బి.ఎ/ఎమ్.కామ్.వయసు-18-33సం॥,దరకాస్తు రుసుం: రూ.500/-,చివరితేది: మే 12.

**డిఫెన్స్ ఎస్టేట్స్ ఆర్గనైజేషన్‌లో 24పోస్టులుదరకాస్తుకు ఆఖరు తేది:మే 15.**

ఐ.సి.ఎస్.ఐ.ఎల్‌లో 670పోస్టులు: ఇంటలిజెంట్ కమ్యూనికేషన్ సిస్టమ్ ఇండియా లిమిటెడ్‌పోస్టులు: 670(ఐ.టి.అసిస్టెంట్) విద్యార్హత: ఎమ్.సి.ఏ/ఎమ్.ఎస్.సి.కంప్యూటర్స్/బియస్.సి కంప్యూటర్స్/బి.సి.ఎ.

దరకాస్తు రుసుము: రూ.1000/- వయోపరిమితి: 18-42సం॥లు,దరకాస్తుకు చివరితేది: మే7వతేది.

**బ్యాంక్ ఆఫ్ బరోడాలో 424పోస్టులు,**టెర్రిటరీహెడ్,విద్యార్హత: డిగ్రి/ ఎమ్.బి.ఏతోపాటు అనుభవం.దరకాస్తు రుసుము: రూ.600/-,దరకాస్తుకు చివరితేది: మే6వ తేది

**.స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియాలో 2000 ప్రొబేషనరీ ఆఫీసర్స్‌పోస్టుల నోటిఫికేషన్-**జనరల్-1040,అర్హత: ఏదైనా డిగ్రి,డిగ్రిగీ చివరి సం॥ చదువుతున్నవారు కూడా దరకాస్తు చేసుకోవచ్చు.వయోపరిమితి: ఏప్రిల్ 1,2018 నాటికి,21-30 సం॥లు, దరకాస్తుకు చివరితేది: మే,13,ప్రిలిమినరీ పరీక్ష:జులై 1,7,8.

**యజ్ఞోపవీతం చందాదారులకు గమనిక:-**

ప్రతినెలా "యజ్ఞోపవీతం" పత్రిక మీకు 20వ తేదీ లోగా అందక పోతే సెల్:9966250595కు 20వ తేదీ తరువాత యస్.యం.యస్ చేయండి.మీకు మరో పత్రిక పంపుతాం.30వతేదీ తర్వాత తెలిపితే పత్రికను తిరిగి పంపడం వీలుకాదని మనవి చేస్తున్నాం. -సంపాదకులు




మహిళా పేజి

# పురాణ ఇతిహాసములలో దర్శింపబడు సాధ్వీమ తల్లులు!

-కీ॥శే॥ కరంరాజు వెంకటేశ్వర్లు,నెల్లూరు.

**దేవహూతి:-** ఈమె బ్రహ్మమానసపుత్రుడైన స్వాయంభువు మనువు కుమార్తె. బహురూపవతి. గుణవతి. శీలవవతి. శ్రీమన్నారాయుణుని ఆజ్ఞవలన కర్ధమప్రజాపతి ఈమెను ధర్మపత్నిగా స్వీకరించాడు. సృష్టి ప్రారంభదశ వీరికి వరుసగా మహనీయ శక్తులుగల అనసూయ,అరుంధతి మొదలైన తొమ్మిది మంది కుమార్తెలు కలిగారు. వీరిని అత్రి,మరీచి మొదలైన ప్రజాపతులు వివాహమాడారు. ప్రజాసృష్టి అనేక విధాలుగా అభివృద్ధి చెందింది. తదుపరి దేవభూతికి శ్రీమన్నారాయణాంశమున విష్ణు స్వరూపుడైన కపిలాచార్యుడు జన్మించి, తల్లికి సాంఖ్య, భక్తి యోగములు వివరించి,సన్యసించాడు. ఇట్లు భర్త కర్ధమప్రజాపతి తదుపరి కుమారుడు కపిలుడు సన్యసించి వెళ్ళిపోగానే దేవహూతి దు:ఖ:మును ఆపుకొని బిందుసరోవర ప్రాంతంలో తపస్సు చేస్తూ,భక్తి యోగములో శ్రీహరిని కలిసింది. కపిలాచార్యుడు విష్ణుసహస్రనామంలో కీర్తింపబడి వున్నాడు.

**దేవయాని:** ఈమె దానవుల గురువైన శుక్రాచార్యులవారి అనుంగు కుమార్తె. తన తండ్రి కలిగియున్న మృతసంజీవని విద్యను గ్రహించుటకు భూలోకమునకు వచ్చిన దేవదూత. బృహస్పతి కుమారుడైన కచుని ప్రాణం రెండుసార్లు కాపాడిన సాధ్వీమణి. తన ప్రేమను నిరాకరించి వెళ్ళిపోయిన కచుని తదనంతరం విరక్తియై తుదకు తన ప్రాణమానములు కాపాడిన యయాతి మహారాజు ధర్మపత్ని అయ్యింది. ఈమె మొదటి కుమారుడైన యదువుతో ఐదు వంశములతో మొదలిడి క్రమేణా విస్తరించింది. ద్వాపర యుగములో శ్రీకృష్ణ పరమాత్మ ఈ వంశములో జన్మించారు. విష్ణు సహస్రనామములో శ్రీకృష్ణుడు యదు శ్రేష్ఠుడని కీర్తింపబడిఉన్నాడు.

**దేవకి:-** మహాభోజ వంశమునందు ప్రశిద్ధిగాంచిన దేవకుని కుమార్తె. అంధకవంశములో జనియించి ప్రశిద్ధిగాంచిన వశుదేవుని ధర్మపత్ని. ఈ పుణ్య పురుషులకు మహావిష్ణు స్వరూపుడై శ్రీకృష్ణ పరమాత్మ జన్మించాడు. అది ద్వాపర యుగము. విష్ణు సహస్రనామములో శ్రీకృష్ణుని దేవకీనందన అని శ్లాఘింపబడి ఉన్నది.

**దమయంతి: -** ఈమె విదర్భరాజైన భీముని కుమార్తె. నిషధ దేశాధీశుడైన నలమహారాజును ప్రేమించింది. శ్రీనాథుని శృంగారనైషధంలో వీరి ప్రేమకలాపము వర్ణించబడింది. స్వయంవరంలో ఇంద్రాది దేవతలను కూడా వినయపూర్వకముగా తిరస్కరించి,నలమహారాజును పరియణమాడింది. తదుపరి కక్షకట్టిన కలిపురుషుని వలన అనేక కష్టములను అనుభవించి,తుదకు దైవకృపమలన నలమహారాజు కౌసల్యము వలన వాటిని అతిక్రమించి, భర్తతో సకల సౌఖ్యములను అనుభవించిన సాధ్వీమణి. ఈమె చరిత్రయే నలోపాఖ్యానముగా మహాభారతంతో అరణ్యపర్వంలో ప్రస్తావించబడినది. **"కర్కోటకస్య నాగస్యద మయంతాహ నలస్వచ- ఋతు గుర్ణశ్చ రాజర్షి కీర్తనం కలినాశనం".**


**ద్రౌపది:-** ఈమె కాంబాల మహీశుని కుమార్తె. కుంతీదేవి కోడలు. పాండవుల ధర్మపత్ని. కౌరవుల దుర్మార్గం వలన తన భర్తలతో అరణ్యవాసం చేసి,నానా కష్టాలు పడింది. భయంకరమైన కురుక్షేత్ర యుద్ధంలో తన తండ్రిని,సోదరుని పోగొట్టుకున్నది. యుద్ధానంతరం అలిసి నిద్రించుచున్న తన పుత్రులను చంపిన అశ్వద్ధామను బ్రాహ్మణుడని వదిలివేసిన దయాశాలి. శ్రీకృష్ణ పరమాత్మ తన సోదరిగా భావించి, సకల విధములా కాపాడాడు. ●

ఒక్కోక్కసారి తప్పుల్ని క్షమించడం ఘోరమైన తపత్వవుతుంది.

రెగ్యులర్ **చిన్నారుల పేజి**

# శ్రీకృష్ణలీలలు వత్సాసుర భంజనమ్!

శ్రీగర్గ భాగవతములోని కథ



బలరామకృష్ణులకు గోవులనుగాచే వయస్సు వచ్చినది. నీలాంబరధారి అయిన బలరాముడు పీతాంబరధారి అయిన శ్రీకృష్ణులకు గోవులను చక్కగా అలంకరించి గోపాలురతో కలిసి పచ్చిక బయళ్ళలో విహరించుచుండెడి వారు. కాళిందీనదీ తీరము వారికి ప్రియమైన విహారస్థలమయ్యెను. తన మధుర వేణుగానముతో పరమాత్మ జీవులకు సామవేద సారాన్ని బోధించేవాడు. బ్రహ్మానందముతో గోవులు గోపబాలురు పశుపక్షాదుడు ఆ వేదవేద్యుని వేణుగానం వినుచుండెడివి. శ్రీకృష్ణుడు గోపాలురు ఎన్నో ఆటాలాడేవారు. యమునా నదిలో జలకాలాడేవారు.

ఒకసారి వారు వివిధ జంతువులను అనుకరిస్తూ ఆడుచుండగా కంసప్రేరితుడైన వత్సాసురుడు వచ్చి శ్రీకృష్ణుని ఆలమందలో కలిసి పోయాడు. సర్వజ్ఞుడైన స్వామి అదిగమనించాడు. మెల్లమెల్లగా వచ్చి ఆ వత్సాసురుడు ఆ వత్సాసురుడి నుంచి తేజము బయటికి వచ్చి పరమాత్మలో కలిసిపోయింది.


## వత్సాసురుని వృత్తాంతము:

మురాసురడనే రాక్షసుని కుమారుడు ప్రమీలుడు. వాడు దురాశకులోనై కపటవిప్రవేషం ధరించి సర్వా భీష్ట ఫలదాయిని అయిన నందినీధేనువును తనకు దానమిమ్మని వసిష్ఠుని కోరినాడు. నందినీధేనువు వాడి కుటిలత్వం గ్రహించి అసురస్వభావము గల లేగదూడవు కమ్మని శపించింది. పశ్చాత్తాపముతో శరణువేడిన ప్రమీలుని కరుణించి ఆ నందిని చేసిన పాపమునకు ఫలమనుభవించక తప్పదు. పాపము తీరిన తరువాత నా అనుగ్రహము వలన నీవు పరమాత్మ చేతిలో మరణిస్తావు. అలా ముక్తిని పొందుతావు అని ఆశీర్వదించింది.

## పిల్లలూ మనం ఈ కథలోని నీతిని మరొక్క మాఱు చూద్దాము.

కుటిలత్వము ఉండరాదని మనకీ కథ ద్వారా తెలిసిన. కపటవేషము వేసి మోసగించబోయిన ప్రమీలుని శపించినది నందినీధేనువు. కావున ఇతరుల నెన్నడూ మోసం చేయరాదు.

**'యజ్ఞోపవీతం" జీవితచందా రూ.2000/-మాత్రమే.**
**జీవితచందా చెల్లించిన వారికి యజుర్వేద సంధ్యావందన**
**వి.సి.డి మరియు సంధ్యావంద పుస్తకమును ఉచితంగా పంపబడును.**



# మే నెల రాశి ఫలాలు

## పంచాంగకర్త : డా॥ శంకరమంచి రామకృష్ణశాస్త్రి (ద్రైవమ్ సౌజన్యంతో)

**మేషం :**



మంచి మనస్సుతో చేసే పనులు ఫలిస్తాయి. అధికార పరిధి పెరుగుతుంది. కొత్త వస్తువులను సేకరిస్తారు. శుభ కార్యక్రమాల్లో పాల్గొంటారు.కొందరి ప్రవర్తన మీకు కాస్త మనస్తాపాన్ని కలిగిస్తుంది. శారీరక శ్రమ పెరుగుతుంది. మీలోని మంచితనమే మీ ఎదుగుదలకు మూలమవుతుంది. స్వల్ప అనారోగ్య సమస్యలు కాస్త ఇబ్బంది పెడతాయి. కొన్ని సంఘటనలు నిరుత్సాహపరుస్తాయి. స్థానచలన సూచనలున్నాయి. ధనవ్యయం పెరిగే అవకాశాలున్నాయి. సూర్యాష్టకం చదివితే మంచిది.

**వృషభం:**



కార్యానుకూలత ఉంటుంది. మీలోని విశ్వాసం మిమ్మల్ని విజేతలుగా నిలుపుతుంది. ఉద్యోగంలో మంచి ఫలితాలున్నాయి. ఒక శుభవార్త వింటారు. అనారోగ్య సమస్యలు కాస్త ఇబ్బందిపెడతాయి. అధికారులతోను, పెద్దలతోను కాస్త జాగ్రత్తగా ఉండాలి. బుద్ధిబలం విశేషంగా పని చేస్తుంది. అందరినీ సమభావంతో చూడడం వల్ల సమస్యలు తగ్గుముఖం పడతాయి. ప్రయాణాల్లో అజాగ్రత్త వద్దు. సమాజంలో గౌరవ మర్యాదలు పెరుగుతాయి.ఆర్థికపరిస్థితి మెరుగుపడుతుంది. లక్ష్మీదేవి ఆరాధన,గోసేవ మంచి ఫలితాలనిస్తుంది.

**మిధునం:**




దృఢసంకల్పాలు నెరవేరతాయి. పెద్దల సహకారం లభిస్తుంది. ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగి ఆస్తిని వృద్ధి చేస్తారు. కీలక నిర్ణయాలు తీసుకొనేటప్పుడు చంచలంగా వ్యవహరించే అలవాటును మానుకోవాలి.శారీరక శ్రమ పెరుగుతుంది. అర్హతకు తగిన ఫలితాలను పొందుతారు. కొన్ని సంఘటనలు బాధ కలిగిస్తాయి. చెడ్డవాళ్ళు మీ పక్కన చేరి మీ అభిప్రాయాలను ప్రభావితం చేస్తారు. ఆర్థికపరంగా ఇది మిశ్రమకాలం, శ్రీలక్ష్మీ హయగ్రీవ ఆరాధన ఐశ్వర్యదాయకం.

**కర్కాటకం:**



మనసు పెట్టి పనిచేసి అనుకున్నది సాధిస్తారు. పొదుపుసూత్రాన్ని పాటించాలి. అనుకోని ఖర్చులు వచ్చిపడతాయి. అపార్థాలకు తావివ్వకండి. సహకారాత్మక ఆలోచనలతో ముందుకు సాగండి. మనసు చెడును ఊహిస్తుంది. ఆరోగ్యం కీలక సమయాల్లో సహకరిస్తుంది. తరచూ నిర్ణయాలు మారుస్తూ ఇబ్బందులు పడతారు. వృథా ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. కుటుంబంలో చిన్నపాటి సమస్యలు వస్తాయి. ప్రశాంతత కోసం యోగా,ధ్యానం వంటివి చేయడం ఉత్తమం.దైవారాధన కొనసాగించండి.ప్రయాణాల్లో జాగ్రత్త. గణపతి ధ్యానం శుభప్రదం.

**సింహం :**



ముఖ్యమైన కార్యాల్లో బాగా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. ఖర్చు పెట్టేముందు మీ ఆర్థికపరిస్థితి గురించి ఆలోచించుకోవాలి. అపసరానికి సహాయం చేసేవారుంటారు.చిత్త శుద్ధితో పనిచేసి సత్ఫలితాలను అందుకుంటారు. ఉద్యోగులు కృషికి తగిన గుర్తింపు పొందుతారు. శుభకార్యాల్లో పాల్గొంటారు. కుటుంబసభ్యులతో సంతోషంగా గడుపుతారు. అనుకున్నది సాధించే వరకు పట్టు వదలకండి. సమాజంలో సముచిత స్థానం లభిస్తుంది. ఎవరితోనూ వాదోపవాదాలు చేయకండి. శత్రుబాధ తొలగుతుంది. ఆరోగ్యం శుభప్రదం.ఆలయానికి వెళ్లి లక్ష్మీదేవిని దర్శించడం మంచిది.

**కన్య**



వచ్చిన అవకాశలను సద్వినియోగం చేసుకుంటారు.స్థిరాస్తిని వృద్ధి చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. ఒక వ్యవహారంలో మీ కీర్తి ప్రతిష్ఠలు పెరుగుతాయి. అనవసర ప్రయాణాలు చేస్తారు. ఒక వార్త బాధ కలిగిస్తుంది. కొన్ని విషయాల్లో మీరు ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు.ఖర్చులు పెరుగుతాయి. పొదుపుసూత్రాన్ని పాటించాలి. కుటుంబసభ్యుల సహకారం మేలు చేస్తుంది. మహాలక్ష్మి సందర్శనం ఉత్తమం

**తుల :**



స్వచ్ఛమైన ఆలోచనలతో మంచి ఫలితాలను సాధిస్తారు.తలపెట్టిన పనిలో విజయం సిద్ధిస్తుంది. ఒక శుభవార్త మీ ఇంట్లో సంతోషాన్ని నింపుతుంది. ముఖ్య వ్యవహారంలో తోటివారి సాయం అందుతుంది. ఆస్తి కొనుగోలు వ్యవహారాలు లాభించినా కొంత జాగ్రత్తగా వ్యవహరించాలి. కొన్ని వ్యవహారాల్లో మీ ధైర్యం అందరి ప్రశంసలను అందుకుంటుంది.ఆర్థికంగా సత్ఫలితాలున్నాయి. పెద్దల నుండి కొత్త విషయాలను తెలుసుకుంటారు. ఎట్టి పరిస్థితిలోనూ నిర్లక్ష్యాన్ని దరి చేరనీయకండి. సాయిబాబా సందర్శనం శుభప్రదం

**వృశ్చికం:**



మనోధైర్యంతో ముందుకు సాగి అనుకూల ఫలితాలు సాధిస్తారు. బుద్ధిబలంతో వ్యవహరించి విజయం సొంతం చేసుకొంటారు. నూతన వస్తువులు కొనుగోలు చేస్తారు. ఒక వ్యవహారంలో మీకు కొంత డబ్బు అందుతుంది. ఏయే పనులు చేయాలో ప్రణాళిక లేని కారణంగా ఆటంకాలు తప్పవు. అనవసర ఆలోచనలతో కాలాన్ని వృథా చేయకండి. కొందరు మానసికంగా ఇబ్బంది పెట్టాలని చూస్తారు. ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి. ఖర్చులు పెరుగుతాయి. వృథా ప్రయాణాలు చేయాల్సి ఉంటుంది. దుర్గాదేవి దర్శనం శుభప్రదం.

మిగతా ప్రక్క పేజీలో . . .

37వ పేజీ తరువాయి. . .

**ధనుస్సు:** **చే**పట్టే పనులను మీరు అనుకున్న విధంగా సకాలంలో పూర్తి చేస్తారు. మనోబలంతో ఆశించిన ఫలితాలను సాధిస్తారు. గతంలో నిలిచిపోయిన పనులను మళ్లీ ప్రారంభిస్తారు. మీ నిర్ణయాలకు పెద్దల అంగీకారం లభిస్తుంది. కీలక వ్యవహారాలకు మీరు ఆశించిన ధనసాయం అందుతుంది. ముఖ్యమైన పనుల నిర్వహణలో సహచరులు తోడ్పాటును అందిస్తారు. వృత్తిపరమైన బాధ్యతల అమలులో మీరు ఊహించని ప్రోత్సాహకర వాతావరణం ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం. ఆర్థికంగా మిశ్రమకాలం. ఇష్ట దైవారాధన శుభప్రదం.

**మకరం:** **వి**జయానికి తొలిమెట్టు పట్టుదల అని గుర్తిస్తారు. లక్ష్యం పట్ల అవగాహన పెంచుకోవాలి. కీలక విషయాల్లో శ్రద్ధను పెంచాలి. తరచూ నిర్ణయాలు మార్చడం వల్ల ఇబ్బందులు ఎదురౌతాయి. సందర్భానుసారంగా ముందుకు సాగండి. బంధుమిత్రుల సలహాలు మేలైన ఫలితాన్నిస్తాయి. కుటుంబసభ్యులకు కలిసొచ్చే కాలం. మొహమాటంతో అనవసర ఖర్చులు పెరుగుతాయి. అలసట అధికం. నిదానంగా ఆలోచిస్తే మంచిది. శివాలయ దర్శనం శుభకరం.

**కుంభం:** **నూ**తన కార్యాలను చేపడతారు. అనూహ్యమైన శుభఫలితాలున్నాయి. నిర్దిష్టమైన కార్యాచరణతో సంపద పెరుగుతుంది. స్థిరమైన ఆలోచనలతో అభివృద్ధిని అందుకుంటారు. మనోబలంతో పనులను పూర్తి చేస్తారు. చేపట్టే పనుల్లో శ్రద్ధ చాలా అవసరం. బంధు మిత్రులతో కలిసి శుభకార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగంలో మంచి పేరును సంపాదిస్తారు. తోటివారి సూచనలు ఉపయోగపడతాయి. అనవసర విషయాల్లో జోక్యం మంచిది కాదు. ప్రయాణాలు కలిసొస్తాయి. సుబ్రహ్మణ్యస్వామి కవచం చదవాలి.

**మీనం:** **ఈ** మాసం మిశ్రమ వాతావరణం. సకారాత్మక ఆలోచనలు విజయాన్నిస్తాయి. ఒత్తిడి పెరగకుండా చూసుకోవాలి. ఆటంకాలు అధికమవుతాయి. శారీరకశ్రమ కాస్త పెరుగుతుంది. కీలక వ్యవహారాల్లో కుటుంబసభ్యుల సహకారం తీసుకోవాలి. ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. అనవసర ధనవ్యయం సూచితం. ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేయకండి. చంచలబుద్ధితో వ్యవహరించి తప్పుడు నిర్ణయాలు తీసుకుంటారు. చేయని పొరపాటుకు బాధ్యత వహించాల్సి వస్తుంది. సహనాన్ని కోల్పోవద్దు. బంధువులతో వాదనలకు దిగడం వల్ల విభేదాలు వచ్చే సూచనలున్నాయి. శివారాధన శుభప్రదం.

# క్లాసిఫైడ్స్


## వంటవారు కావలెను

బ్రాహ్మణ సత్రంలో పనిచేయుటకు వంటవారు (భార్యాభర్తలు) బ్రాహ్మణులే కావలెను. వారికి వసతి, భోజనంతోపాటు ఆకర్షణీయమైన వేతనం కలదు. ప్రత్యేక కార్యక్రమములకు ప్రత్యేక అలవెన్సు ఇవ్వబడును. వెంటనే సంప్రదించగలరు: సెల్: 9440458966

## యజ్ఞోపవీతం' పత్రిక
## పాఠకులకు, వ్యాపారస్తులకు అద్భుత అవకాశం

జ్యోతిష్యం, వాస్తు, యంత్రం, పుస్తకాలు, వస్తువులు, స్థలం, ప్లాటు ఇలాంటి ప్రకటనలు ఏవైనా తదితర **"యజ్ఞోపవీతం"** పత్రికలో ఒక నెల ప్రచురించుటకు కేవలం రూ. 200/-మాత్రమే, **వరుసగా 3నెలలు ప్రకటన ఇచ్చిన, మరో నెల ఉచితంగా ప్రచురించబడుతుంది.** వివరాలకు: 9966250595ను సంప్రదించండి!

## యజ్ఞోపవీతం వారి వివాహబంధం-4+5

వెయ్యిమందికి పైగా వధువుల జాబితా వివాహబంధం :- 4.

**600మంది వధూ, వరుల జాబితా అన్ని శాఖల** వారికి, అన్ని వయస్సుగల వారికి ఉపయోగపడుతుంది. రెండూకలిపివెల రూ.500/-, కావలసిన వారు సంప్రదించగలరు- **యజ్ఞోపవీతం: సెల్: 9966250595/ 9440458966**


Edited, Printed, Published & Owned by Oruganti Mallik, **5/51**, Sivalayam Street, Markapur- **523316**, Prakasam Dt, A.P. Cell: **9966250595**,
Printed at Sri Saisannidhi Offset, **5/51**, Sivalayam Street, Markapur- **523316**, Ph: **08596-222325**, **Editor: Oruganti Mallik**

# మీకు సంపూర్ణ జాతకం కావాలా ?

అయితే దీని కొరకు రూ. 400/- మీరు యం. ఓ. పంపుతూ మీ పూర్తిపేరు, పుట్టిన తేది, పుట్టిన సమయం (ఉదయం / రాత్రి) పుట్టిన పేరు (ఏ జిల్లాలో, ఏ గ్రామంలో) తెలిపిన వారంలోగా మీకు సంపూర్ణ జాతకం కొరియర్‌లో అందుతుంది.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.

సెల్ : 99662 50595 , 94404 58966

# యజ్ఞోపవీతం వారి వివాహ బంధం - 5

కొద్ది కాపీలే



ఈ ప్రత్యేక సంచికలో సుమారు 600 మంది అమ్మాయిలు, అబ్బాయిల వివరాలు, వారి చిరునామా, సెల్/ఫోన్ నెంబర్లతో కలదు. ఈ జాబితాలో అన్ని వయసులవారు, అన్ని శాఖలవారికీ ఉపయోగపడును. ఈ ప్రత్యేక సంచిక ఈ ఇంటి వివాహ బంధం పర్చరచుతుంది.

ఇక ఎందుకు ఆలస్యం వెంటనే మాకు రూ. 300/- M.O. / D.D. పంపిన D.T.D.C. కొరియర్‌లో పుస్తకం పంపబడును. ఇతర గ్రామాలు మరియు రాష్ట్రాల వారు 320/- కట్టిన రిజిష్టర్ పోస్టు ద్వారా పంపబడును



యజ్ఞోపవీతం వివాహ బంధం- 4 988 మంది వధూవరుల జాబితా రూ. 300/-

యజ్ఞోపవీతం వివాహ బంధం- 4 + 5 తీసుకునే వారికి కేవలం రూ. 500/-లు పంపిన కొరియర్‌లో పంపగలరు. గ్రామీణ ప్రాంతాలవారు, ఇతర రాష్ట్రాలవారు రూ. 30/- అధనంగా పంపవలెను.

# యజుర్వేద సంధ్యా వందన వి.సి.డి. లు లభించును.





## =150/-

సంధ్యావందనం ఎలా చేయాలి ? ఉచ్ఛరణ, ముద్రలు, ఆచరణ పద్ధతులు మీకు వీడియోగా చూపిస్తూ సంధ్యావందనం (యజుర్వేదం) ఆచరించబడింది. వెల రూ. 130/- ఈ వి.సి.డి. తోపాటు సంధ్యావందన పుస్తకం కూడా ఇవ్వబడును. ఇతర రాష్ట్రాలవారు, రిజిష్టర్ పోస్ట్‌లో కోరువారు రూ. 150/- లు చెల్లించవలెను.

వివరములకు : యజ్ఞోపవీతం, 5/51, శివాలయం వీధి, మార్కాపురం - 523 316. ప్రకాశం జిల్లా.

సెల్ : 99662 50595 , 94404 58966

Licensed to Post Without Prepayment ... Despatch Date : every Month 4th
May 2018 YAGNOPAVEETAM R.N.I. No. : APTEL .../2007, Postal Licence No. ...

Website : www.tripuranthakambrahmanasatram.com
E-Mail : abnas.tripuranthakam@gmail.com



Cell : 9966250595
9440458966



# అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం

రి.నెం. 49/11

## శ్రీ బాలత్రిపుర సుందరిదేవి దేవస్థానం దగ్గర, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.

అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయం : 5/51, శివాలయం వీధి, మార్కాపురం. ప్రకాశం జిల్లా.

శ్లో॥ వారణాశ్యామ్ ఏకలక్షంతు । గయాయాం ద్విలక్షకం ॥ ప్రయాగే సప్త లక్షంతు ।
గోసమేతంతు శ్రీ గిరౌ ॥ పశ్చిమోత్తం పూర్వంచ । దక్షిణ ద్వారమేవచ ॥

భావం : కాశిలో లక్ష మందికి, గయలో 2 లక్షల మందికి, ప్రయాగలో 7 లక్షల మందికి భోజనం పెట్టిన ఎంత పుణ్యమో, శ్రీశైల ప్రాగ్ద్వారమగు ఈ త్రిపురాంతక క్షేత్రమునందు ' ఒక ముద్ద ' పెట్టినను అంతటి పుణ్యం లభించును.

మీ పెళ్ళి రోజు, పుట్టిన రోజు లేదా మీ పితరుల జ్ఞాపకార్థం మీరు కోరిన తిథి లేదా తేదిన **శాశ్వత అన్నదానము** ఒక రోజు అన్నదానం జరుగుటకు రూ. 2,116/- లు.

### సత్రంలో గల సదుపాయములు

- మినరల్ వాటర్ సౌకర్యం.
- అందరికీ టేబుల్ మీల్స్ సాంప్రదాయంగా క్రింద కూర్చునే వారికి కూడా అవకాశం కలదు.
- సత్రంలో 16 గదులు కలవు. వాటిలో 6 గదులకు ఏ. సి. సౌకర్యం కలదు.
- వేడి నీటి సౌకర్యం కలదు.
- శ్రీమత్ బాల త్రిపుర సుందరి అమ్మవారి దేవస్థానికి 20 అడుగుల దూరంలో ఈ సత్రం కలదు.
- సత్రం ఆవరణలో పూల మొక్కలు ఆహ్లాదమైన వాతావరణం కలదు.
- వాహనాల పార్కింగ్ అవకాశం కలదు. గోపూజ చేయించుకోవచ్చును.

అమ్మవారి వద్ద మొక్కుబడులుగా బారసాల, ఉపనయనం, వివాహం చేసుకొనేందుకు ప్రత్యేక హాలు " శ్రీమత్ బాల త్రిపుర సుందరి కళ్యాణ సదన్ " కలదు. ముందుగా రిజర్వ్ చేసుకొనగలరు.

**గమనిక : ఈ సత్రంలో పనిచేయుటకు వంటవారు కావలెను.**

అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం SBI Markapur Online SB A/c. No. 32192389779 / IFS Code SBIN0012918 లో జమచేసి మాకు తెలిపిన మీకు రిజిష్టర్ పోస్ట్‌లో శాశ్వత అన్నదాన బాండును, రశీదును పంపబడును. SBI Online Tripuranthakam Current A/c No. 34626606682, IFS Code SBIN0003728 కు నేరుగా జమ చేయవచ్చు
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్ : 5/51, శివాలయం వద్ద, మార్కాపురం-523 316. ప్రకాశం జిల్లా. సెల్ :9966250595

ఇట్లు : **అఖిల బ్రాహ్మణ నిత్యాన్నదాన సత్రం, త్రిపురాంతకం, ప్రకాశం జిల్లా.**

Edited, Printed, Published & Owned by Oruganti Mallik, 5/51 Sivalayam Street, Markapur-523316, Prakasam Dt., Cell : 9440458966.
Printed at Sai sannidhi offset, 5/51, Sivalayam Street, Markapur, Ph:08596 222325, Editor : ORUGANTI MALLIK